


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :02 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ గురువారం- 04 - సెప్టెంబర్- 2025

## నన్ను బయటకు పంపారు మీ చుట్టూ ఏం జరుగుతుందో చూసుకోండి నాన్నా



- తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవిత మీడియా సమావేశం – హరీశ్‌రావుపై తీవ్ర విమర్శలు
- హరీశ్‌రావు ఇంట్లో బంగారం ఉంటే బంగారు తెలంగాణ అవుతుందా? అని ప్రశ్నించిన కవిత

## పాపం ఊరికే పోదు..

# రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు..

### మీరు చదువుకోవాలంటే కావలసిన వసతుల కల్పన బాధ్యత తాను తీసుకుంటానని భరోసా

- పాలమూరు విశ్వవిద్యాలయం కేవలం ఒక కాలేజీలా మాత్రమే ఉండిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.
- ఇప్పుడు రాష్ట్రాన్ని నడిపించే అవకాశం వచ్చిందని తెలిపారు.
- ఇపుడు విద్యా, ఉపాధి, అవకాశాలను జిల్లా అంది పుచ్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



మిగతాది 2లో

మహబూబ్ నగర్: ఒకప్పుడు పాలమూరు వలసల జిల్లాగా ఉండేదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఎక్కడ తట్ట పని, పార పని ఉన్నా పాలమూరు జిల్లా వారే కూలీలని తెలిపారు. అందుకు ప్రధాన కారణం మనం చదువులో వెనకబడి ఉండటమే అని పేర్కొన్నారు. స్వరాష్ట్రం వస్తే.. అభివృద్ధి జరుగుతుందని భావించామని చెప్పుకొచ్చారు. కానీ తెలంగాణ వచ్చాక కూడా అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముసాపేట మండలం వేముల కార్నింగ్ కంపెనీలో రెండవ యూనిట్‌ను

## కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో తెలంగాణ మంత్రి భేటీ



- పామాయిల్ గెలలకు టన్నుకు రూ.25 వేల మద్దతు ధర డిమాండ్
- ఇందుకోసం పామాయిల్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని సూచన
- వ్యవసాయ యంత్రాలపై 12 శాతం జీఎస్టీ ఎత్తివేయాలని విజ్ఞప్తి
- పీఎండీడీకేవై పథకంలో రాష్ట్రంలోని 5 జిల్లాలను చేర్చాలని కోరిక

## మిజోరం గుహలో 700 ఏళ్ల నాటి మానవ అవశేషాలు

- మణిపూర్ సరిహద్దులో వెలుగు చూసిన 9 పుర్రెలు, ఎముకలు
- మిజోల చరిత్రను మార్చేసే కీలక ఆవిష్కరణగా వెల్లడి
- కార్బన్ డేటింగ్‌లో 13వ శతాబ్దం నాటివని నిర్ధారణ
- 1700లలో మిజోలు వచ్చారన్న పాత వాదనకు సవాల్



అమరావతి : మిజోరాం చరిత్రను తిరగరాసే అవకాశం ఉన్న ఒక అరుదైన ఆవిష్కరణ వెలుగుచూసింది. రాష్ట్రంలోని ఓ మారుమూల గుహలో సుమారు 700 ఏళ్ల నాటి మానవ అస్థిపంజరాలను పురావస్తు అధికారులు కనుగొన్నారు. ఈ ఆవిష్కరణ మిజో ప్రజల వలసల చరిత్రపై ఇప్పటివరకు ఉన్న అవగాహనను సవాలు చేస్తోంది. ఈ అవశేషాలు మిజోరాంలో ఇప్పటివరకు లభించిన అత్యంత పురాతనమైనవని ఇండియన్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ మిగతా..2లో

## ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 56వ జీఎస్టీ కౌన్సిల్ భేటీ

- పండగ సీజన్ ముందు వినియోగదారులకు 'దీపావళి గిఫ్ట్' ఇచ్చే యోచన
- నాలుగు శ్లాబుల స్థానంలో రెండు శ్లాబుల సరళమైన విధానంపై ప్రధానంగా చర్చ
- కార్లు, హెూటళ్లు, నిత్యావసరాలు సహా పలు వస్తువుల ధరలు తగ్గే అవకాశం
- లగ్జరీ ఈవీలు, బొగ్గు, ఖరీదైన దుస్తులపై పెరగనున్న పన్ను భారం
- పొగాకు, లగ్జరీ కార్లపై 40 శాతం సిన్ ట్యాక్స్' విధించే ప్రతిపాదన



ఢిల్లీ : పండగ సీజన్ సమీపిస్తున్న వేళ వినియోగదారులకు, వ్యాపారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించేందుకు సిద్ధమవుతోంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన ఈరోజు జరుగుతున్న 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పన్ను రేట్లపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ గతంలో చెప్పినట్లుగా, ఈసారి 'దీపావళి గిఫ్ట్' రూపంలో పన్నుల తగ్గింపు ఉండవచ్చని మార్కెట్ వర్గాల్లో బలమైన అంచనాలు నెలకొన్నాయి.

## కూటమి ప్రభుత్వం రాకతో చేనేతకు మహర్దశ..



- రాష్ట్రంలోనూ, జాతీయ స్థాయిలోనూ చేనేత బజార్లను ప్రభుత్వం ఏర్పాటు చేయిస్తోందని మంత్రి సవిత తెలిపారు.
- అదే సమయంలో ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచేలా చర్యలు చేపట్టిందని చెప్పుకొచ్చారు.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీఎం చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి పథంలో ముందుకెళ్తుంది. ఈ నేపథ్యంలో.. మరో కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

## దారి చూపిన దీపం పొట్టి శ్రీరాములు..

# మంత్రి నారా లోకేశ్

- అమరజీవి త్యాగం.. అజరామరం
- దారి చూపిన దీపం పొట్టి శ్రీరాములు
- ఆయన ఫాదర్ ఆఫ్ లింగ్విస్టిక్స్ స్టేట్స్
- అమరావతిలో ఆయన స్మృతివనం ఏర్పాటు
- రోశయ్య రాజకీయాల్లో లేని లోటు తెలుస్తుంది..
- శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్?
- రైలు ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త



అమరావతి : అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం ఎనలేనిది అని విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. అమరావతిలో పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహం, స్మృతివనం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్?మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగం వల్ల ఒక్క ఆంధ్ర రాష్ట్రమే కాదు, దక్షిణాదిలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని అన్నారు. మిగతా..2లో

## లిక్కర్ కేసులో సిట్ సోదాలు బయటపడుతున్న ఆసక్తికర విషయాలు



- మద్యం కేసులో చిత్తూరు, తిరుపతి, హైదరాబాద్‌లో సిట్ బృందాల సోదాలు
- వరుస తనిఖీల్లో బయటపడుతున్న డొల్ల కంపెనీల వివరాలు

అమరావతి : వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో సిట్ తనిఖీల్లో ఆసక్తికర అంశాలు బయటపడుతున్నాయి. వరుస తనిఖీల్లో డొల్ల కంపెనీల వివరాలకు పొంతన లేదు. రికార్డుల్లో కంపెనీ పేరు ఒకటి ఉండగా, భౌతికంగా మరో కార్యాలయం ఉంది. లిక్కర్ స్కాంలో నిందితుల లింకులు, చైన్ బహిర్గతమై బండారం బట్టబయలు అవుతోంది. లిక్కర్ స్కాంలో చిత్తూరు, తిరుపతి, హైదరాబాద్?లలో మిగతా..2లో


## కవితకు కేఏ పాల్ ఆఫర్



- బీఆర్ఎస్ కు రాజీనామా చేసిన కవిత
- ప్రజాశాంతి పార్టీలోకి రావాలని కేఏ పాల్ ఆఫర్
- బీజేపీ పంపిన బాణం కాదని రుజువు చేసుకో అని వ్యాఖ్య

## నక్సలైట్లు ఎన్‌కౌంటర్ అవుతారో లేదా ప్రాణాలు కాపాడుకుంటారో తేల్చుకోవాలి

### సీఆర్?పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, కోబ్రా దళాలను సత్కరించిన అమిత్ షా



ఢిల్లీ :నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించే వరకు నరేంద్ర మోదీ ప్రభుత్వం విశ్రమించబోదని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తెలిపారు. నక్సలైట్లు పోలీసుల ఎదుట లొంగిపోయి ప్రాణాలు నిలుపుకోవడమో లేదా భద్రతా బలగాలు చేతిలో హతమవ్వటమో తేల్చుకోవాలన్నారు. వారికి ఈ రెండే దారులు ఉన్నాయని తేల్చిచెప్పారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టును విజయవంతంగా పూర్తి చేసిన సీఆర్?పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, కోబ్రా దళాలను కేంద్ర హెూంమంత్రి అమిత్? షా దిల్లీలో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేసారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ సమయంలో జవాన్లు ప్రదర్శించిన ధైర్యం, పరాక్రమం నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా గుర్తుండిపోతుందని

## ఉగ్రవాదంపై

# భారత్ పోరుకు జర్మనీ మద్దతు

- ఆత్మరక్షణ హక్కు భారత్‌కు ఉందని స్పష్టీకరణ
- ఢిల్లీలో జైశంకర్, జర్మనీ మంత్రి సమావేశం
- మరింత పెరగనున్న ఇరుదేశాల రక్షణ సహకారం
- 'ఆపరేషన్ సిందూర్'ను గుర్తుచేసిన జైశంకర్
- భారత్–ఈయూ వాణిజ్య ఒప్పందంపై చర్చలు



ఢిల్లీ :ఉగ్రవాద దాడుల నుంచి తమ ప్రజలను కాపాడుకునేందుకు భారత్‌కు పూర్తి ఆత్మరక్షణ హక్కు ఉందని జర్మనీ స్పష్టం చేసింది. ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటంలో ఉన్న న్యాయాన్ని తాము అర్థం చేసుకున్నామని తెలిపింది. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## మిజోరం గుహలో 700 ఏళ్ల నాటి మానవ అవశేషాలు

హెరిటేజ్ మిజోరాం విభాగం ప్రకటించింది. వివరాల్లోకి వెళితే, మణిపూర్ సరిహద్దుకు సమీపంలోని సైచువల్ జిల్లాలోని నార్త్ ఖావ్లెక్ గ్రామం దగ్గర ఉన్న థింగ్‌ఖువాంగ్ అడవిలో ఈ గుహ ఉంది. ఈ ఏడాది జనవరి 11న ఒక స్థానిక వేటగాడు ఈ అవశేషాలను గుర్తించి అధికారులకు సమాచారం అందించాడు. మే నెలలో రాష్ట్ర కళా, సాంస్కృతిక శాఖకు చెందిన పురావస్తు నిపుణుల బృందం ఆ ప్రాంతాన్ని పరిశీలించింది. సముద్ర మట్టానికి సుమారు 1,228 మీటర్ల ఎత్తులో, చేరుకోవడానికి అత్యంత కష్టంగా ఉన్న ఈ గుహలో 9 మానవ పుర్రెలు, తొడ ఎముకలతో పాటు 'దావో' అనే పురాతన ఆయుధాలు, కత్తులు, పగిలిన కుండ పెంకులు లభ్యమయ్యాయి. ఈ అవశేషాల నమూనాలను అమెరికాలోని ప్రయోగశాలకు కార్బన్-14 పరీక్షల కోసం పంపగా, వాటి నివేదిక అందింది. ఈ నివేదిక ప్రకారం, ఈ అస్థిపంజరాలు క్రీ.శ. 1260 నుంచి 1320 మధ్య కాలానికి చెందినవని పురావస్తు శాస్త్రవేత్త వాన్లాల్లువామా సింగ్సన్ ధ్రువీకరించారు. ఇప్పటివరకు ఉన్న ఆధారాల ప్రకారం, మిజో ప్రజలు 1,700వ సంవత్సరం ప్రాంతంలో మిజోరంకు వలస వచ్చారని భావిస్తున్నారు. అయితే, తాజా ఆవిష్కరణ ఈ నమ్మకాన్ని ప్రశ్నిస్తోందని, వారి చరిత్ర ఇంకా పురాతనమైనదని సూచిస్తోందని ఇంక్టాక్ కన్వీనర్ రిన్ సంగ తెలిపారు. 1,485వ సంవత్సరానికి చెందినవిగా భావిస్తున్న వాంగ్చియా ప్రదేశంలోని అవశేషాల కన్నా ఇవి మరో 200 ఏళ్లు పాతవని ఆయన వివరించారు. ఈ అవశేషాలు ఏ జాతికి లేదా వంశానికి చెందినవో తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిపుణుల సహాయంతో డీఎన్ఏ పరీక్షలు నిర్వహించనుంది. ఈ ఫలితాలు మిజోల చరిత్రపై మరింత స్పష్టతనిస్తాయని భావిస్తున్నారు.

# కవితకు కేఏ పాల్ ఆఫర్

బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కవితకు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఆఫర్ ఇచ్చారు. ప్రజాశాంతి పార్టీలోకి కవితను ఆహ్వానించారు. కవితను పార్టీలోకి ఆహ్వానిస్తూ ఆయన ఓ వీడియోను విడుదల చేశారు. "కేసీఆర్ కూతురు కవితను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేశారు. బీసీల కోసం పోరాడుతానని కవిత చెబుతోంది. కవిత... నిజంగా నీవు బీసీల కోసం పోరాడాలంటే... ఇప్పుడు బీసీల కోసం ఉన్న ఏకైక పార్టీ ప్రజాశాంతి పార్టీ. ప్రజాశాంతి పార్టీతో చేయి కలుపు, నువ్వు బీజేపీ పంపిన బాణం కాదని రుజువు చేసుకో. బీజేపీ బ్రాహ్మణుల పార్టీ. కాంగ్రెస్ రెడ్ల పార్టీ. దొరసానివైన నిన్ను ప్రజలు నమ్మాలంటే... గద్దరన్న చేరిన పార్టీ ప్రజాశాంతి పార్టీలో చేరు. ప్రజాశాంతి పార్టీలోకి రా. జూబ్లీహిల్స్ లో పోరాడుదాం... రుజువు చేసుకుందాం... అందరి మనసులు గెలుచుకుందాం" అంటూ కవితను కేఏ పాల్ ఆహ్వానించారు.

## ఉగ్రవాదంపై భారత్ పోరుకు జర్మనీ మద్దతు

భారత పర్యటనకు వచ్చిన జర్మనీ విదేశాంగ మంత్రి జోహాన్ వాడెఫుల్‌తో బుధవారం న్యూఢిల్లీలో జరిగిన సమావేశం అనంతరం విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఈ విషయాలను మీడియాకు వెల్లడించారు. జర్మనీ మంత్రి వాడెఫుల్ స్వయంగా భారత్ ఆత్మరక్షణ హక్కు గురించి స్పష్టంగా మాట్లాడారని జైశంకర్ తెలిపారు. గత ఏప్రిల్‌లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను ఆయన గుర్తుచేశారు. ఈ ఆపరేషన్ అనంతరం జూన్‌లో జర్మనీలో పర్యటించిన భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందానికి ఘనస్వాగతం లభించిందని చెప్పారు. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని జర్మనీ అర్థం చేసుకోవడాన్ని తాము ఎంతగానో గౌరవిస్తామని జైశంకర్ పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య రక్షణ, భద్రతా సహకారం కూడా గణనీయంగా పెరిగిందని జైశంకర్ అన్నారు. గతేడాది జరిగిన 'తరంగ్ శక్తి' వైమానిక విన్యాసాల్లో జర్మనీ పాల్గొనడాన్ని, వారి నౌకలు గోవాకు రావడాన్ని ప్రస్తావించారు. భవిష్యత్తులో ఇలాంటి భాగస్వామ్యాన్ని మరింత విస్తరించాలని ఇరువురం అంగీకరించినట్లు తెలిపారు. గతంలో రక్షణ రంగంలో ఎదురైన ఎగుమతి నియంత్రణ సమస్యలు ప్రస్తుతం పరిష్కారమయ్యాయని, అనుమతులు వేగంగా వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ద్వైపాక్షిక సంబంధాల్లోని పలు అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు జైశంకర్ వివరించారు. రాజకీయ, ఆర్థిక సహకారంతో పాటు పరిశోధన, భవిష్యత్ టెక్నాలజీలు, డిజిటల్, సెమీకండక్టర్లు, విద్య, ఇంధనం వంటి రంగాల్లో కలిసి పనిచేయడంపై చర్చలు జరిగాయి. భారత్-యూరోపియన్ యూనియన్ (ఈయూ) స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) త్వరగా పూర్తయ్యేలా జర్మనీ చూపుతున్న చొరవను ఆయన అభినందించారు. అంతర్జాతీయంగా ఉక్రెయిన్ సంక్షోభం, పశ్చిమాసియా, ఇండో-పసిఫిక్ ప్రాంతాల్లోని పరిస్థితులపై కూడా ఇరువురు నేతలు అభిప్రాయాలు పంచుకున్నారు.

## కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో తెలంగాణ మంత్రి భేటీ

హైదరాబాద్: తెలంగాణ రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి పెంచుతోంది. ఇందులో భాగంగా, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సమావేశమయ్యారు. రాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా, రాష్ట్రంలో ఆయిల్ పామ్ రైతులను ఆదుకునేందుకు టన్ను గెలలకు కనీస మద్దతు ధర రూ. 25,000గా ప్రకటించాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే, విదేశాల నుంచి దిగుమతి చేసుకునే పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని ప్రస్తుత స్థాయి నుంచి 44 శాతానికి పెంచాల్సిన అవసరం ఉందని ఆయన కేంద్ర మంత్రికి వివరించారు. ఈ చర్య వల్ల దేశీయ రైతులకు గిట్టుబాటు ధర లభించి, ఆర్థికంగా నిలదొక్కుకుంటారని తెలిపారు. అదేవిధంగా, వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చులను తగ్గించేందుకు రైతులు ఉపయోగించే యంత్ర పరికరాలు, సూక్ష్మ సేద్యం పరికరాలపై విధిస్తున్న 12 శాతం జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని తుమ్మల కోరారు. జీఎస్టీ మినహాయింపు ఇస్తే చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ఊరట కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. వీటితో పాటు, పీఎండీడీకేవై పథకంలో తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాలైన నారాయణపేట, ములుగు, ఆసిఫాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలను చేర్చాలని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ జిల్లాలను పథకంలో చేర్చడం ద్వారా అక్కడి వ్యవసాయ రంగ అభివృద్ధికి మరింత చేయూత లభిస్తుందని తెలిపారు.

## నక్సలైట్లు ఎన్‌కౌంటర్ అవుతారో లేదా ప్రాణాలు కాపాడుకుంటారో తేల్చుకోవాలి

అమిత్ షా కొనియాడారు. వేడి, ప్రత్యేక భౌగోళిక పరిస్థితులు, మందుపాతరల ప్రమాదాలను లెక్కచేయకుండా కర్రెగుట్టలో భద్రతా బలగాలు మావోయిస్టుల బేస్ క్యాంపును విజయవంతంగా ధ్వంసం చేశాయని ప్రశంసించారు. వెనుకబడిన ప్రాంతాలలో పాఠశాలలు, ఆస్పత్రుల నిర్మాణాలను అడ్డుకొని మావోయిస్టులు గిరిజనులకు తీవ్ర నష్టం కలిగించారని అమిత్ షా మండిపడ్డారు. నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ల ద్వారా 6.5 కోట్ల మంది జీవితాల్లో కొత్త వెలుగులు నింపామని చెప్పారు. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి దేశంలో నక్సల్స్‌ను నిర్మూలించేందుకు కట్టుబడి ఉన్నామని అమిత్ షా పునరుద్ఘాటించారు.

### 21 ఎన్?కౌంటర్లు

నక్సల్స్ ఏరివేత కోసం ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టును చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో మావోయిస్టు అగ్రనాయకులు సహా అనేక మంది హతమయ్యారు. భద్రతా దళాలు మొత్తం 31మంది నక్సలైట్లను హతమార్చినట్లు అధికారులు తెలిపారు. దాదాపు 21 రోజులు పాటు జరిగిన భారీ ఆపరేషన్?లో దాదాపు 20,000మంది సిబ్బంది పాల్గొన్నారు. చత్తీస్?గఢ్? పోలీసులు, సీఆర్పీఎఫ్? సిబ్బంది ఉన్నారు. మే 11న ఆపరేషన్?ను విరమించుకున్నాం. ఈ భారీ ఆపరేషన్?లో మొత్తం 21 ఎన్?కౌంటర్లు జరిగాయి. 16మంది మహిళ కేడర్స్?తో సహా 31మంది మావోయిస్టులు మరణించారు. వారి నుంచి ఇతర ఆటోమేటిక్, సెమీ ఆటోమేటిక్ సహా 35 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో పెద్దఎత్తున మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. బీజాపూర్, నారాయణపుర్, సుక్మా, కాంకేర్, దంతేవాడ జిల్లాల్లో 67 మంది మావోయిస్టులు ఆయుధాలు వీడారు. వారిలో 49 మందిపై 2 కోట్ల 27 లక్షల రూపాయల రివార్డు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ఎదుట 25 మంది లొంగిపోగా వారికి ప్రోత్సాహకంగా 50 వేల రూపాయల చొప్పున చెక్కులు అందజేశారు. దంతేవాడలో 15 మంది, కాంకేర్‌లో 13, నారాయణపూర్‌లో ఎనిమిది మంది, సుక్మా ఎస్?పీ ఎదుట ఐదుగురు మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో కమాండర్ కమలేశ్ ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. కాగా మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లు ముమ్మరం చేయడం వల్ల నక్సల్స్ కార్యకలాపాలు పూర్తిగా తగ్గిపోతున్నట్లు అధికారులు తెలిపారు. 2024 నుంచి ఇప్పటివరకు బీజాపూర్ జిల్లాలో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌లలో 185 మంది మావోయిస్టులు మరణించారని, 803 మంది అరెస్టు కాగా 431 మంది లొంగిపోయారని పేర్కొన్నారు.

## జీఎస్టీ కౌన్సిల్ కీలక భేటీ.. ఏవి చౌక? ఏవి ప్రియం?

ప్రస్తుతం ఉన్న 5, 12, 18, 28 శాతం అనే నాలుగు అంచెల పన్ను విధానాన్ని రద్దు చేసి, దాని స్థానంలో కేవలం రెండు శ్లాబులతో కూడిన సరళమైన విధానాన్ని తీసుకురావడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. వస్తువులు, సేవలను 'మెరిట్', 'స్టాండర్డ్' అనే రెండు కేటగిరీలుగా విభజించి, తదనుగుణంగా కొత్త పన్ను రేట్లను నిర్ణయించే అవకాశం ఉంది. ఈ మార్పుల వల్ల సామాన్యులు వాడే పలు వస్తువుల ధరలు గణనీయంగా తగ్గే అవకాశాలు ఉన్నాయి.

### ఏవి చౌక కానున్నాయి?

తాజా ప్రతిపాదనల ప్రకారం, 1200సీసీ లోపు చిన్న కార్లు, 350సీసీ లోపు మోటార్‌సైకిళ్లపై పన్నును 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించవచ్చు. సబ్బులు, షాంపూలు, నూనెలు వంటి నిత్యావసరాలు 18 శాతం నుంచి 5 శాతం శ్లాబులోకి మారవచ్చు. పన్నీర్, ఐస్‌క్రీమ్, పండ్ల రసాలు, హోటల్ గదులు, సినిమా టికెట్లపై కూడా పన్ను భారం తగ్గనుంది. క్యాన్సర్ మందులపై జీఎస్టీని పూర్తిగా మినహాయించే అవకాశం ఉంది.

ఏవి ప్రియం కానున్నాయి?

అయితే, కొన్ని వస్తువులు, సేవల ధరలు పెరిగే సూచనలు కూడా ఉన్నాయి. రూ. 20 లక్షల నుంచి రూ. 40 లక్షల మధ్య ధర ఉన్న ఎలక్ట్రిక్ వాహనాలపై జీఎస్టీని 5 శాతం నుంచి 18 శాతానికి పెంచే యోచనలో ప్రభుత్వం ఉంది. రూ. 2,500 కంటే ఎక్కువ విలువైన దుస్తులు కూడా ప్రియం కానున్నాయి. మరోవైపు, పొగాకు ఉత్పత్తులు, పాన్ మసాలా, లగ్జరీ ఆటోమొబైల్స్ వంటి వాటిపై 40 శాతం 'సిన్ ట్యాక్స్' విధించే ప్రతిపాదన పరిశీలనలో ఉంది. ఈ మార్పుల వల్ల ప్రభుత్వానికి సుమారు రూ. 50,000 కోట్ల ఆదాయం తగ్గినా, దేశీయంగా కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ సమావేశంలో ఆమోదం పొందిన కొత్త జీఎస్టీ రేట్లు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రావచ్చని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

# నన్ను బయటకు పంపారు - మీ చుట్టూ ఏం జరుగుతుందో చూసుకోండి నాన్నా

మొదటి పేజి తరువాయి



హైదరాబాద్: ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. బీఆర్ఎస్? ప్రాథమిక సభ్యత్వానికి కూడా ఆమె రాజీనామా చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆమె, భారత రాష్ట్ర సమితిలోని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ఆరోపించారు. "పదవులు పోతే, సస్పెండ్ చేస్తే పోయే బంధం కాదు మాది. వ్యక్తిగత లబ్ధిపొందాలనే ఆలోచనతో పార్టీలో కొందరు ఉన్నారు. మేము ముగ్గురం కలిసి ఉండకూడదు, మా కుటుంబం బాగుండవద్దని కోరుకుంటున్నారు. మా కుటుంబం విచ్ఛిన్నమైతేనే వారికి అధికారం వస్తుంది. ఇందులో భాగంగానే నన్ను పార్టీలో నుంచి బయటకు పంపారు. మీ చుట్టూ ఏం జరుగుతుందో చూసుకోవాలని కేసీఆర్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. ఏదైనా ముక్కుసూటిగా మాట్లాడతానని నన్ను బయటకు పంపారు. భవిష్యత్తులో ఇదే ప్రమాదం కేటీఆర్‌కు కూడా పొంచి ఉంది. బీఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్రలో భాగంగానే నన్ను బయటకు పంపారు. అని కవిత పేర్కొన్నారు.

### నన్ను బయటకు పంపారు - మీ చుట్టూ ఏం జరుగుతుందో చూసుకోండి నాన్నా : కవిత

హరీశ్?రావు ఇంట్లో బంగారం ఉంటే బంగారు తెలంగాణ అవుతుందా? : ఈ క్రమంలోనే మాజీ మంత్రి హరీశ్?రావు, మాజీ ఎంపీ సంతోశ్??ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్?ఎస్? పార్టీలో ఉన్న కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని కవిత ఆరోపించారు. సామాజిక తెలంగాణ కోసం కట్టుబడి ఉన్నట్లు చెప్పడంలో తప్పేం ఉందని ప్రశ్నించారు. కేసీఆర్? స్ఫూర్తిగానే సామాజిక తెలంగాణ గురించి మాట్లాడానని తెలిపారు. సామాజిక తెలంగాణ పేరిట పార్టీ పెడుతున్నానని ప్రచారం చేశారన్నారు. హరీశ్?రావు, సంతోశ్?లు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. సామాజిక తెలంగాణ బీఆర్?ఎస్? పార్టీకి వ్యతిరేకమా అని ప్రశ్నించారు. బీఆర్?ఎస్? పార్టీకి సామాజిక తెలంగాణ అవసరం లేదా? బంగారు తెలంగాణ కావాలని నినాదం ఇచ్చింది కేసీఆర్? కాదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. హరీశ్?రావు ఇంట్లో బంగారం ఉంటే బంగారు తెలంగాణ అవుతుందా అని ప్రశ్నించారు. "నేను రామన్న (కేటీఆర్)ను గడ్డం పట్టుకొని, బుజ్జగించి అడుగుతున్నా. ఒక చెల్లిని, మహిళా ఎమ్మెల్సీని నాపై కుట్రలు జరుగుతున్నాయని గతంలో తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి చెప్పా. మీరు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఏం జరిగిందో నాకు ఫోన్ చేయరా అన్నా? నేను కూర్చొని ప్రెస్‌మీట్ పెడితేనే న్యాయం జరగలేదంటే.. మామూలు మహిళా కార్యకర్తకు పార్టీలో అన్యాయం జరిగితే స్పందిస్తారా? నాకైతే అనుమానమే." - కవిత అవి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఎలా అవుతాయి : నవంబరు 23 నుంచి 47 నియోజకవర్గాల్లో ప్రజా సమస్యలపై మాట్లాడానని కవిత తెలిపారు. బీఆర్?ఎస్? జెండా కప్పుకుని ప్రజా సమస్యలపై మాట్లాడానని అన్నారు. తాను చేసిన పనులన్నీ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలా అనేది తనకు తెలియదని చెప్పారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు ఎలా అవుతాయనేది పార్టీ పెద్దలు ఆలోచించుకోవాలన్నారు. నాపై కుట్రలు, విష ప్రచారం జరుగుతోంది : తనపై కుట్రలు, విష ప్రచారం జరుగుతోందని, తన పార్టీ ఆఫీసులో చెప్పానని కవిత గుర్తు చేశారు. తనపై కుట్రలు జరుగుతున్నట్లు చెబితే కేటీఆర్? తనకు ఫోన్? చేయరా అని ప్రశ్నించారు. పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్సీ తనపై కుట్రలు జరుగుతున్నట్లు చెబితే కేటీఆర్? ఒక్కమాట మాట్లాడారా అని అడిగారు. తాను మాట్లాడితేనే స్పందన రాకపోతే మహిళా కార్యకర్తలకు ఎలా స్పందన వస్తుందని నిలదీశారు. హరీశ్?రావు, సీఎం ఒకే విమానంలో వెళ్లినప్పుడు ఈ కుట్రలు జరిగాయా? : రేవంత్?రెడ్డి, హరీశ్?రావు ఒకే విమానంలో ప్రయాణించినప్పుడు కుట్రలు మొదలయ్యాయని కవిత ఆరోపించారు. తమ కుటుంబాన్ని విడగొట్టాలనే కుట్రలు మొదలయ్యాయని, సీఎం రేవంత్? రెడ్డి, హరీశ్?రావు ఒకే విమానంలో ఇద్దరూ కలిసి ప్రయాణించారా? లేదా? జవాబు ఇవ్వాలన్నారు. రేవంత్?రెడ్డిపై పోరాడుతున్నందున తమ కుటుంబంపై కుట్రలు జరుగుతాయని అన్నారు. తనపై కుట్రలు ఎప్పటి నుంచి ప్రారంభమయ్యాయో హరీశ్?రావు, రేవంత్?రెడ్డి చెప్పాలని ఆమె సూటిగా ప్రశ్నించారు.

# దారి చూపిన దీపం పొట్టి శ్రీరాములు.. మంత్రి నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి

ఆ ఆయన ఆమరణ నిరాహార దీక్ష వలన దేశ రాజకీయాల్లోనే పెను మా ర్పులు వచ్చాయన్నారు. మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్ర్యం సాధిస్తే.. పొట్టి శ్రీరాములు తెలుగుజాతి కోసం ప్రాణాలు త్యాగం చేశారని అన్నారు. గాంధీ ఫాదర్ ఆఫ్ నేషన్ అయితే.. పొట్టి శ్రీరాములు ఫాదర్ ఆఫ్ లింగ్విస్టిక్స్ స్టేట్స్ అని పిలుస్తారని తెలిపారు. కొన్ని దీపాలు వెలుతురిని ఇస్తాయి.. మరికొన్ని దీపాలు దారిని చూపిస్తాయని లోకేష్ అన్నారు. ప్రాణత్యాగం చేసి కోట్లాది మందికి దారి చూపించిన దీపం పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. 58 రోజులపాటు ఆయన చేసిన దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహాన్ని అమరావతి రాజధానులో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దళితులను గుడిలోకి ప్రవేశించాలని పొట్టి శ్రీరాములు పోరాడారని గుర్తు చేశారు.

ఎయిర్ ఇండియా విమానంలో తనిఖీలు పొట్టి శ్రీరాములు వంటి వ్యక్తి పదిమంది ఉంటే భారతదేశానికి స్వాతంత్ర్యం ఒక్క ఏడాదిలో వస్తుందని ఆనాడు గాంధీ చెప్పారని అన్నారు. ఆయన జీవితం నుంచి చాలా నేర్చుకోవాలని పేర్కొన్నారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం ఆయన పోరాడే అని తెలిపారు. పొట్టి శ్రీరాములు నుంచి పట్టుదలను నేర్చుకోవాలన్నారు. ఏదైనా సాధించాలని పట్టుదలతో తొలి అడుగు వేస్తే సమాజం మొత్తం మన వెనుక వస్తుందని అన్నారు. ఎన్ని దశాబ్దాలు అయినా ఆయనను ఈరోజు గుర్తు చేసుకుంటున్నామంటే ఆయన చేసిన త్యాగమే అని అని తెలిపారు. మాజీ సీఎం దివంగత రోశయ్యను కూడా లోకేష్ గుర్తుచేసుకున్నారు. ఆయన గవర్నర్ అయిన తర్వాత ఏడాదికి ఒకసారి అయినా మాట్లాడే వాడిని గుర్తు చేశారు. మీరు రాజకీయాల్లో లేని లోటు తెలుస్తుందని ఆయనతో తాను చెప్పానని అన్నారు. మిమ్మల్ని చూసి పెరిగినవాడిని.. మీరు ఎలా అసెంబ్లీలో పోరాడారో చూశానన్నారు. రాజశేఖరరెడ్డికి.. చంద్రబాబు నాయుడుకి మధ్య యుద్ధం జరుగుతుంటే.. ఒక్క మాటతో దానిని చల్లబరిచే వారిని ఆయన గుర్తు చేశారు. ఇలా రాష్ట్రం కోసం పనిచేసిన వారందరినీ మనం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పొట్టి



శ్రీరాములు స్మృతివనం కట్టడమే కాదు.. ఒక రీసెర్చ్ చైర్మన్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. పొట్టి శ్రీరాములు చరిత్రపై పరిశోధన జరగాలని లోకేశ్? ఆకాంక్షించారు.

# పాపం ఊరికే పోదు.. రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు..

మొదటి పేజి తరువాయి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు..

### నేను బాధ్యత తీసుకుంటా...

అప్పట్లో పాలమూరు విశ్వవిద్యాలయం కేవలం ఒక కాలేజీలా మాత్రమే ఉండిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రాన్ని నడిపించే అవకాశం వచ్చిందని తెలిపారు. ఇపుడు విద్యా, ఉపాధి, అవకాశాలను జిల్లా అంది పుచ్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పట్లో దివంగత నేత ఇందిరా గాంధీ లకు భూములు అసైన్ చేసిందని పేర్కొన్నారు. ఇపుడు చదువుకుంటేనే తలరాత మారుతుందని స్పష్టం చేశారు. మీరు చదువుకోవాలంటే కావలసిన వసతుల కల్పన బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. గ్రీన్ ఛానల్ ద్వారా జిల్లా ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పారు.

### భూమికి బదులు ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం..

కొడంగల్, నారాయణపేటకు ఎత్తిపోతల పథకం తెస్తే.. లో ఫిర్యాదు చేస్తున్నారుని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అక్కడ భూసేకరణ కోసం వెళ్తే.. రైతులు కొడంగల్లో ఇచ్చినట్లు రూ. 20 లక్షలు డిమాండ్ చేస్తున్నారని వివరించారు. కొడంగల్ పరిస్థితి వేరు.. నారాయణపేట పరిస్థితి వేరు అని స్పష్టం చేశారు. నారాయణ పేట వారికి కావాలంటే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు. ఇక్కడ భూసేకరణ కోసం మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, కలెక్టర్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

### ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయి..

ప్రతిపక్షాలు.. ఈ ప్రాజెక్టులను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నాయని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మీడియా కూడా లేనిపోని వార్తలకు అపోహలకు తావు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైల్ ఉత్పత్తి చేపట్టేందుకు యత్నిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లకు స్థలాలను చూపించండని కోరారు. గతంలో మన పేదరికాన్ని చూపేందుకు పాలకులు టోనీ బ్లెయిర్‌ను తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇపుడు మన అభివృద్ధిని.. ప్రాజెక్టులను విద్యా సంస్థలను చూపించేందుకు వివిధ దేశాల నాయకులను పిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

### మొదటి ముద్ద పాలమూరుకు పెడతా..

కుర్చీలో కూర్చున్న ప్రతి నాయకుడు.. ఆయనను నమ్ముకున్న ప్రజలకు మొదటి ముద్దను పెట్టాలని రేవంత్ పేర్కొన్నారు. తనకు ఏ అవకాశం వచ్చినా.. మొదటి ముద్ద పాలమూరుకు పెడతా అని ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాష్ట్రంలో ఏ పార్టీ ఉండకూడదని చూసిన వారు.. ఇపుడు వాళ్లకు వాళ్లే కడుపులో కత్తులు పెట్టుకుని.. కౌగిలించుకుంటున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను హరీష్ రావు, సంతోష్ రావు వెనకాల ఉన్నానని ఒకరు, కవిత వెంట ఉన్నానని మరొకరు అంటున్నారని.. ఎవరి వెనకాల తాను ఎందుకు ఉంటా.. అని ప్రశ్నించారు. తాను ప్రజల అభివృద్ధి కోసం ముందు ఉంటానని వివరించారు. ఒకప్పుడు జనతా పార్టీ చాలా ఫేమస్.. కాల గర్భంలో కలిసిపోయిందని గుర్తు చేశారు. ఏ పార్టీ, ఎవరు శాశ్వతం కాదుని హితవు పలికారు. పాపం ఎప్పుడూ ఊరికే పోదని నొక్కిచెప్పారు. ఈ సమావేశంలో సీఎం వెంట మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రాకతో చేనేతకు మహర్దశ..

ప్రభుత్వం ఇచ్చిన హామీ.. మేరకు త్వరలో.. చేనేత వస్త్రాలు ఇంటి ముందుకు రానున్నాయని మంత్రి సవిత చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం రాకతో చేనేతకు మహర్దశ ప్రారంభమైందని అన్నారు. నేతన్నల అభివృద్ధికి ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెంటింగ్ ప్రభుత్వం సదుపాయం కల్పిస్తోందని తెలిపారు. ఈ మేరకు ఆమె ఇవాళ మీడియాతో మాట్లాడారు..రాష్ట్రంలో, జాతీయ స్థాయిలో చేనేత బజార్లను ప్రభుత్వం ఏర్పాటు చేయిస్తోందని మంత్రి సవిత తెలిపారు. అదే సమయంలో ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచేలా చర్యలు చేపట్టిందని చెప్పుకొచ్చారు. వినియోగదారులకు చేనేత దుస్తులను మరింత చేరువ చేయడానికి ఆప్కో ద్వారా డోర్ డెలివరీ సదుపాయం కల్పించిందని పేర్కొన్నారు. ఈ మేరకు అమెజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి ఈ కామర్స్ సంస్థల ద్వారా అమ్మకాలు ప్రారంభించిందని స్పష్టం చేసింది. నేటితరం అభిరుచులకు అనుగుణంగా ప్రపంచ ప్రఖ్యాతగాంచిన పోచంపల్లి, ధర్మవరం, మంగళగిరి పట్టు చీరలతో పాటు రెడీమేడ్ దుస్తులను కూడా ఆప్కో షో రూమ్‌లతో పాటు ఆన్‌లైన్‌లోనూ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని వివరించారు. యువత, మహిళ, చిన్న పిల్లలు... ఇలా వర్గాల వారిని ఆకట్టుకునేలా చేనేత రెడీమేడ్ దుస్తులను ఆన్ లైన్, ఆఫ్‌లైన్‌లో అందుబాటులో ఉంచిందని వెల్లడించారు. రోజు రోజుకూ చేనేత వస్త్రాల వినియోగం పెరుగుతుందని అన్నారు. నేతన్నలకు 365 రోజుల ఉపాధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని మంత్రి సవిత ధీమా వ్యక్తం చేశారు.

## లిక్కర్ కేసులో సిట్ సోదాలు - బయటపడుతున్న ఆసక్తికర విషయాలు

సిట్ బృందాల సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కంపెనీల్లో సిట్ సోదాలు చేస్తోంది. చిత్తూరులోని చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి చెందిన ఇన్ఫ్రా కంపెనీలో తనిఖీలు చేపట్టారు. చిత్తూరులోని బీవీరెడ్డి కాలనీ, నలందా నగర్, నిఖిలానంద అపార్ట్?మెంట్?లోని కార్యాలయంలో సిట్ తనిఖీలు చేస్తోంది. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ప్రశాంతి హిల్స్?లో ఫ్లాట్ నెంబర్ 35లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి చెందిన కంపెనీలోను తనిఖీలు చేపట్టారు. చిత్తూరు సీఎంఆర్ కంపెనీ వద్దకు తనిఖీలకు వెళితే అక్కడ వెల్ టాస్క్ ఫుడ్ అండ్ బేవరేజెస్ పేరుతో బోర్డు ఉంది. వెల్ టాస్క్ ఫుడ్ అండ్ బేవరేజెస్ కంపెనీ వైఎస్సార్సీపీ నేత విజయానంద్ రెడ్డి సంస్థగా గుర్తించారు. డైరెక్టర్లుగా సజ్జల భార్గవ్ రెడ్డి, ప్రద్యుమ్న: ఇదే కార్యాలయంలో జరిపిన తనిఖీల్లో మోహిత్ రెడ్డి కంపెనీ వివరాలు, విజయానంద్ రెడ్డి కంపెనీ వివరాలు బయటపడ్డాయి. హైదరాబాద్?లో ప్రశాంతి హిల్స్?తో భీం స్పేస్ కార్యాలయానికి వెళితే అక్కడ ఇషా ఇన్ఫ్రా పేరుతో బోర్డు ఉంది. ఇషా ఇన్ఫ్రా కంపెనీలో డైరెక్టర్లుగా సజ్జల భార్గవ్ రెడ్డి, ప్రద్యుమ్న ఉన్నారు. ఎన్నికల సమయంలో రూ.8 కోట్లు పట్టుబడగా అవి తనవే అని ప్రద్యుమ్న క్లెయిమ్ చేసుకున్నారు. 2024లో వైఎస్సార్సీపీ తరఫున విజయానందరెడ్డి పోటీచేసి ఓడిపోయారు. విజయానందరెడ్డిని 2 రోజుల క్రితం విజయవాడ సిట్ కార్యాలయానికి పిలిచి విచారించిన సిట్ ఆయన ఇంటి అడ్రస్సుతో సీబీఆర్ ఇన్‌ఫ్రా కంపెనీ ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. విజయానందరెడ్డి ఇంటి అడ్రస్సులో సీబీఆర్ ఇన్‌ఫ్రా ఉండటంపై సిట్ విచారణ చేస్తోంది.

# హద్దులెరిగిన స్నేహం

భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల మోత మోగిస్తున్న సమయంలో భారత్, చైనాల స్నేహం ఆసక్తి కలిగిస్తోంది. షాంఘై సహకార సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోడీ చైనాకు వెళ్లడం.. జిన్‌పింగ్‌తో సమావేశం కావడం.. అది సానుకూలంగా జరగడం ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. అమెరికా సుంకాల నుంచి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఈ దేశాలు.. మరలా స్నేహ



యుగళగీతం అందుకోవడం ముదావహం. ఆవశ్యం. రెండు దేశాలదీ హద్దు లెరిగిన స్నేహమే కనుక ఇబ్బందేమీ లేదు. అంతర్జాతీయ వాణిజ్యంలో అమెరికా అహం కార ధోరణి, శత్రు, మిత్ర బేధం లేకుండా అందరికీ ఒకేలా పన్నులు వడ్డించడం వల్ల నిన్నటి దాకా ప్రత్యర్థులుగా మెలిగిన భారత్, చైనాలు తమలో దాగిన స్నేహాన్ని గుర్తించి, పెద్దపీట వేస్తున్నాయి. తమ మధ్య భేదాలకు కారణమైన సరిహద్దు సమస్య కూడా కూర్చుని పరిష్కరించుకోవాల్సిన సమస్యే తప్ప అలవికానిది కాదని చెప్తున్నాయి. అలాంటి చిన్న చిన్న విషయాలు స్నేహానికి, కలిసి ఎదగడానికి అడ్డు రాకూడదని భావిస్తున్నాయి. ఇది అవసరార్థపు కలయిక అయినంత మాత్రాన తక్కువదేమీ కాదు. ఇరుగు పొరుగు దేశాలు వాణిజ్యంలో సహకరించుకుంటే ఇరువురికీ మేలు.. భారత్, చైనా కలిసి ఫైట్ చేస్తూ కూర్చుంటే మధ్యలో అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాలకు చులకన కావడం, వారి దెబ్బకు దొరకడం తప్పించి ఫలితం నాస్తి. ఆర్థిక, వాణిజ్య రంగాల్లో సహకారం అన్నది సరిహద్దు సమస్యతో వేరుగా చూడడం సాధ్యం కాదు. కనుక దాని పరిష్కారాన్ని వాయిదా వేయకుండా సాధ్యం చేయాలి. అప్పుడు పరస్పర నమ్మకం పెరుగుతుంది. సీమాంతర ఉగ్రవాదంపై భారత్ ఆందోళనను గుర్తించి చైనా సహకరించాలి. తమ సొంత ప్రయోజనాల్ని కాపాడుకుంటూనే ఉభయతారకంగా వ్యవహరించాలి. ప్రపంచ వాణిజ్య సంబంధాల్లో ప్రస్తుతం నెలకొన్న కుదుపుల్ని పాఠాలుగా తీసుకుని కొత్త ఆలోచనలు చెయ్యాలి.

## మతసామరస్యానికి ప్రతీక గా

# హిందూ -ముస్లిం భాయ్ భాయ్

ముస్లిం యూత్ ని ఆహ్వానించి,సన్మానించినరోటరీ నగర్,వరదయ్య నగర్ లోని గణేష్ మహరాజ్ విగ్రహ కమిటీ.





**అక్షర విజేత ఖమ్మం టౌన్:-** ఖమ్మం రోటరీ నగర్ లోని వరదయ్య నగర్ టీం లోకల్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మహారాజ్ విగ్రహాన్ని కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు సందర్శించిన ముస్లిం యువకులు. మతసామరస్యానికి అర్థం పట్టేలాగా హిందూ ముస్లిం భాయ్ భాయ్ గా భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి నింపాలని కులమతాలకు అతీతంగా అన్ని పండగలను, సమాజంలోని అందరూ గౌరవించుకుంటూ ఘనంగా నిర్వహించుకోవాలని వారు ఆకాంక్షించారు. లోకల్ టీం యూత్ సభ్యులు గణేష్ మహారాజ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునే విధంగా ఏర్పాటు చేయడం సంతోషదాయకమని, వందలాది భక్తులతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే గణేష్ మహారాజు ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని సమాజంలో మతసామరస్యాన్ని నిలబెట్టుకుంటే మన భవిష్యత్తు తరాలకు ఒకరికి ఒకరు గౌరవాన్ని నింపే అవకశతులు బలంగా ఏర్పడతాయని వారి ఆశ భావన వ్యక్తం చేశారు. నిమజ్జనం రోజు స్వయం జాగ్రత్తలు పాటిస్తూ.. ఎటువంటి నష్టం వాటిల్లకుండా విజయవంతంగా గణేష్ మహారాజ్ నిమజ్జనం జరుపుకోవాలి.ఈ సందర్భంగా లోకల్ యూత్ సభ్యులు ముస్లిం సోదరులు సద్దాం షేక్ ని షారుక్ ని మండపంలో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రారంభించిన అన్నదాన కార్యక్రమంలో లోకల్ యూత్ సభ్యులతో స్థానిక ప్రజలతో భక్తులతో వారు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతుల యూరియా కష్టాలు తీర్చాలి

తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు మెట్టు దామోదర్ రెడ్డి.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా వారికి కావలసిన యూరియాను సరఫరా చేయక చేతులెత్తేసి రైతులను తమ పని తాము చేసుకోకుండా సొసైటీ బ్యాంకుల దగ్గరగాను లేదంటే ప్రజావేదిక దగ్గర లైన్ లో చెప్పులు పెట్టి ఆధార్ కార్డులు పెట్టి వాళ్ళ పని వాళ్ళని చేసుకుని ఇవ్వకుండా ఎండనక, వాననక లైన్ లో నిలబెట్టి నానా ఇబ్బందులకు గురి అవుతున్న సందర్భంగా ఎట్టి పరిస్థితుల్లో రైతులకు యూరియా కష్టాలు తీర్చాలని తెలుగుదేశం పార్టీ తరఫున డిమాండ్ చేస్తా ఉన్నాం అని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు మెట్టు దామోదర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా వచ్చేంతవరకు తెలుగుదేశం పార్టీ రైతుల తరఫున పోరాడుతుంది అవసరమనుకుంటే ధర్నాలు కూడా చేయడానికి వెనకాడం కాబట్టి ప్రభుత్వం కళ్లు తెరిచి వెంటనే రైతులకు సరిపడా యూరియా కేంద్రం నుంచి మాట్లాడి తెప్పించి రైతులకు సరఫగా చేయవలసిందిగా తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తా ఉంది, కాంగ్రెస్ ప్రభుత్వం తన మొండి వైఖరిని ఇలాగే కొనసాగిస్తే రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి కర్రుగార్చి వాత పెడతారు అని తెలిపారు.

## మహేంద్ర యూనివర్సిటీ
## వీసీ అరెస్ట్ చేయాలని డిమాండ్ ఏబీవీపీ





**అక్షర విజేత,దుండిగల్ :-** మహేంద్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ నేతలు డిమాండ్ చేశారు. కూకట్పల్లి విభాగ్, మేడ్చల్ జిల్లా, దుండిగల్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో ఈ మేరకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా విభాగ్ కన్వీనర్ రేగోడ్ నగేష్ మాట్లాడుతూ "మహీంద్ర యూనివర్సిటీలో ఇటీవల 6 మంది విద్యార్థులు మాదకద్రవ్యాలు (డ్రగ్స్) వాడినట్లు పరీక్షల్లో బయటపడటం చాలా దురదృష్టకరం. ఇంత పెద్ద సమస్యలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మరియు యాజమాన్యం ఎలాంటి బాధ్యత వహించకపోవడం, తగిన చర్యలు తీసుకోకపోవడం విచారకరం. యూనివర్సిటీ పరిపాలన నిర్లక్ష్యం, భద్రతా లోపాల కారణంగానే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు కూడా వీసీ ఈ విషయంపై స్పందించకపోవడం ఆందోళన కలిగిస్తోంది" అని తెలిపారు.నగేష్ డిమాండ్ చేస్తూ పోలీసు దర్యాప్తు జరిపి, నిర్లక్ష్యం కారణమైన వైస్ ఛాన్సలర్‌ను అరెస్ట్ చేయాలి" అన్నారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శులు సుమంత్, పార్థు సారథి తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ బోయినపల్లి వినాయక మండపాల్లో 61,000లకు లడ్డూ పాట నాయకుల సందర్శన







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్‌లో వినాయక మండపాల్లో ప్రత్యేక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. అంజయ్య నగర్ కమ్యూనిటీ హాల్ గల్లీలో గల వినాయక మండపాన్ని సందర్శించి, గణనాథుని ఆశీర్వాదం పొందారు. అలాగే గంగపుత్ర సంఘం వినాయక మండపాన్ని, పప్పు పటేల్ గారి వినాయక మండపాన్ని దర్శించారు. ఈ సందర్భంగా అంజయ్య నగర్ కమ్యూనిటీ హాల్ గల్లీలో జరిగిన వినాయక లడ్డూ పాటలో భక్తులు కోరిక మేరకు 61,000లకు లడ్డూ ప్రసాదాన్ని తీసుకోవడం జరిగింది. గణనాథుని ఆశీర్వాదంతో బోయినపల్లి ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.ా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి, హర్జిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ ఐఎఫ్ఎస్ బృందం



జిల్లా కలెక్టర్ తో కలిసి కోటగుళ్ల సందర్శన





**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల నిర్మాణాలు ఎంతో అద్భుతమని భారత విదేశాంగ శాఖకుచెందినసాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ జనరల్ శ్రీకర్ కె రెడ్డి, ఐఎఫ్ఎస్,బ్రూనై భారత హై కమిషనర్ రాము అబ్బగాని, ఐఎఫ్ఎస్ఉన్నతాధికారులు అన్నారు. బుధవారం కాకతీయుల కళాక్షేత్రం శ్రీభవానిసహితగణపేశ్వరాలయం కోటగుళ్ళ ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గణపతి, నందీశ్వర, గణపేశ్వర, పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.పూజాకార్యక్రమాల అనంతరం సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి యాదగిరి గౌడ్ అధికారుల బృందానికి ఆలయ విశిష్టతను వివరించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న శివ ద్వారా పాలక విగ్రహాలను చూసి ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు అధికారుల బృందాన్ని శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణస్వామి,ఎంపీడీవో ఎల్ భాస్కర్, ఆర్ ఐచెక్క దేవేందర్ తదితరులు ఉన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించమని అడిగితే అరెస్టు చేయడము సిగ్గుచేటు








పి.డి.ఎస్.యు ఖమ్మం

అక్రమ అరెస్టులకు భయపడం ఖబర్దార్ రేవంత్ రెడ్డి.

పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి.

**అక్షర విజేత ఖమ్మం:-** ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఖమ్మంలో విద్యార్థి సంఘాల నాయకులు అరెస్ట్ చేయడాన్ని పిడిఎస్ యు ఖండిస్తుందని పి.డి.ఎస్.యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించమని అడిగితే అరెస్టుచేయడం సరికాదన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పి.డి.ఎస్.యూ నాయకులను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ఖమ్మం జిల్లాలో జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని,పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ల రియల్ మెంట్స్ విడుదల చేయాలని అద్దె భవనాలు తో నడుపుతున్న హాస్టల్స్ మరి గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. సంక్షేమ హాస్టల్స్ డైట్ బిల్లులు విడుదల చేయాలన్నారు. అధిక పేజీలు వసూలు చేస్తున్న ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు ఇవ్వాలి. 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ఉచితంగా స్కూటీలు ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు.. రేవంత్ రెడ్డి తక్షణమే ఇవ్వాలి సంక్షేమ హాస్టల్స్ మరియు గురుకులంలో ఫుడ్ పాయిజన్ అరికట్టాలి మెడికల్ కాలేజ్ పనులను తక్షణమే పూర్తి చేయాలి.జేఎన్టీయూ కాలేజీను ఖమ్మం కి షిఫ్ట్ చేయాలి. ఈ సమస్యల మీద అడుగుతే ప్రజా పాలన అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి సంఘం నాయకులను ఎక్కడికక్కడికి అరెస్టు చేయడం సరికాదని వారన్నారు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆలోచించి విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని వారు కోరారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బడా కార్పొరేట్ విద్యాసంస్థల కుమ్ముకాస్తూ విద్యార్థుల ప్రాణాలు పోతున్న ఏమి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నది పేరుకే తప్ప విద్యారంగ సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు. సమస్యలను పరిష్కరించుకుంటే ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని అన్నారు. నేడు వస్తున్న ముఖ్యమంత్రి ఈ సమస్యలపై స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు అజయ్ అభి రాఖి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పాలజ్ గణపతిని దర్శించుకున్న - అర్బన్ ఎమ్మెల్యే









**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులో కొలువుదీరిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన పాలజ్ కర్ర గణపతిని అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ దర్శించుకొని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్వజనిక్ గణేష్ మండలి ఆలయ పూజారులు ఎమ్మెల్యే పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికి సన్మానించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు"కర్ర గణపతి ఆలయం నేటికీ ఎన్నో తారాలుగా భక్తుల నమ్మకానికి కేంద్రబిందువుగా నిలుస్తూ ఏడు దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ పవిత్ర క్షేత్రం భక్తుల ఆకాంక్షలను కోరికలను తీరుస్తుందని అన్నారు. పాలజ్ ప్రాంతంలో ఏడు దశాబ్దాల క్రితం విషవ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మన నిర్మల్ జిల్లా కొయ్యబొమ్మల కళాకారుడుచే ఒకే చెక్కతో గణపతి తయారు చేసి పూజించడం అది దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందడం గర్వకారణం అన్నారు. కర్ర గణపతి ఆలయానికి గొప్ప చరిత్ర ఉందని అన్నారు గణపతిని 11 రోజులు భక్తి శ్రద్ధలతో పూజిస్తే ఎటువంటి విషవ్యాధులు దరికి చేరవాణి ప్రజల విశ్వాసం అన్నారు. ప్రజలు భక్తి శ్రద్ధలతో కర్ర గణపతిని పూజించి నిమజ్జనం చేయకుండా ఊరేగించి ఒక గదిలో భద్రపరచడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. కర్ర గణపతి ఆశీర్వాదంతో దేశ, రాష్ట్ర ప్రజలందరు సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని రైతులకు అనుకూల వర్షాలు పడి పాడి పంటలు బాగా పండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో యూరియా కష్టాలు

పాలమూరులో యూరియాకు దిక్కు లేదు.

కాంగ్రెస్ వైఫల్యానికి పరాకాష్ట.

పాలమూరు వలసలు, కరువు, కన్నీళ్లకు కారణమే దశాబ్దాల కాంగ్రెస్,.

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** యూరియా కోసం రాత్రింబవళు రైతులు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి రావడం కాంగ్రెస్ వైఫల్యానికి పరాకాష్ట ఈ ప్రాంత వ్యక్తి సీఎంగా ఉండి ఏం లాభం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు పర్యటనలో చేసిన ఆరోపణలపై ఒక ప్రకటనలో స్పందించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి యూరియా కోసం రైతులు తండ్లాడుతుంటే అసలు యూరియా కొరత లేదని రేవంత్, యూరియా కోసం రోడ్ల మీదకు వచ్చిన వారు రైతులు కాదని వ్యవసాయ మంత్రి, యూరియా సమస్యను పెద్దగా చిత్రీకరిస్తున్నారని ఇంకో మంత్రి అనడం వారి చిత్తశుద్ధి, నిర్లక్ష్యానికి నిదర్శనం 90 శాతం పనులు పూర్తయిన పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండేళ్లుగా పెండింగులో పెట్టారు వ్యక్తిగత ప్రతిష్ట కోసం కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టారు కొడంగల్ ఎత్తిపోతలను ఎన్జీటీలో కేసులు వేశారని రేవంత్ ఆరోపించడం హాస్యాస్పదం వందల కేసులతో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకునే ప్రయత్నాలు చేసింది కాంగ్రెస్ పార్టీ నాటి పాలమూరు వలసలు, కరువు, కన్నీళ్లకు కారణమే దశాబ్దాల కాంగ్రెస్, టీడీపీ పాలన తెలంగాణ ఉద్యమామికి పాలమూరు ప్రాతిపదిక అయింది .పాలమూరు వెతలను శ్రీకృష్ణ కమిటీ ముందు ఉంచడం జరిగింది .ఈ వెతలకు కారణం గత పాలకులు అన్న విషయం ప్రపంచానికి విదితమే రెండేళ్లలో పాలమూరుకు ఏం చేశాడో రేవంత్ చెప్పాలి .. ఏం అభివృద్ధి చేశాడని మరోసారి రేవంత్ రెడ్డికి అవకాశం ఇవ్వాలి ? కేసీఆర్ హయాంలో మంజూరైన మెడికల్ కళాశాలను కొడంగల్ కు తరలించిన రేవంత్ రెడ్డి కళాశాలల మంజూరు గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందిఉమ్మడి పాలమూరు జిల్లాలో మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలలతో పాటు, ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటు చేసింది కేసీఆర్ హయాంలోనే అన్నది మరిచిపోవద్దు గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, సాగునీరు, పారిశుధ్యం, గ్రామాల నుండి మండలం, మండలం నుండి జిల్లాలకు రహదారులు నిర్మించడం జరిగింది పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు ఎక్కడి నుండి ఎక్కడికి వెళ్లింది పాలమూరులో నివసించి ఉంటే తెలిసేది 52 సార్లు ఢిల్లీ పర్యటనకు వెళ్లి ఒక్క రూపాయి నిధులు గానీ, ఒక కొత్త కళాశాల గానీ తీసుకురావడంలో విఫలమయ్యారు రేవంత్ రెడ్డిది చిత్తశుద్ధి ఉంటే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలి కాంగ్రెస్ సర్కార్ వైఫల్యం మూలంగా కృష్ణా నీళ్లను ఏపీ ఎత్తుక పోతున్నది తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలను అవహేళన చేసినందుకే తెలంగాణలో టీడీపీ పార్టీ అంతర్ధానం అయింది ఆత్మాభిమానం, స్వయం పాలన, స్వాభిమానం ప్రతీకగా ఎగిసివచ్చిన తెలంగాణ ఉద్యమం, తెలంగాణ ఆకాంక్ష ఇప్పటికీ రేవంత్ రెడ్డికి అర్థం కాకపోవడం దురదృష్టకరం తెలంగాణ ఆకాంక్షలను పట్టించుకోని టీడీపీ తెలంగాణ నుండి అదృశ్యం అవుతుందని చెప్పాం .. అదే జరిగింది బీఆర్ఎస్ పార్టీని రేవంత్ రెడ్డి టీడీపీతో పోల్చడం విడ్డూరంగా ఉంది అన్నారు.



# ప్రియాంక కాలనీలో ఘనంగా కుంకుమార్చన

**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట మండలంలో ప్రియాంక కాలనీలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు. కుంకుమార్చన అనంతరం కీర్తిశేషులు విగ్రం నారా గౌడ్ చిన్న కుమారుడైన కుమార్ గౌడ్ దంపతులు మరియు వారి తల్లి సత్యమ్మ ఆశీస్సులతో ప్రియాంక కాలనీతో పాటు తుమ్మల గల్లి.లో కూడా ఘనంగా అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే మాణిక్ ప్రభు మందిరంలో కొలువైన ఆ గణనాథునికి కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. మహిళలు, పెద్దలు,.పిల్లలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు

# ఒకే ఏడాదిలో ఏసీబీకి చిక్కిన మరో అవినీతి చేప



## లంచాలకు అడ్డాగా మారిన నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగం

**అక్షర, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరపాలక సంస్థ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారింది. ఏడాది కాలంలోనే ఇద్దరు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఏసీబీకి చిక్కడం కలకలం రేపింది. గత సంవత్సరం ఆగస్టు 9న నగరపాలక సంస్థలో ఆర్ఐ గా విధులు నిర్వర్తిస్తున్న నరేందర్ ను ఆదాయానికి మించి ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. నరేందర్ నుండి కోట్లాది రూపాయల నగదుతో పాటు ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన మర్చిపోకముందే సరిగ్గా ఏడాది తర్వాత అదే విభాగంలోని ఇంచార్జ్ రెవెన్యూ అధికారి శ్రీనివాస్ రావు 7వేల రూపాయల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. తన ఖాళీ స్థలం టాక్స్ చెల్లింపుల కోసం వచ్చిన ఒక రిటైర్డ్ ఆర్మీ జవాన్ నుండి రూ.10వేల లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ డిఎస్పి లక్ష్మీకాంత్ రెడ్డి వెల్లడించారు. అయితే ఆయన 10వేల డిమాండ్ చేయగా 7 వేలు ఇచ్చేందుకు ఇద్దరి మధ్య ఒప్పందం కుదిరింది. దీనిపై బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. ఏసీబీ అధికారుల వ్యూహంలో భాగంగా బుధవారం నిజామాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయంలోని రెవిన్యూ విభాగంలో సీనియర్ అసిస్టెంట్, ఇంచార్జ్ ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రావు బాధితుడి నుండి లంచం డబ్బులు తీసుకుంటుండగా అప్పటికే అక్కడ మాటు వేసిన ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. అతని వద్ద నుండి 7000 రూపాయలు నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. అనంతరం అతనిని హైదరాబాద్లోని నాంపల్లి ఏసీబీ కోర్టుకు హాజరు పరచగా రిమాండ్ విధించారు. ఇదిలా ఉండగా బోధన్ ప్రాంతానికి చెందిన ఆర్ ఐ శ్రీనివాసరావు 2001 సంవత్సరంలో బిల్ కలెక్టర్ గా పనిచేస్తూ అప్పట్లో ఏసీబీకి చిక్కారు. ఓ కిరాణా షాప్ కు సంబంధించి టాక్స్ తగ్గించేందుకు 1000 రూపాయలు డిమాండ్ చేయగా విషయం తెలుసుకున్న అప్పటి ఏసీబీ అధికారులు కిరాణా దుకాణంలో లంచం తీసుకుంటుండగా శ్రీనివాసరావును పట్టుకున్నారు. తాజాగా నిజామాబాద్ లో 7వేలు లంచం తీసుకుంటూ పట్టుకోవడం రెండవసారి. ఇదిలా ఉండగా ఏసీబీకి పట్టుబడిన ఇంచార్జ్ ఆర్ ఐ శ్రీనివాసరావుకు ఇదే నెలలో పదోన్నతి దక్కనుంది. ఇంచార్జ్ ఆర్ఐగా కొనసాగుతున్న శ్రీనివాసరావుకు పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టనున్నారు. పదోన్నతి పొందుతున్న సమయంలోనే కాసులకు కక్కుర్తి పడి ఏసిబికి పట్టు పడడంతో పదోన్నతి నిలిచిపోయింది.

# పుట్టినరోజున హెల్మెట్లను పంపిణీ చేసిన కుమారి అద్విక

## అభినందించిన పోలీస్ కమిషనర్




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని గూపాన్ పల్లి గ్రామంలో కుమారి అద్విక తన పుట్టినరోజు సందర్భంగా 60 హెల్మెట్లను గ్రామ ప్రజలకు కుమారి ఆద్విక కుటుంబ సభ్యులు సామాజిక సేవలో భాగంగా పంపిణీ చేశారు. సామాజిక ద్రుక్పదంతో అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టిన అద్వికను వారి కుటుంబ సభ్యులను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య వారి కుటుంబ సభ్యులను జిల్లా పోలీస్ కార్యాలయానికి పిలిచి వారు చేపట్టిన మంచి కార్యక్రమాన్ని అభినందించి శాలువతో సన్మానించినారు. అలాగే నిజామాబాద్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా పుట్టినరోజు సందర్భంగా చేపట్టినటువంటి హెల్మెట్ల కార్యక్రమాన్ని అభినందించి, అలాగే మిగతావారు కూడా అద్విక తండ్రి అయినటువంటి బెన్ని చేపట్టిన కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకొని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపినారు. అదే విధంగా నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ద్విచక్ర వాహన దారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అదేవిధంగా వాహనదారులందరూ రోడ్డు నియమాలు పాటించి ప్రమాద రహిత నిజామాబాద్ గా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ట్రాఫిక్ ఏ.సి.పి మస్తాన్ అలీ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐపి సంతోష్ రెడ్డి, కుమారి అద్విక కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు తోండుపల్లి మల్లేష్ అనారోగ్యంతో మృతి







## బిజెపి పార్టీకి ఎనలేని కృషి చేసిన మల్లేష్

## ఘనంగా నివాళులర్పించిన రాజకీయ కుల సంఘాల నేతలు

**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు తోండుపల్లి మల్లేష్,గత కోన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు.ఆరోగ్యం క్షీణించడంతో కుటుంబ సభ్యులు గత నెల 29 న నగరంలోని ఓ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు.కాగా చికిత్స పొందుతూ సెప్టెంబర్ బుధవారం సమయం 2%ఖఎ% గంటలకు మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు.విషయం తెలుసుకున్న పలు రాజకీయ పార్టీల నేతలు స్నేహితులు బంధువులు చుట్టూ పక్కల కాలనీలు బస్తిల ప్రజలు ఆయన నివాసానికి చేరుకుని మల్లేష్ మృతదేహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. డివిజన్ లో మల్లేష్ బీజేపీ పార్టీ బలోపేతానికి తన శాయశక్తులకృషి చేసాడని అతి తక్కువ సమయంలో డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టడం గర్వంగా భావించామని మైలార్దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు. మల్లేష్ మృత దేహాన్ని సందర్శించి పార్టీ శ్రేణులు కార్యకర్తలతో కలిసి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు.పార్టీ జెండా కప్పి వీడ్కోలు మల్లేష్ మృతదేహంపై అర్బన్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్,రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, డివిజన్ మాజీ అధ్యక్షులు జీ.బాబురావు,తాజా అధ్యక్షులు పసుపుల సందీప్ ముదిరాజ్,రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కోరని సదానంద్,బండారి బాలకృష్ణ,వేణు గోపాల్,రావుల జగన్,మల్లేష్ చారీ,కోరని క్రాంతి,పార్టీ నేతలు కార్యకర్తలు,మల్లేష్ మృతదేహంపై బిజెపి పార్టీ జెండా కప్పి పాడేమోసి ఘనంగా వీడ్కోలు పలికారు.

# విఘ్నాలు తొలగించే సిద్ధి వినాయకుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

## శివరాంపల్లి నేతాజీ యువజన సంఘం లో ఘనంగా వినాయకుడి పూజలు



**అక్షర విజేత రాజేంద్రనగర్ :** గణనాథుడు ప్రజల సర్వ విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించాలని నేతాజీ యువజన సంఘం యువకులు సదాల సందీప్ రెడ్డి, పిట్టల వినయ్ ముదిరాజ్, చిట్ట బోయిన ప్రవీణ్ యాదవ్, కోరారు. బుధవారం శివరాంపల్లి నేతాజీ యువజన సంఘం లో చివరి రోజు కావడంతో యూత్ కమిటీ ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలో గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుమ్మడి శ్రీధర్ రెడ్డి, నారం ధనుంజ రెడ్డి, గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కుల మతాలకు అతీతంగా నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని తెలిపారు. విఘ్నాలు తొలగించే విగ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు. కోరిన కోరికలు తీర్చే గణపతి, విఘ్నాతిపతి అయినా ఆ లంబోదరుడి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో పకృతి వైపరీత్యాలు తొలగి సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గత సంవత్సరం లడ్డు రూ, 4,05000 కైవసం చేసుకున్న నారం ధనుంజ రెడ్డి, మల్లెల సూర్య చరణ్ రెడ్డి, సాంబ జగదీష్, నిశాంత్ రెడ్డి, పడమటి త్రిభువన్ రెడ్డి, మనోజ్ యాదవ్, సాయిరాం రెడ్డి, నాగారం అంజన్ ముదిరాజ్, రామోజీ రావు, పిట్టల సాయి ముదిరాజ్, గోపాల కృష్ణ యాదవ్, పిట్టల హరిహరన్ ముదిరాజ్, శివరాంపల్లి వినాయక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 5వ తేదీన గ్రామపాలన అధికారులకు నియామక పత్రాల జారీ

## సిసిఎల్ఏ లోకేష్ కుమార్

## గ్రామ పాలనాధికారుల నియామక పత్రాల అందజేత ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిసిఎల్ఏ

## సీసీఎల్ఏ లోకేష్ కుమార్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్






**అక్షర విజేత ఖమ్మం:-** సెప్టెంబర్ 5వ తారీఖున సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్ లో జీపీఓలకు అందించే నియామక ఉత్తర్వు పత్రాల పంపిణీ పై చేయవలసిన ఏర్పాట్ల పై రెవెన్యూ సీసీఎల్ఏ కార్యదర్శి లోకేష్ కుమార్ బుధవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. గ్రామపాలనాధికారి పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వు పత్రాలు అందించనున్నట్లు సిసిఎల్ఏ అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జీపీఓ అభ్యర్థులకు నియామక పత్రాలు హైదరాబాద్ లో అందజేయనున్న సందర్భంగా అభ్యర్థుల హాజరుకు ఏర్పాట్లు సజావుగా చేయాలన్నారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన హైదారాబాద్ మాదాపూర్లోని హెచ్ఐసీసీ లో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేస్తారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 307మందిని హైదరాబాద్ లో జరిగే కార్యక్రమంలో నియామక పత్రాలు అందుకుంటారన్నారు. 6 ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి కార్యక్రమానికి తీసుకెళ్ళేందుకు భోజనం, వసతులు సమకూర్చినట్లు వివరించారు. 307 మంది గ్రామ పాలానాధికారులకు వారి సొంత మండలంలో కాకుండా ఇతర మండలాలలో నియమించేందుకు గురువారం జిల్లా కలెక్టరేట్ లో కౌన్సిలింగ్ ద్వారా ఎంపికైన క్లస్టర్లకు ఉత్తర్వులు ఇస్తామని కలెక్టర్ వెల్లడించారు. హైదరాబాద్ లో జరిగే కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని జిల్లాల్లోని మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు ఇవ్వాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష లో డీఆర్ఓ ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాస్ రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలను అతిక్రమించిన డీజే యజమానుల బైండ్ ఓవర్







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిబంధనలను అతిక్రమించిన డీజే యజమానులపైన రెండు కేసు నమోదుచేసి 3 లక్షల బైండ్ ఓవర్ పూచీకత్తు నగదు జప్తుకు తహసీల్దార్ ఆదేశించారు. నవీపేట్ మండలం నిజాంపూర్ గ్రామంలో నిన్న మధ్య రాత్రి రెండు డీజే సిస్టంలు పరిమితికి మించి సౌండ్ పెట్టి, ప్రజలకు ఇబ్బంది చేయగా, డీజే లను సీజ్ చేసి డీ జే యజమానులు ధారావత్ రమేష్ (మట్టాయఫారం), పుల్ల అరవింద్ (నందిపేట్)ల పైన రెండు కేసులు నమోదు చేసినట్లు నిజామాబాద్ నార్త్ రూరల్ సిఐ శ్రీనివాస్, ఎస్.ఐ నవీపేట్ తిరుపతి తెలిపారు. ధారావత్ రమేష్ ను ఇంతకు ముందే తహసీల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయగా, అట్టి నిబంధనాలు అతిక్రమించినందుకు గాను బుధవారం నవీపేట్ తహసీల్దార్ వద్ద హాజరు పరచి, బైండ్ ఓవర్ చేసిన పూచీకత్తు నగదు 3 లక్షల జప్తుకు ఆదేశాలు జారీచేశారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా సరైన అనుమతులు లేకుండా డీజే లు ఉపయోగించిన, మద్యం సేవించడం వంటి చట్ట విరుద్ధ చర్యలు ఎవరు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకొబడతుందని నిజామాబాద్ నార్త్ రూరల్ సిఐ శ్రీనివాస్, ఎస్.ఐ నవీపేట్ తిరుపతి తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని అందరూ కూడా పోలీసులకు సహకరించాలి వారు కోరారు.

# లంబాడీలపై పెద్ద కుట్ర




## సిఎం బాధ్యత వహించి ఫుల్‌స్టాప్ పెట్టాలి

## లేకుంటే పాలేరు నుండి బస్సు యాత్ర చేస్తాం

## స్థానిక సంస్థల ఎన్నికల్లో లంబాడీల సత్తా చూపిస్తాం

## జిఓ 3ని రద్దు చేసినప్పుడు ఎక్కడికి పోయారీ ఆదివాసీ ఎంఎల్ఏలు

## బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్

**అక్షర విజేత ఖమ్మం:-** రాష్ట్రంలో లంబాడీలపై పెద్ద కుట్ర జరుగుతోందని, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాలని బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్ డిమాండ్ చేశారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్‌లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి భద్రాద్రి జిల్లా పర్యటన సందర్భంగా లంబాడీల నాయకులను, యువతను అరెస్టు చేశారని, వెంటనే బేషరత్‌గా వారిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. లంబాడీలు ఎస్‌టిలు కాదంటూ తెల్లం వెంకట్రావ్, సోయం బాబూరావు కోర్టులో పిటిషన్ వేశారని, ఇది చెల్లదని, వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తెల్లం వెంకట్రావ్‌తో మాట్లాడి పిటిషన్‌ను ఉపసంహరించుకునేలా చేస్తానని ఇల్లందు ఎంఎల్ఏ కోరం కనకయ్య తనతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. లంబాడీలను అశ్రద్ధ చేస్తే ప్రభుత్వం తగిన మూల్యం చేయించుకోవాల్సి వస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాల్లో బస్ యాత్ర చేస్తామన్నారు. ఇది పాలేరు నుండి ప్రారంభమవుతుందన్నారు. అంతేగాకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చూపుతామన్నారు. ఏజెన్సీ ఏరియాలో ఉద్యోగాలు కల్పించిన జిఓ 3ని కొట్టివేసినప్పుడు ఆదివాసీ ఎంఎల్ఏలెవ్వరూ నోరుమెదపలేదన్నారు. ఇప్పుడు మాత్రం గిరిజనుల మాత్రం విద్వేషాలు పెంచుతున్నారన్నారు. వెంటనే కోర్టులో వేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ధరావత్ వీరన్న,దేవేందర్, శ్రీకాంత్, బానోత్ తులసీ బాయి, చందావత్ నరేంద్ర నాయక్, ధరావత్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన నలుగురికి జైలు శిక్ష, 9 మందికి జరిమానా



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మద్యం తాగి వాహనాలు నడిపిన 13మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ ఎదుట హాజరుపరచగా 9మందికి 13వేల జరిమానా విధించారు. ముత్యాల విజయ్ (కాలూర్), ఢీకొన్నశేఖర్ ( బోధన్ ) అను వ్యక్తులకు ఒక రోజు జైలు శిక్ష, తిరుమల్దార్ మాషణ (ఖానాపూర్) అను వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష, పిట్ల అనిల్ కుమార్ (మల్లారం) అను వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష విధించారని ఆయన తెలిపారు.

# గణేష్ నిమజ్జనంలో నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్య

### ఎస్.ఐ పడాల రాజేశ్వర్.




**అక్షర విజేత, ఏర్గట్ల :** గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతి యుతంగా నిమజ్జనం జరుపుకోవాలని నిమజ్జన కార్యక్రమం సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఏర్గట్ల ఎస్.ఐ. పడాల రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. పరిమితికి మించి సౌండ్ డిజెలు పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించడం, అంతే కాకుండా నిమజ్జన ఉత్సవాల సమయంలో అనవసర అల్లర్లకు పాల్పడటం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడంవంటి వాటి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ తెలిపారు. నిమజ్జనం శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో, మద్యపానం సేవించకుండా జరుపుకోవాలని గణేష్ మండలి నిర్వాహకులకు సూచించారు. చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే డీజే నిర్వాహకుల మీద, గణేష్ మండలి నిర్వాహకుల మీద చర్యలు తప్పవని హెచ్చరించారు.

# గుడివాడ వినాయకుని మండపం వద్దమహా అన్నదాన శీ



**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలోని రామాలయ వీధిలోగణపతి నవరాత్రులను పురస్కరించుకొని బుధవారం గాజర్ల చింటూ గౌడ్ ఆధ్వర్యంలో మహ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహా అన్నదాన కార్యక్రమానికి. సుమారు 500 మంది భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్. డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్. మాజీ జెడ్పిటిసి మోటపోతుల శివ శంకర్ గౌడ్. మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి. మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్. బి ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మోతే కర్ణాకర్ రెడ్డి. మోటపోతుల చందర్ గౌడ్. గణపతి విగ్రహ దాత కాంబత్తుల ప్రభాకర్, శ్రీరామ యువజన సభ్యులు పాల్గొన్నారు.

# శివ మార్కండేయ యూత్ గణపతి వద్ద ప్రత్యేక పూజలు, అన్నదానం





**అక్షర విజేత, ఏర్గట్ల :** మండల కేంద్రంలోని శివ మార్కండేయ ఆలయం వద్ద శివమార్కండేయ యువజన సంఘం, పద్మశాలీల అధ్వర్యంలో గణపతి వద్ద భక్తి శ్రద్ధలతో గణేశునికి ప్రత్యేక పూజలు, సత్యనారాయణ వ్రతం నిర్వహించి రుచికరమైన వంటకాలతో గ్రామ ప్రజలకు అన్నదానం, ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ మార్కండేయ యువజన సంఘం యువకులు, పద్మశాలి సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# కొమురంభీం జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్స్ సమస్యపై ఆందోళన



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం జిల్లా కేంద్రంలో పనిచేయని ట్రాఫిక్ సిగ్న గోల్స్ సిగ్నల్ సూచిక లేకపోవడంతో బస్టాండు ప్రాంతంలో ప్రమాదకరంగా రాంగ్ రూట్లో వెళ్తున్న వాహనదారులు అనుకోకుండా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ అన్నారు సంబంధిత శాఖల అధికారులు స్పందించి జిల్లా కేంద్రంలో ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ ను పునరుద్ధరించాలని వాహనదారులందరూ ట్రాఫిక్ నియమాలను పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని (ఎన్ హెచ్ ఆర్ సి) (ఎన్ జి ఓ) తరపున విజ్ఞప్తి చేశారు

# మాజీ ఎమ్మెల్సీ ని మర్యాదపూర్వకంగా కలిసిన మోటాడి రెడ్డి పట్టణ కార్యవర్గం సంఘ సభ్యులు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ పట్టణ మొటడి రెడ్డి సంక్షేమ సంఘం నూతనంగా ఏర్పడిన కార్యవర్గ సంఘ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ అరికెల నరసారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా అరికెలా నర్సారెడ్డి మాట్లాడుతూ తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని జిల్లాలో ఉన్న అందర్నీ కలుపుకొని ముందుకు పోవాలని సూచించారు. జిల్లా రెడ్డి బంధువులకు ఎటువంటి సహకారం కావాలన్నా తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అయిన గాదరి సంజీవరెడ్డి, మోతె నవీన్ రెడ్డి అరికెల నర్సారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు దామోదర్ రెడ్డి, సంఘ సభ్యులు వినోద్ రెడ్డి, గంగారెడ్డి, సుభాష్ రెడ్డి, శేఖర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏఆర్ఎస్ఐ జగదీష్ చంద్రమండల్కు జిల్లా ఎస్పీ నివాళులు





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ మండలం ఈస్గాం గ్రామానికి చెందిన ఏఆర్ఎస్ఐ జగదీష్ చంద్రమండల్ 55 బుధవారం గుండెపోటుతో మృతి చెందారు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు 1993లో కానిస్టేబుల్గా చేరి 32 ఏళ్ల సేవలలో హెడ్ కానిస్టేబుల్ ఏఆర్ఎస్ఐగా పదోన్నతి పొందిన జగదీష్ సేవలను ఎస్పీ ప్రశంసించారు అంత్యక్రియల నిమిత్తం కుటుంబానికి రూ 30,000 సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో స్వయంపాలన దినోత్సవం












**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** డాక్టర్ స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినోత్సవము, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బుధవారం నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ బుద్ధిరాజ్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రతి విద్యార్థిని మార్గదర్శకంగా చేసుకుని చదువులో రాణించాలని ఆకాంక్షించారు. బాలికల జూనియర్ కళాశాల ఇప్పటికే రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి మంచి స్థాయిలో ఉన్నందున భవిష్యత్తులో కూడా ప్రతి విద్యార్థి మంచి ర్యాంకులు సాధించేందుకు బాగా చదవాలని అన్నారు. కళాశాలలో అనుభవం కలిగిన మంచి బోధన, బోధనేతర సిబ్బంది ఉండడంవల్ల ర్యాంకులు సాధిస్తాం అనడంలో ఎలాంటి సందేహం లేదని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాత్రలలో స్వయం పాలన దినోత్సవం నిర్వహించిన విద్యార్థినులకు ప్రిన్సిపల్ బుద్ధిరాజుతో పాటు కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది బహుమతులను అందజేశారు.

# పెట్రోల్ బంక్ వెనకే శ్రీ చైతన్య స్కూల్ నిర్వహణ




### తెలంగాణ శ్రీ చైతన్య స్కూల్స్ బరితెగింపు, చోద్యం చూస్తున్న అధికారులు.

### ఓయు జేఏసీ నేత జోగు నరేందర్.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ప్రభుత్వ నియమ నిబంధనలు తుంగలో తొక్కి ధనార్జనే దేయంగా పెట్రోల్ బంక్ వెనకే శ్రీ చైతన్య స్కూల్ నిర్వహిస్తున్నటువంటి దృశ్యం ఇబ్రహీంపట్నంలో చోటు చేసుకుంది. రంగారెడ్డి జిల్లా విద్యాశాక అధికారులు తెలంగాణ శ్రీచైతన్య విద్యాసంస్థల ఆగడాలు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. విద్యాశాఖ నియమ నిబంధనలు వీళ్లకు ఉండవు అనే విదంగా వీళ్ల పనితీరు ఉంటుంది. పలు మార్లు అనేక విద్యార్థి సంఘాలు వీరిపై ఎన్నో పిర్యాదులు చేసిన విద్యా వ్యవస్థ నోటిసులు కూడా జారీ చేయరు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ మంచాల రోడ్డులో గల తెలంగాణ చైతన్య స్కూల్ కు ఎలాంటి ఫైర్ సేఫ్టీ లేదు, పైగా ఆనుకొని పెట్రోల్ బంక్ ఉంది. అనేక విద్యా సంస్కరణలు వస్తున్నా క్రింది స్థాయిలో అధికారులు ఫెయిల్ అయితున్నారు. ఈ భవనానికి "ఫైర్ ఆక్యుపెన్సీ" లేదు. భవనంలోని వ్యక్తుల భద్రతను నిర్ధారించడానికి, అగ్ని ప్రమాదాల నుండి రక్షించడానికి ఉపయోగించే ఒక ముఖ్యమైన నిబంధన ఫైర్ ఆక్యుపెన్సీ. జరగరాని ప్రమాదం ఏదైనా జరిగితే ఎవరిది బాధ్యత అని విద్యార్థి నాయకుడు జోగు నరేందర్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ఉన్న మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి శ్రీ చైతన్య యాజమాన్యం వద్ద ఎలాంటి సహకారం పొంది ఇన్స్పెక్షన్ చేశారో తెలియాలి అని అన్నారు. చైతన్య యాజమాన్యం అధికారులు బానే ఉన్నారు కానీ ప్రమాదం ఏమైనా జరిగితే పిల్లలు భవిష్యత్తు, ప్రణాలకు గ్యారెంటీ ఏంటి అని జోగు నరేందర్ ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై నిర్లక్ష్యం వహించకుండా పిల్లల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని స్కూల్ బిల్డింగ్ ను అక్కడి నుండి షిఫ్ట్ చేయాలని ఆయన అన్నారు. ఇదే కాకుండా ఈ తెలంగాణ శ్రీ చైతన్య స్కూల్ బాలాపూర్ మండలం బడంగ్ పేట్, జిల్లెలగూడలో సైతం ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్నారని ఓయు జేఏసీ నేత జోగు నరేందర్ అన్నారు. ఈ విషయంపై విద్యాశాఖ అధికారులు ఇంకా నిమ్మకు నిరీతినట్టు వ్యవహరిస్తే ఊరుకోము అని అన్నారు. ఈ విషయంపై ఇబ్రహీంపట్నం స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ను చరవాణి ద్వారా వివరణ అడగగా శ్రీ చైతన్య స్కూల్ కి ఎలాంటి ఆక్యుపెన్సి ఎన్ ఓ సి లేదు అని తెలిపారు.

# మునగాల: యూరియా కొరతను తక్షణమే పరిష్కరించాలి...

### డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ డిమాండ్...



**అక్షర విజేత మునగాల:-** రాష్ట్రంలో నెలకొన్న యూరియా సమస్యను తక్షణమే పరిష్కరించి రైతాంగానికి న్యాయం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా, మునగాల మండలం, తాడువాయి వ్యవసాయ సహకార ప్రాథమిక సొసైటీ ముందు యూరియా కోసం లైన్ లో నిలబడి ఉన్న రైతులను కలిసి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కోసం రోజుల తరబడి సహకార సొసైటీల ముందు లైన్లో నిలబడుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని అన్నారు. యూరియా కోసం రైతులు ఉదయం నుండి రాత్రి వరకు లైన్లో నిలబడుతూ పడిగాపులు కాస్తూ చెప్పులు,సెల్ ఫోన్లు వస్తువులు పెట్టి అక్కడే పడిగాపులు కాస్తున్న వారికి సరిపడా యూరియాను అందించలేకపోతున్నారని అన్నారు. తాడువాయి సొసైటీ పరిధిలో 13 గ్రామాల రైతులు యూరియా కోసం ఎదురు చూస్తుంటే రోజుకు రెండు వందలబస్తాల యూరియా వస్తే అందరికీ ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. వ్యవసాయ అధికారులు ముందస్తు అంచనాలు వేసి సొసైటీలకు యూరియాను పంపిణీ చేయడం లో పూర్తి నిర్లక్ష్యం ఉందని ఆయన అన్నారు. వ్యవసాయ సీజన్ లో సకాలంలో యూరియా అందకపోవడం వలన పంటలకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. వరి పత్తి వేపుగా పెరగాలంటే యూరియా తప్పని సరి పరిస్థితుల్లో అవసరం ఉంటే సకాలంలో అందించకపోవడం వల్ల పంటలు దెబ్బ తినే ప్రమాదం ఉందని అన్నారు. గత అనేక రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ అన్నారు. యూరియా సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే చొరవ చూపాలనీ రాష్ట్రానికి రావలసిన తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నుల యూరియా తక్షణమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి సకాలంలో యూరియాని అందించి రైతులకు న్యాయం చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న కేంద్ర మంత్రులు బాధ్యతారహితంగా వ్యవహరించకుండా రైతుల పక్షాననిలబడాలన్నారు. రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి ఎంపీలకు రైతాంగం సమస్యలు పట్టకుండా రాజకీయాలకు పరిమితమైతున్నారనీ అన్నారు. కేంద్ర మంత్రులు యూరియాను రాష్ట్రానికి తెప్పించాల్సింది పోయి రాష్ట్ర ప్రభుత్వం మీద విమర్శ చేయడం తగదని అన్నారు. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతను నివారించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు షేక్ సైదా రైతులు మాతంగి పుల్లయ్య పాపారావు శివరామకృష్ణ వెంకన్న బాలకృష్ణ సైదులు లతోపాటు సొసైటీ పరిధిలోని 13 గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మియాపూర్‌లో అపర్ణ యునిస్పేస్ షోరూమ్ ప్రారంభం గృహ నిర్మాణానికి వన్ స్టాప్ సొల్యూషన్

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** అపర్ణ ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అపర్ణ యునిస్పేస్ పేరుతో సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. గృహ నిర్మాణానికి సంబంధించిన ప్రతి అవసరం ఈ షో రూమ్ ద్వారా అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆదిత్య రెడ్డి తెలిపారు. హైదరాబాద్ మియాపూర్ లో ఏర్పాటు చేసిన యుని స్పేస్ షోరూమ్ ను ఆయన ప్రారంభించారు. ఈ షో రూమ్ లో భవన నిర్మాణముకు కావలసిన తమ ప్రొడక్ట్స్ ప్రదర్శనలో ఉన్నాయని స్పష్టం చేశారు. గృహ నిర్మాణం, కిచెన్,గార్డెన్,ఇంటీరియర్ డిజైనింగ్, ఇలా భవన నిర్మాణంకు కావలసిన వన్ స్టాప్ సొల్యూషనే అపర్ణ యూని స్పేస్ అని వెల్లడించారు. 1,5,000 అడుగుల విస్తీర్ణంలో తమ ప్రొడక్ట్స్ ను ప్రదర్శిస్తున్నట్లు తెలిపిన వారు, వినియోగదారుల అభివృద్ధికి కావలసిన విధంగా అన్ని డిజైన్ చేసి అందిస్తామని హామీ ఇచ్చారు. ఇండి పెండెంట్,హౌస్,త్రిబుల్ బెడ్ రూమ్, విల్లా నిర్మాణంకు కావలసిన ప్రతి ప్రోడక్ట్ ఇక్కడ కొలువై ఉందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ రెడ్డి వెల్లడించారు. హైదరాబాదులో మొదటి షోరూంను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. బంజారాహిల్స్ లో తమ సేవలు అందుబాటులో ఉన్నా వినియోగదారుల అభివృద్ధికి తగిన విధంగా ఈ షో రూమ్ డిజైన్ చేశామన్నారు. రాబోయే రోజుల్లో ఈ షో రూమ్ లను దేశవ్యాప్తంగా విస్తరిస్తామని వెల్లడించారు. విజయవాడ,బెంగుళూరు, ఉత్తర భారత దేశంలో తమ సేవలను ప్రారంభిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రెడీమిక్స్ వ్యాపారంతో ప్రారంభించిన అపర్ణ సంస్థలు అంచలంచలుగా ఎదిగి రెండు వేల కోట్ల రూపాయల టర్నోవర్ చేస్తున్నట్లు స్పష్టం చేశారు.






# కేసీఆర్‌ను అప్రతిష్టపాలు చేసేందుకు కాంగ్రెస్ కుట్ర




## డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి

**అక్షర విజేత, చేవెళ్ల :** కేసీఆర్‌ను అప్రతిష్టపాలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నదని డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐకి అప్పగించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో జాతీయ రహదారిపై బైఠాయించి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. జాతీయ రహదారిపై సీఎం రేవంత్ రెడ్డి ఫెక్సీని దహనం చేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు ప్రయత్నించటంతో పోలీసు సిబ్బంది అడ్డుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు బలవంతంగా ధర్నా విరమింపజేసేలా లాక్కొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ నిరసన కార్యక్రమంలో కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణను సీబీఐకీ అప్పగించడం వెనుక పెద్దకుట్ర నడుస్తుందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి కుట్రలకు బీఆర్ఎస్ పార్టీ భయపడేది లేదన్నారు. రైతులకు యూరియా కొరత లేకుండా చూడడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రైతులందరికి సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలు వస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీని, కేసీఆర్‌ను బద్నాం చేసే ప్రయత్నం చేసే పనిలో పడ్డారని విమర్శించారు. 14 సంవత్సరాలు అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చిన కేసీఆర్‌పై అభాండాలు మోపితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దొళ్ల ప్రభాకర్, సీనియర్ నాయకులు దేశమోళ్ల ఆంజనేయులు, కెప్టెన్ అంజన్ గౌడ్, గోనే కరుణాకర్ రెడ్డి, శేరి రాజు, శివారెడ్డి, కర్నే శివప్రసాద్, వెంకటేశ్వర్ రెడ్డి, వంగ శ్రీధర్ రెడ్డి, కసిరె వెంకటేష్, నాయకులు తోట చంద్రశేఖర్, గోనే మాధవ రెడ్డి, గోనే గోవర్ధన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఆసీఫ్, శంకర్, ఊరడి రాంప్రసాద్, వీరాస్వామి, ఎల్లయ్య, వీరాంజనేయులు, పాండు, బ్యాగరి సుదర్శన్, రఘు, ఉపేందర్, బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

## కవిత మాట్లాడిన తీరు కార్యకర్తలను బాధించింది

## బిఆర్ ఎస్ పార్టీ నాయకులు దాచరం కనకయ్య



**అక్షర విజేత గజ్వేల్:** గత కొద్ది రోజులుగా బిఆర్ఎస్ పార్టీ లోని నాయకులను కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తూ పార్టీకి నష్టం జరుగుతుందని గుర్తించి బీఆర్ఎస్ నుంచి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేస్తూ పార్టీ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని జగదేవపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ దాచరం కనకయ్య అన్నారు. బుధవారం జగదేవపూర్ మండల కేంద్రము లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొంతకాలంగా కవిత పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని అందుకే సస్పెం డ్ చేశారని కనకయ్య తెలిపారు. పార్టీలో ఎంత పెద్ద వారైనా క్రమశిక్షణకు లో బడి పని చేయాల్సిందే అని పేర్కొన్నారు. తప్పు చేస్తే కూతురు అయినా, కొడుకు అయినా సహించేది లేదని గతంలో కేసీఆర్ స్పష్టం చేశారని గుర్తుచేశారు. కన్న కూతురు కంటే కూడా కష్టం లో పార్టీకి అండగా ఉన్న కార్యకర్తల భవిష్యత్తు ముఖ్యమని తీసుకున్న నిర్ణయం వార్శించదగ్గ విషయం. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణం త్యాగానికి సిద్ధపడ్డారు. ఈ రోజు పార్టీ కోసం కన్న బిడ్డను కూడా వదులుకున్న గొప్ప నాయకులు కేసీఆర్ అని కొనియాడారు.

# కీడలు విద్యార్థులలో క్రమశిక్షణను,మానసిక దృఢత్వాన్ని పెంచుతాయి








## క్రీడలు మానసిక విల్లాసానిస్తాయి

## మండల స్థాయి 69వ ఎస్ జిఎఫ్ క్రీడోత్సవాలు

## అంగరంగ వైభవంగా క్రీడలు ప్రారంభం

## ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి

## ఈ.శ్రీనివాస్ రెడ్డి

**అక్షర విజేత గజ్వేల్ :** క్రీడలు మానసిక విల్లాసానిస్తాయి అని మండల విద్యాధికారి ఏ.వెంకట రాములుఅన్నారు. ఎసిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మండల విద్యాధికారి ఏ.వెంకట రాములు అధ్యక్షతన మండల స్థాయి 69వ ఎస్ జిఎఫ్ క్రీడోత్సవాలు ప్రారంభించారు. ఈ క్రీడోత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి ఈ.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా క్రీడలు ప్రారంభించారు. ఆరంభ మ్యాచ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కూక్ మరియు పాములపర్తి మధ్య జరిగిన వాలీబాల్ మ్యాచ్ ను జిల్లా విద్యాధికారి సర్వీసు ఇచ్చి మొదటి రోజు ఆటలను ప్రారంభించారు. మొదటిరోజు అండర్ 14,అండర్ 17 విభాగాలలో కోకో మరియు వాలీబాల్ క్రీడలను తీసుకోవడం జరిగింది. జిల్లా విద్యాశాఖ అధికారి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రారంభ సమావేశంలో మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణను,మానసిక దృఢత్వాన్ని పెంచుతాయని,విద్యార్థులందరూ ప్రతిరోజు ఒక పీరియడ్ ఆటలు ఆడాలని సూచించారు. ఈ క్రీడోత్సవాల ద్వారా క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని ఆరోగ్యకరమైన పోటీ వాతావరణంలో ఈ రెండు రోజులు ఆడాలని విద్యార్థులందరినీ కోరారు. ఈ క్రీడోత్సవాలకు అతిథిగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దామోదర్ పాల్గొన్నారు. ఇట్టి క్రీడోత్సవాలకు బబ్బూరి మల్లేశం గౌడ్ బహుమతుల దాతగా వ్యవహరిస్తున్నారు. రెండు రోజుల క్రీడలకు మొర్సు కరుణాకర్ రెడ్డి క్రీడాకారులందరికి భోజన వసతి కల్పిస్తున్నారు. వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది అని తెలిపారు. మండల స్థాయి క్రీడోత్సవాలకు లయన్స్ క్లబ్ సూర్య రాజ్,అమర్నాథ్,మర్కూక్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు జి.వెంకటేశం,చేబర్తి కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు శంకర్ రెడ్డి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాములపర్తి ప్రధానోపాధ్యాయులు లతీ సైదా,పిఆర్ టీయు మండల అధ్యక్షులు రేబల్లి శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి తుమ్మ కుమార్,టిపిటిఎఫ్ అధ్యక్షులు బాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, యుటిఫ్ ప్రధాన కార్యదర్శి బాల నరసయ్య,యస్టిటియు అధ్యక్షులు ముత్తయ్య,మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు,దాదాపు 250 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని మొదటి రోజు ఆటలను విజయవంతం చేశారు. రెండో రోజు కబడ్డీ క్రీడాంశంగా అండర్ 14,అండర్ 17 విభాగంలో పోటీలు జరుగుతాయని ఎస్జీఎఫ్ మండల స్థాయి కమిటీ సభ్యులు తెలియజేశారు.

# గణేష్ ఉత్సవాల్లో శంభీపూర్ క్రిష్ణ





**అక్షర విజేత, దుండిగల్ :-** వినాయక చవితి ఉత్సవాల ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గండిమైసమ్మ బహదూర్పల్లి, గగిల్లాపూర్ తండా గ్రామాలలో పలు అసోసియేషన్ సభ్యులు వారు ఏర్పాటు చేసిన గణనాథులని దర్శించుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనాలు జరుపుకోవాలని యువతకు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలని వారు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు ఎల్లుగారి సత్యనారాయణ, మహేందర్ యాదవ్, భారత్ కుమార్, శంకర్ నాయక్, సీనియర్ నాయకులు కొర్ర రవీందర్ నాయక్, 27వ వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్, మాజీ వార్డు సభ్యులు బాలకృష్ణ, దుండిగల్ మునిసిపల్ యూత్ ప్రెసిడెంట్ మైసిగారి శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ యాదవ్, మరియు స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యుల, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నవజ్యోతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## మహా అన్నదానం





**అక్షర విజేత వరంగల్ ప్రతినిధి :** వరంగల్ తూర్పు గిరిమాజీపేట రామావారివీధి శ్రీ నవజ్యోతి యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించడం జరిగింది ముందుగా పార్వతిమమాత పుత్రుడు గణనాథునికి విశేషంగ తీరొక్కపూలతో భక్తులు యూత్ సభ్యులు పూజలు ఘనంగా నిర్వహించారు యూత్ సభ్యులు మాట్లాడుతూ ఈగ శ్రీనివాస్ అన్న జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటు ఐదు రకాల వంటకాలతో సుమారు ఐదు వందల పైచిలుకు భక్తులకు ఎటువంటి ఆటంకం లేకుండా మహా అన్నదానం విజయవంతంగా నిర్వహించడం జరిగింది తదనంతరం పిల్లలకు వృద్ధులకు భక్తులకు జెర్సీ చల్ల ప్యాకెట్లు పంచడం జరిగింది దీనికి సహకరించిన అందరికీ కృత్షతలు తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ఈగ రాజు వెంగళ సతీష్ రామకృష్ణ సురేష్ రామ భాస్కర్ ప్రదీప్ మహేష్ కొర్రుపోజు రాము వెంగళ నిరంజన్ గోల్డ్ రాజు రామఅఖిల్ ప్రవీణ్ జయశంకర్ ప్రశాంత్ ప్రభాస్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# చిన్ననాడు చదువు నేర్పిన గురువు జ్ఞాపకార్ధం వృద్ధాఆశ్రమలో బియ్యం, బిస్కెట్స్, పండ్లు పంపిణి...



**అక్షరవిజేత, దేవరకొండ :** దేవరకొండ మహాలక్ష్మి మహిళా వృద్ధుల ఆశ్రమంలో బుధవారం జూలూరు శ్రీనివాస్ తన చిన్ననాటి గురువు కీర్తిశేషులు ఎండి ఖలీలోద్దీన్ రిటైర్డ్ గజిటెడ్ హెడ్మాస్టర్ జ్ఞాపకార్ధం 25 కిలోగల బియ్యం, మాతలకు బిస్కెట్స్, అరటిపండు అందజేసినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఊహ తెలిసినప్పటినుండి నేను 25 సంవత్సరాల వయస్సు వరకు వారి ఇంట్లో వుంది ఒక కొడుకుగా పెరిగినాను, చదువు, సంధ్యలు వారి నుండే నేర్చుకున్నాను, ఈ రోజు నేను ఒక స్థాయిలో వున్నాను అంటే అది ఖాలీలోద్దీన్ సారు పుణ్యమే అని గర్వంగా చెప్పుకోగలను. అయన జ్ఞాపకార్ధం ఈ రోజు ఈ కార్యక్రమం చేయుటలో నాకు సహకరించిన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. అంకం చంద్రమౌళి మాట్లాడుతూ 20 సంవత్సరాలనాటి గురువును గుర్తుంచుకొని అయన గుర్తుగా ఈ సహాయం చేయడం చాలా సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు అలంపల్లి శ్రీనివాసులు, బలరాములు, బొల్లెద్దు లక్ష్మయ్య, మౌలానా, అధ్యక్షురాలు సంధ్యారెడ్డి, జయలక్ష్మి, యాదమ్మ, కళావతి, కేర్ టేకర్ జానకి, మాతలు పాలుగోన్నారు.

# సాయి మందిరంలో ధీపారాధన మహోత్సవం



**అక్షర విజేత, చొప్పదండి :** చొప్పదండి పట్టణంలోని సాయిబాబా మందిరంలో విఘ్నేశ్వరుడి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 51 రకాల నైవేద్యాలు,ధీపారాధన కార్యక్రమాన్ని ఆలయ కమిటి ఘనంగా నిర్వహించారు. ధీపారాధన కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి, దండె లింగన్న జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. మహిళా సేవా సమితి సభ్యులు విఘ్నేశ్వరా స్వామి కి 51 రకాల నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి,అరుణ దంపతులు, దండె లింగన్న, దూస రాము, పిట్టల లచ్చన్న, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, దూస లక్ష్మినర్సయ్య, కటకం మల్లిఖార్జున్ బ్రాహ్మణపెల్లి నాగరాజు, కొత్తపెల్లి శ్రీనివాస్, సేవా సమితి సభ్యులు దండె లావణ్య, జమున,దూస లావణ్య,పిట్టల పద్మావతి, కటకం రమాదేవి, మంద విజయలక్ష్మి, స్వతంత్రభారతి, బ్రాహ్మణపెల్లి లత, కొత్తపెల్లి మంజుల, దూస శారధ,అరుణ,వెంగళ భారతి తదితరులు పాల్గొన్నారు.

# మాతృదేవోభవ కానుక







**అక్షర విజేత మాసాయిపేట :** ఈరోజు మాసాయిపేట మండల కేంద్రంలో మాతృదేవోభవ కానుక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ మాతృదేవోభవ కానుక నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సొంత నిధులతో గర్భిణీ మహిళలకు ప్రోటీన్ మరియు ఐరన్ టానిక్ ఉచిత కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ఆవుల రాజి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ నాగిరెడ్డి, జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, వెల్దుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, పిఎసిఎస్ సొసైటీ డైరెక్టర్ నర్సింలుఎక్స్,మాసాయిపేట మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నాగరాజు, మాసాయిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుండారం శీను, ఎల్లప్ప,శంకర్,వెంకటి,ఐసిడిఎస్ సూపర్వైజర్ అంగన్వాడి కార్యకర్తలు గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# సామూహిక నిమజ్జనోత్సవాన్ని విజయవంతం చేద్దాం

## చొప్పదండి హిందూ ఉత్సవ సమితి



**అక్షర విజేత చొప్పదండి :** ప్రతి సంవత్సరం హిందూ ఉత్సవ సమితి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకునే సామూహిక నిమజ్జనోత్సవాల్లో చొప్పదండి పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని హిందూ ఉత్సవ సమితి నాయకులు పిలుపునిచ్చారు. ఈ సంధర్భంగా చొప్పదండి పట్టణంలోని మార్కండేయ దేవాలయం నందు సామూహిక గణేష్ నిమజ్జనోత్సవ కరపత్రాన్ని విడుదల చేసిన అనంతరం వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు పూర్తి చేసుకున్న తర్వాత రోజునే శుక్రవారం గణేష్ నిమజ్జనం చేయాలని ఉత్సవ సమితి నిర్ణయించిందని, ఈ మేరకు హిందూ సమైక్యతను చాటి చెప్పేందుకు ఏర్పాటు చేయబడ్డ వినాయక నిమజ్జనోత్సవాల్లో భాగంగా 5వ తేది శుక్రవారం రోజున మధ్యాహ్నం 2 గంటల నుండి స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, ఈ ఉత్సవంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ఎన్నం మునీందర్ నాయకులు కటుకం మల్లిఖార్జున్, మోలుమూరి రమేష్, దండె లింగన్న, దూస రాము, పొన్నాల తిరుపతి, బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేష్, చిల్ల శ్రావణ్, దండే సత్యానందం, గుర్రం ఆనంద రెడ్డి, దండే మహేష్, గుండేటి శివ శంకర్, చెట్టిపెల్లి కిషన్, ఉడుత శంకరయ్య, సిరిపురం శ్రీనివాస్, భోగ హరికిషన్, సిరిపురం లింగమూర్తి, ఆంజనేయులు, అనుమండ్ల లక్ష్మీరాజం, రాజు బద్దం శశి, స్వర్గం శ్రీనివాస్, జాగిరి రాజేందర్, ఎలిగేటి నాగరాజు, సంతోష్ గుప్తా, గుండ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని ప్రత్యేక పూజలు



**అక్షర విజేత, చేవెళ్ల. :** చేవెళ్ల మున్సిపాలిటీలోగల డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి జనరల్ హాస్పిటల్ లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవా ఘనగా జరిపారు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆసుపత్రి చైర్మన్, తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి. వైద్య విద్యార్థులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈసందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సరస్వతీ పుత్రుడు విగ్నేశ్వరుని కృపా, స్ఫూర్తితో వృత్తి నైపుణ్యాన్ని సాధించాలని మహేందర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. వైద్య కళాశాల డీన్ సత్యనారాయణ, సూపరన్ టెండెంట్ రామకృష్ణారెడ్డి, వైద్యాధికారులు సాయి తేజ హనుమంతరావు, నిఖిల్ గౌరీ, శ్రీకాంత్, స్థానిక నాయకులు మాణిక్ రెడ్డి, విద్యార్థులు అబ్నర్, రాకేష్, అరుణ్ వందిత తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం లో నెరవేరిన సొంత ఇంటి కల



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవరం కందుకూరు మండల్ పులిమామిడి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఇంద్రమ్మ ఇల్లు కార్యక్రమంలో పులిమామిడి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని స్లాబ్ ఏపిచ్చుకుంటున్న లబ్ధిదారులు వత్తుల యాదమ్మ నారాయణ, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ రాజు గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి,పాపగల జంగయ్య,స్వర్ణఖడ్గం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు అదృశ్యం



**అక్షరవిజేత,టేక్మాల్ :** వ్యక్తి అదృష్టమైన సంఘటన టేక్మాల్ మండల పరిధిలోని అచ్చనపల్లిలో చోటు చేసుకుంది ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం మద్దే సురేష్ (26) వృత్తి 108 అంబులెన్స్ అల్లాదుర్గ్ సర్కిల్లో పనిచేసేవాడు మూడు సంవత్సరాల క్రితం సునీతతో వివాహం జరిగింది వీరికి ఒక బాబు కలడు గత వారం రోజుల కిందట డ్యూటీ కి వెళ్లి 02.09.2025 నాడు ఇంటికి రావడంతో భార్య సునీత వారం రోజులుగా ఇంటికి రాలేవు ఎక్కడికి వెళ్లావు అని అడగగా గొడవ పడి ఇంట్లో నుండి బయటకు వెళ్లిపోయాడు రాత్రి అయినా ఇంటికి తిరిగి రాకపోయేసరికి భర్త సురేష్ ఫోన్ కి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ రావడంతో నా కుటుంబ సభ్యులకు తెలియజేశాను అందరం కలిసి చుట్టు ప్రక్కల వెతికిన ఆచూకీ లభించలేదు బంధువుల దగ్గర,స్నేహితుల దగ్గర అడిగిన ఆచూకీ లభించలేదు సురేష్ ఇంటి నుండి వెళ్లినప్పుడు గోల్డ్ కలర్ టీ షర్ట్ బ్లూ కలర్ పాయింట్ ధరించి ఉన్నాడు ఎత్తు 5.5 ఉన్నట్లు తెలిపారు. భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ తెలిపారు.

# వరద ప్రాంతాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే అరుణతార



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలంలోని వరద ప్రాంతాలను మాజీ ఎమ్మెల్యే అరణతార పరిశీలించారు. సిర్పూర్, లింబూర్ హిప్పర్గా మొదలగు గ్రామాలలో నష్టపోయిన పంట వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నష్టపోయిన పంటలకు ప్రభుత్వ వెంతనే నష్టపరిహారం అందించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుకారం, కృష్ణ పటేల్, అరుణ్, గజు పటేల్, మల్లికార్జున్ దేశాయ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్ జిఆర్ సూర్య రాజ్ చేతుల మీదుగా 20కంప్యూటర్లతో ల్యాబ్ ఏర్పాటు

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్,స్పోర్ట్స్ యూనిఫార్మ్స్,సైకిల్స్ పంపిణీ






అక్షర విజేత గజ్వేల్ : సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజు పాఠశాల స్ఫూర్తి ప్రదాత లయన్ జిఆర్ సూర్య రాజ్ చేతుల మీదుగా 10లక్షల విలువైన 20 కంప్యూటర్లతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్,స్పోర్ట్స్ యూనిఫార్మ్స్,షూస్ కొంతమంది విద్యార్థులకు సైకిల్స్ జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి చేతులమీదుగా జిఆర్ సూర్య రాజ్ మరియు వారి సతీమణి జిఆర్ సుజాత చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లయన్స్ ఇంటర్నేషనల్ 320డి గవర్నర్ ఏ.అమర్నాథ్ రావు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి వెంకటేశం అధ్యక్షత వహించారు. మండల విద్యాధికారి ఏ.వెంకట రాములు,పాములపర్తి పాఠశాల లతీ సైదా,చేబర్తీ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు వందన, రమేష్, పద్మా రెడ్డి, నాగేశ్వరరావు, పిఆర్టియు మండల అధ్యక్షులు శ్రీనివాసరావు,పిఆర్టియు సీనియర్ ఉపాధ్యాయులు రమణ రావు, గణేష్, సిద్దయ్య, కృష్ణ, మాధవి, బుచ్చయ్య, కవిత, పి. కవిత,పిఈటి స్వామి,మునీర్,కంప్యూటర్ ఆపరేటర్ శ్రీలత,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేష్ మండపం వద్ద ఘనంగా కుంకుమార్చన పూజలు




అక్షరవిజేత,పాపన్నపేట : మండల కేంద్రమైన పాపన్నపేట గణేష్ ఉత్సవ మండపం వద్ద బుధవారం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలు కుంకుమార్చన విశేష పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు పూజారి దిగంబర్ శర్మ ఆధ్వర్యంలో కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పత్తి మంజుల, గజవాడ రమాదేవి రాజేశ్వర్, సీ%శీ%గారపు లక్ష్మీ, మదిరే సుజాత,మదిరే స్వాతి, బెజుగం ప్రియాంక,రమ్య, ప్రమిలా, భాగ్యమ్మ తదితర మహిళలు పాల్గొన్నారు.

# నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గణేష్ నిమజ్జనం సందర్భంగా డీజేలు నిషేధం




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : గణేష్ ఉత్సవాల సందర్భంగా సరైన అనుమతులు లేకుండా డీ.జేలు ఉపయోగించిన, మద్యం సేవించడం వంటి చట్ట విరుద్ధ చర్యలు ఎవరు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలిపారు. నిబంధనలను పాటించని డిజె యజమానులపై ఇప్పటికే రెండు కేసులలో రెండు బాక్సులు, ఒక ఊఫర్ సిజ్, 3 లక్షల బైండోవర్ పూచికత్తు నగదు జాప్తు చేసినట్లు పోలీస్ కమిషనర్ వెల్లడించారు. చట్టాన్ని ఎవరు అతిక్రమించిన ఉపేక్షించే ప్రసక్తి లేదని సిపి తెలిపారు. నవీపేట్ మండలం నిజాంపూర్ గ్రామంలో నిన్న మధ్య రాత్రి రెండు డీజే సిస్టంలు పరిమితికి మించి సౌండ్ పెట్టి, ప్రజలకు ఇబ్బంది చేయగా, డీజేలను సీజ్ చేసి డీజే యజమానులు ధారావత్ రమేష్ (మట్టాయఫారం), పుల్ల అరవింద్ ( షాపూర్ నందిపేట్) ల పైన రెండు కేసులు నమోదు చేసి, ధారావత్ రమేష్ ను ఇంతకు ముందే తహసీల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయగా, అట్టి నిబంధనలు అతిక్రమించినందుకు గాను బుధవారం నవీపేట్ తహసీల్దార్ వద్ద హాజరు పరచి, బైండ్ ఓవర్ చేసిన పూచీకత్తు నగదు 3లక్షల జప్తు కు ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని పోలీసులకు సహకరించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు.

# విద్యార్థులు పాఠశాలలోనే భోజనం చేయాలి..క్యారేజీలు తెచ్చుకోవద్దు.. విజయ చంద్ర



అక్షర విజేత ఎర్రుపాలెం:విద్యార్థులు ఇంటి నుంచి క్యారేజీలు తెచ్చుకోకుండా పాఠశాలలో ఏర్పాటుచేసిన భోజనాన్ని మాత్రమే భుజించాలని ప్రత్యేక అధికారి విజయచంద్ర విద్యార్థులకు సూచించారు. బుధవారం స్థానిక ఎర్రుపాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను సందర్శించడానికి వచ్చిన ప్రత్యేక అధికారి విజయ చంద్ర మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.భోజనం రుచికరంగా తయారు చేయటం వలన విద్యార్థులు వృద్ధంగా పడేయకుండా ఇష్టంగా తింటారని నాణ్యత ప్రమాణాలను పాటించాలని మధ్యాహ్నం భోజన కార్మికులకు తగు సూచనలు సలహాలు చేశారు. అనంతరం పాఠశాలలోని దస్త్రాలను పరిశీలించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిఎం నాగరాజుతో మాట్లాడుతూ విద్యార్థుల పాఠశాలలోనే భోజనం చేసే విధంగా కౌన్సిలింగ్ ఇచ్చి ఆయా విద్యార్థుల తల్లిదండ్రులకు ఇంటి నుండి క్యారేజీలు కట్టి పాఠశాలకు పంపించవద్దని వారికి వివరించాలన్నారు. వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ విద్య బోధన్ మెరుగుపరిచే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం మండల విద్యా అధికారి బి మురళీమోహన్రావు ఆయన కలిసి విద్యార్థులతో సహబంతి భోజనం చేశారు.

# గ్రామ పంచాయితీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి

## జీవో నెంబర్ 51ని సవరించాలి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి

## పాత కేటగిరీలన్నిటిని కొనసాగించాలని

## గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ రాధాకృష్ణ



అక్షర విజేత మునగాల:- మునగాల :- గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలని వేతనాలకు బడ్జెట్ కేటాయించాలని గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ కు పలు డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రాధాకృష్ణ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికులకు రాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కనీస వేతనం అమలు చేస్తామని, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని అనేక హామీలను తమ ఎన్నికల మేనిఫెస్టో లో హామీ ఇచ్చిందని అన్నారు. 2025 జనవరిలో కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా నేరుగా ప్రభుత్వమే కార్మికులకు అకౌంట్లో వేతనాలు వేస్తామని చెప్పడం జరిగింది అది ఇప్పటికీ సరిగా అమలుకు నోచుకోలేదన్నారు. పంచాయతీ సిబ్బందిని కూడా రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని కారోబార్ బిల్ కలెక్టర్ ను సహాయ కార్యదర్శులుగా నియమించాలని అర్హులైన సిబ్బందికి ప్రమోషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చల కూర స్వరాజ్యం, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ బండారు గురవమ్మ, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎల్ నాగార్జున, మామిడి వెంకన్న, కమిటీ సభ్యులు వి వెంకటేశ్వర్లు, పి నరసయ్య, ఎస్ రఘు, ఎం ముత్తయ్య, సాగర్, ఎస్ నాగరాజు, ఎం మరియమ్మ, విమల, కుమారి, డి రవి, తదితరులు పాల్గొన్నారుకార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ కు పలు డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రాధాకృష్ణ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికులకు రాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కనీస వేతనం అమలు చేస్తామని, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని అనేక హామీలను తమ ఎన్నికల మేనిఫెస్టో లో హామీ ఇచ్చిందని అన్నారు. 2025 జనవరిలో కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా నేరుగా ప్రభుత్వమే కార్మికులకు అకౌంట్లో వేతనాలు వేస్తామని చెప్పడం జరిగింది అది ఇప్పటికీ సరిగా అమలుకు నోచుకోలేదన్నారు. పంచాయతీ సిబ్బందిని కూడా రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని కారోబార్ బిల్ కలెక్టర్ ను సహాయ కార్యదర్శులుగా నియమించాలని అర్హులైన సిబ్బందికి ప్రమోషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చల కూర స్వరాజ్యం, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ బండారు గురవమ్మ, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎల్ నాగార్జున, మామిడి వెంకన్న, కమిటీ సభ్యులు వి వెంకటేశ్వర్లు, పి నరసయ్య, ఎస్ రఘు, ఎం ముత్తయ్య, సాగర్, ఎస్ నాగరాజు, ఎం మరియమ్మ, విమల, కుమారి, డి రవి, తదితరులు పాల్గొన్నారు

# గణేష్ మహారాజ్ దైవ దర్శనం





అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:- రెబ్బెన గ్రామపంచాయితీ రెబ్బెన గణేష్ మహారాజ్ మరియు సింగల్ గూడ గణేష్ మహారాజ్ లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించటం జరగింది ఆర్టీఏ మెంబర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లావుడ్య రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గం దేవాజీ టౌన్ అధ్యక్షులు వనమాల మురళీ మండల మైనార్టీ మండల అధ్యక్షుడు ఇమ్రోజ్ అలి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోడెం చిరంజీవి గౌడ్,అజ్మెర అశోక్,మోడెం రాజేంద్ర ప్రసాద్ గౌడ్ గుడి డైరెక్టర్ దుర్గం అన్నాజీ అదే హన్మంతు శంకరన్న యువ నేత సొనలే సంతోష్ బాబు అజ్మెర చందు నాయక్ లావుడ్య కిషన్ నాయక్ అజ్మెర గణపతి మోహన్ ఆర్ శ్రీనివాస్ కల్వేశ్ గ్రామ పెద్దలు యువత దైవ దర్శనం చేసుకొన్నారు

# నూతన యుగంలో భారత జపాన్ వ్యూహాత్మక భాగస్వామ్యం

(సి.హెచ్.ప్రతాప్)

అక్షర విజేత : ప్రపంచ వ్యూహాత్మక పరిస్థితులు వేగంగా మారుతున్న ఈ రోజుల్లో, భారతదేశం%-%జపాన్ సంబంధాలు ఒక కీలక మలుపు దశలోకి ప్రవేశించాయి. ఆగస్టు 29న ప్రధాని నరేంద్ర మోడీ, జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా భేటీ అయిన సందర్భం దీనికి నిదర్శనం. ఇరువురు నాయకుల సందేశం స్పష్టంగా వినిపించింది న్యూ ఢిల్లీ మరియు టోక్యో కేవలం దృక్పథంలోనే కాదు, వ్యూహంలోనూ ఒకే దారిలో నడుస్తున్నాయి. ఇండో పసిఫిక్ భవిష్యత్తుకు, అంతర్జాతీయ స్థిరత్వానికి ఈ భాగస్వామ్యం తప్పనిసరి. వేర్వేరు చరిత్రలు, రాజకీయ సంస్కృతులు కలిగిన దేశాలు ఇంత స్థాయిలో సమాన దిశలో కదలడం విశేషం. ఇది నేటి అస్తవ్యస్తమైన అంతర్జాతీయ వాతావరణంలో సముద్ర భద్రత, ఆర్థిక స్థైర్యం, వాణిజ్య మార్గాల భద్రత వంటి అంశాలపై ఉమ్మడి ఆందోళనల ప్రతిబింబం. అదే సమయంలో ప్రజల శ్రేయస్సు, ప్రపంచ శాంతి కోసం కొత్త ప్రాంతీయ క్రమాన్ని నిర్మించాలనే పంచుకున్న దృఢ సంకల్పం ఇరువురిలో కనిపించింది. రక్షణ రంగం: 2008లో జారీ చేసిన "సంయుక్త భద్రతా ప్రకటన"ను ఆధునిక అవసరాలకు అనుగుణంగా పునరుద్ధరించారు. భారతజపాన్ వైమానిక విన్యాసాలు, త్రైపాక్షిక నౌకా విన్యాసాలు, మిలాన్ బహుపాక్షిక సముద్ర విన్యాసాలలో జపాన్ పాల్గొనడం ఇవన్నీ ఇరుదేశాల మధ్య భద్రతా సహకారం ఎంత పటిష్ఠమైందో సూచిస్తున్నాయి. ఇకపై రక్షణ సాంకేతికతలోనూ ప్రత్యక్ష సహకారం కార్యరూపం దాల్చుతోంది. ఆర్థిక రంగం: ద్వైపాక్షిక సంబంధాలు విస్తృతంగా, వ్యూహాత్మకంగా పటిష్ఠం అవుతున్నాయి. వచ్చే దశాబ్దానికి రూపొందించిన సంయుక్త దృశ్యపథంలో వాణిజ్యం, పెట్టుబడులు మాత్రమే కాకుండా అత్యవసర ఖనిజాలు, స్వచ్ఛ శక్తి, డిజిటల్ పరివర్తన, అంతరిక్షం వంటి భవిష్యత్ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించారు. జపాన్ వద్ద ఉన్న ఆధునిక సాంకేతికత, పెట్టుబడి శక్తి భారతదేశం వద్ద ఉన్న విస్తారమైన మార్కెట్, యువ మానవ వనరులు ఇవి సహజంగానే ఒకదానిని మరొకటి పూర్తి చేస్తాయి. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన కొత్త సుంకాల వల్ల ప్రపంచ వాణిజ్యంలో అనిశ్చితి పెరుగుతోంది. ఈ పరిస్థితుల్లో భారత జపాన్ బంధం బలపడటం అత్యవసరం. అమెరికా రక్షణాత్మక విధానాల ప్రభావం ప్రపంచ వాణిజ్య వ్యవస్థపై పడుతున్న వేళ, ఉమ్మడి పెట్టుబడులు, సాంకేతిక సహకారం, వాణిజ్య విస్తరణ ద్వారానే ఈ రెండు దేశాలు తమ ఆర్థిక భద్రతను కాపాడుకోగలవు. ఇదే ఇండో పసిఫిక్ ప్రాంతంలో స్థిరత్వానికి మూలస్తంభంగా నిలుస్తుంది. ప్రజల అనుబంధం: సాధారణంగా విస్మరించబడే ఈ అంశమే దీర్ఘకాల సంబంధాల బలం. వచ్చే ఐదేళ్లలో ఐదు లక్షల మంది భారతీయులు జపాన్‌లో అవకాశాలు పొందేలా "మానవ వనరుల మార్పిడి కార్యక్రమం" రూపొందించబడింది. వృద్ధాప్య జనాభా పెరుగుతున్న జపాన్‌కి, యువశక్తి పెరుగుతున్న భారతదేశానికి ఇది పరస్పర లాభదాయకం. ఇది కేవలం ఆర్థికమే కాదు, సామాజిక బంధాన్ని బలపరచి, వ్యూహాత్మక భాగస్వామ్యానికి స్థిరత్వాన్ని ఇస్తుంది. ఈ పరిణామాలన్నింటిని సమగ్రంగా చూస్తే, భారత%-%జపాన్ సంబంధాలు కేవలం ద్వైపాక్షిక స్థాయిలోనే కాకుండా, ఆసియా ఖండంలో శాంతి, శ్రేయస్సు, స్వేచ్ఛ, స్థిరత్వాన్ని నిర్ణయించే ప్రధాన శక్తిగా ఎదుగుతున్నాయి. ప్రజాస్వామ్య విలువలను కాపాడే ఈ రెండు దేశాలు కలిసి ముందడుగు వేస్తున్న వేళ, ఇది నిజంగా ఒక చారిత్రాత్మక మలుపు అని చెప్పక తప్పదు.

# నాగవీధిలోని గణపతి మండపం లో కుంకుమార్చన,మహా అన్న ప్రసాదం









అక్షర విజేత,గణపురం: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాగవీధిలోని గణపతి విగ్రహ దాత పసునూటి వెంకన్న లక్ష్మి కుమారుడు పసునూటి శ్రీకాంత్ అనూష దంపతులు స్వామివారిని నాగయూత్ వారికి అందించడం జరిగింది.నాగ యూత్ ఆధ్వర్యంలో నాగవీధిలో కొలువుదీరిన గణపతి వద్ద మధ్యాహ్న సమయంలో అన్నదాన కార్యక్రమాన్ని దాతలు పోశాల పద్మ సాంబయ్య దంపతులు నిర్వహించారు. సాయంకాల పూజా సమయంలో విశిష్ట పూజా కార్యక్రమాలు అర్చకులు ముసునూరి నరేష్ మహిళలచే కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా జరుపబడినది. ఈ కుంకుమార్చన కార్యక్రమం నాగవీధిలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని గణపతికి పూజా కార్యక్రమాలు చేశారు.

# వేతనాలు లేక విలవిల్లాడుతున్న పంచాయతీ కార్మికులు

## కార్మికుల చేత వెట్టి చాకిరి చేయిస్తున్న ప్రభుత్వం

## పంచాయతీ కార్మికులు వేతనాలను వెంటనే విడుదల చేయాలి సిఐటియు డిమాండ్

అక్షర విజేత ఎర్రుపాలెం: పంచాయితీ పారిశుద్ధ కార్మికుల వేతనాలను చెల్లించకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని సి ఐ టి యు కార్మిక సంఘం నాయకులు మద్దాల ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన స్థానిక ప్రజా పరిషత్తు కార్యాలయం ఎదుట కొంతసేపు కార్మికులు నిరసన తెలి సిఐటియు ఆధ్వర్యంలో సూపర్నెంట్ కు గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి వేతనాలను వెంటనే విడుదల చేయాలని పలు డిమాండ్లతో వినతిపత్రం అందించారు. అనంతరం ప్రభాకర్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన మల్టీపర్పస్ విధానం వలన కార్మికుల హక్కులకు భంగం వాటిల్లుతుందన్నారు. గత రెండు నెలల నుంచి కార్మికులకు వేతనాలు రాక కుటుంబ పోషణకు అప్పులు చేసి జీవనం కొనసాగించాల్సిన దుస్థితి ఏర్పడినందున వారి దీనస్థితిని దృష్టిలో పెట్టుకొని వెంటనే వేతనాలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీలకు పాలకవర్గం లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందరూ ఐకమత్యంతో కలిసి పోరాటాలతో సమస్యలను,డిమాండ్లను సాధించుకోవచ్చని ఆ దిశగా



కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు గంతాల నాగేశ్వరావు, కలపాల రవి, పెద్దమల్ల శ్రీనివాసరావు, దూదిగం శ్రీనివాసరావు,గోపాల్ రావు,బొక్క నాగేశ్వరావు,బాజీ, లాలు, అనిల్,జమలయ్య తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కోదండ సీతారామాలయంలో కుంకుమ పూజ,అన్నదాన కార్యక్రమం









**అక్షర విజేత ఖమ్మం టౌన్:-** ఖమ్మం నగరం 23 , 24 డివిజన్ పరిధిలో గల శాంతినగర్ ఏరియా నందు ఉన్నటువంటి శ్రీ కోదండ సీతారామాలయం లో జరుగుచున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం కుంకుమ పూజ, అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమం లో మహిళలు అధిక సంఖ్య లో పాల్గొని పూజలు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, వన్ టౌన్ సిఐ తాటిపాముల కరుణాకర్ ' రైల్వే సీఐ సురేష్ గౌడ్, 26వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు కోనేటి నారాయణ విచ్చేసి గణపతి కి పూజలు చేసి స్వామి వారి దీవెనలు అందుకున్నారు . ఈ కార్యక్రమం లో 23 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జి వి ఎల్ . నరసింహారావు , దొడ్డా రామారావు , తిరుమలశెట్టి జయ ప్రకాష్ , దాసరి శివ , 24 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగిశెట్టి శ్రీనివాస్ , శ్రీగాధ శ్రీనివాస్ , ఉత్సవ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు , గడీల నరేష్ , దొడ్డా సురేష్ , రమణ , కుమార్ , శంకర్ , నందు తదితరులు పాల్గొన్నారు . జై గణేష్ మహరాజ్ కి జై.

# దమ్మ్ముంటే కేంద్రం ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురా ఎంపి అర్వింద్



### కొండూరు, పెద్ద వాల్గొట్, గాడ్కోల్, వాడి వరద భాధితులను పరామర్శించిన రూరల్ ఎమ్మెల్యే







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఎంపి అర్వింద్ దమ్ముంటే కేంద్రం ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సూచించారు. కొండూరు, పెద్ద వాల్గొట్, గాడ్కోల్, వాడి వరద భాధితులను రూరల్ ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 28 న భారీ వర్షాలు పడడంతో ధర్పల్లి మండలం లోని వాడి గ్రామానికి పెద్ద ఎత్తున వరద వచ్చి చాలా అస్తి నష్టం జరిగిందని, అయితే దొంగలు పడ్డక కుక్కలు మొరిగినట్లు అంత అయిపోనంక వాడి గ్రామానికి వెళ్లి ఎంపి అర్వింద్ వెళ్లి, రాష్ట్ర ప్రభుత్వం పైన బురద చల్లడం మంచిది కాదని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. వరద నష్టం పైన పంట, కరెంట్, ఇరిగేషన్,రోడ్డు ఎంత నష్టం జరిగిందో అంచనా వేసి కేంద్రానికి పంపుతమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. అపుడు నీకు దమ్ము వుంటే కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి నష్ట పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. నిజామాబాదు నియోజకవర్గం సిరికొండ,ధర్పల్లి మండలంలోని పెద్ద వాల్గొట్, చిన్న వాల్గొట్, కొండూరు, గాడ్కోల్, పాకాల,తుంపల్లి, వాడి, నడిమి తండా వరద భాదితులను నిజామాబాద్ రూరల్ డాక్టర్ భూపతి రెడ్డి పరామర్శించారు. వరద భాదితులను అందరిని ఆడుకుంటున్నామని, వారికి నిత్యావసర వస్తువులు బియ్యం, పప్పులు, బట్టలు ఇస్తున్నామని అన్నారు. ఇండ్లు కూలిపోయినవారి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు. వరద భాదితులను అన్ని విధాలుగా ఆదుకోంటామని అన్నారు.ఇప్పటికి అన్ని శాఖల అధికారులు ప్రాథమికంగా వరద నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వనికి పంపించారాని అన్నారు.నష్టం పరిహారం రాగానే భాధితులకీ ఇస్తామని అన్నారు. గ్రామాల్లోని వరద భాదితులను ప్రతి ఒక్కరిని మాట్లాడిస్తు, వారికి ధైర్యం చెప్పారు, అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట పీసీసీ డెలికెట్ శేఖర్ గౌడ్, డీసీసీ డెలికెట్ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, రవి, బాలరాజ్, మాజీ ఎంపీటీసీ ఎర్రన్న, నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్,సీనియర్ నాయకులు రాజారెడ్డి, సాయిలు, రాము,ప్రవీణ్ రెడ్డి, వివిధ గ్రామం శాఖ అధ్యక్షులు నర్సారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కిషోర్, శ్రీధర్, కాంగ్రెస్ కార్యకర్తలు, వివిధశాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు వితంతువులు వికలాంగుల సమావేశం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు





**అక్షర విజేత మహేశ్వరం :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం గంగారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, ఆధ్వర్యంలో వృద్ధులు వితంతువులు వికలాంగుల సమావేశం నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ, మాట్లాడుతూ సెప్టెంబర్ 8 తేదీ కందుకూరు మండలానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుంది వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 పెంచాలని డిమాండ్ వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళల. గీత కార్మికులు .బీడీ కార్మికులు. చేనేత పెన్షన్లన్నీ 2000 రూపాయల నుండి 4000 రూపాయలు పెంచాలని డిమాండ్ మహేశ్వర నియోజకవర్గ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుంచి వికలాంగులను వృద్ధులను వితంతులను అందర్నీ పెద్ద ఎత్తున తరలించి విధవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ శాఖ అధ్యక్షులు రాయికుంట గణేష్ మాదిగ ఉపాధ్యక్షులు ఆదిరాల భారత్ మాదిగ యాదమ్మ, వెంకటమ్మ, నరసమ్మ, సుశీల, పద్మ, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల బాలురు-1 నిజామాబాద్, నాగారం నందు మైనారిటీలో మిగిలిన సీట్లు 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు, నాన్ మైనారిటీ మిగిలిన సీట్ల భర్తీ కోసం 5వ తరగతిలో ఎస్టీ -1, ఓసి-1, ఎస్సీ -1, 6వ తరగతిలో బిసి-1, ఓసి -1, 8వ తరగతిలో భిసి-1, ఎస్సీ -1 సీట్ల కొరకు పై తరగతులకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న నాన్ మైనారిటీ విద్యార్థులను లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ గౌడ్ తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్లు 7731931364, 8688814885 సంప్రదించాలని ఆయన కోరారు.

# మణికొండ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన

### మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు

### వైద్య శిబిరంలో సహకరించిన విద్యార్థులను సన్మానించిన

### ప్రధానోపాధ్యాయుడు నిరంజన్, సహచర అధ్యాపకులు





**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపల్ పరిధిలో వి ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు సేవా సంస్థ మణికొండ ఆధ్వర్యంలో మర్రిచెట్టు కూడలి వద్ద మున్సిపల్ కమ్యూనిటీ హాలు నందు మెడ్కేర్ డయాగ్నొస్టిక్ ఓయు కాలనీ వారి సహకారంతో ఆదివారం రోజున మేఘా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నిర్వహించడంలో సహకారాన్ని అందించిన మణికొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఏం వివేక్, బి. మహేశ్, సాయితేజ, శివ శంకర్, బీకేశ్ లకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిరంజన్, సహచర అధ్యాపకులు, తోటి విద్యార్థుల సమక్షములో ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగిందని మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహచర ట్రస్టీలు తబ్రేజ్ హుస్సేన్, దిలీప్ కక్కడ్, మోహన్ కుమార్ తది తరులు పాల్గొన్నారు.

# పోచమ్మ ఆలయం గణేష్ మండపం వద్ద ఆంధ్రప్రభ జర్నలిస్ట్ నవాత్ బాలకిషన్ అన్నప్రసాద వితరణ





**అక్షరవిజేత,పాపన్నపేట :** మండల కేంద్రమైన పాపన్నపేటలోని స్నేహ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోచమ్మ గుడి గణేష్ ఉత్సవ మండపం వద్ద పాపన్నపేట మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ నవాత్ బాలకిషన్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం వినాయక మండపంలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి కాలనీ వాసులతో కలిసి అన్నప్రసాదం వితరణ చేశారు.అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించగా భక్తులు భారీ సంఖ్యలో ప్రసాదాన్ని స్వీకరించారు. స్నేహ యూత్ సభ్యులు బాలకిషన్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్నేహ యూత్ అధ్యక్షులు బి.హనుమంతు, ఉపాధ్యక్షులు బేస్త శ్రీశైలం,కార్యదర్శి ఆర్.గంగాధర్,సలహాదారు ఆర్.శేఖర్,సభ్యులు శాంత పురం కిరణ్,బేస్త ప్రసాద్,రాజేష్,భూపతి రమేష్,కుమ్మరి సాయిలు, ఉపేందర్,విశాల్ తదితరులు ఉన్నారు.

# పేదల కలలకు గృహాల శుభారంభం

### బెండలపాడు గిరిజన గ్రామంలో చారిత్రక ఘట్టం.

### పల్లె వీధుల్లో పండుగ వాతావరణం.

### గృహలక్ష్ముల కన్నీళ్లలో ఆనంద ప్రతిబింబం.








**అక్షర విజేత చంద్రుగొండ :-** బెండలపాడు గిరిజన గ్రామం బుధవారం చారిత్రక ఘట్టానికి వేదికైంది. పల్లె వీధుల్లో మంగళవాయుల స్వరాలు మార్మోగాయి. గృహలక్ష్ముల కన్నీళ్లలో చిరునవ్వులు మెరిశాయి. పిల్లల చేతుల్లో పూలదండలు ఊగిపోతూ, గడచిన దశాబ్దాలుగా ఎదురుచూసిన కలలు నేడు సాకారం అయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తలుపులు తెరిచి పేదల గృహప్రవేశం చేయించడంతో బెండలపాడు పల్లె అంతా పండుగ వాతావరణంలో తేలిపోయింది. ఒక గుడిసె నుంచి గౌరవ గడప దాకా సాగిన ఈ ప్రయాణం పేదవాడి ఆత్మగౌరవానికి కొత్త రూపం ఇచ్చింది. "పేదల ఆనందమే నిజమైన గెలుపు" పొంగులేటి ఈ గృహప్రవేశాల వేడుకను పర్యవేక్షించిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ "ఇది కేవలం గృహప్రవేశం కాదు. ఇది పేదవాడి గెలుపు. కులం, మతం, రాజకీయాలు అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు. ఇదే ఇందిరమ్మ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం" అని అన్నారు. "గత బీఆర్ఎస్ ప్రభుత్వం గృహనిర్మాణ శాఖను నిర్వీర్యం చేసి పేదల కలలకు దెబ్బతీసింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక మళ్లీ ఆ శాఖను బలోపేతం చేసి లక్షలాది పేదలకు సొంతింటి కలను నిజం చేస్తున్నాం" అని తెలిపారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన మాటకు ఈ ఇళ్లే సాక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. "ఒక పేదవాడికి ఆత్మగౌరవం, భరోసా, భద్రత ఇవ్వడమే మా ధ్యేయం. పది సంవత్సరాలు పాలించిన వారు ఇళ్లు ఇవ్వలేకపోయారు. కానీ మనం ఇచ్చిన మాట నిలబెట్టి ఇళ్లు కట్టిస్తున్నాం. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం 23 లక్షల ఇళ్లు ఇచ్చిన ఘనత సాధించింది. ఇదే మా చరిత్ర. ఇక ముందూ పేదలకు మరింత పెద్ద స్థాయిలో గృహాలు అందజేస్తాం" అని స్పష్టం చేశారు. "నల్గొండలో 90 ఏళ్ల వృద్ధురాలికి ఇల్లు ఇస్తానని కేసీఆర్ ఇచ్చిన మాట నిలబడలేదు. అదే ఊరికి మన సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలపై 119 ఇళ్లు ఇచ్చాం. ఆ వృద్ధురాలికీ సొంతింటి గడప దాటే అదృష్టం కలిగింది. తన సొంత ఊరైన చింతమడకకే ఇల్లు ఇవ్వని మాజీ ముఖ్యమంత్రి ఉన్నాడు. కానీ మన ప్రభుత్వం అక్కడ కూడా పేదలకు ఇళ్లు కట్టించింది" అని వ్యాఖ్యానించారు.

# ఏకగ్రీవంగా పూసల సంఘం మండల అధ్యక్షులుగా సత్యంలి



**అక్షర విజేత గజ్వేల్:** జగదేవపూర్ మండల పరిధిలోని శ్రీ కొండపోచమ్మ దేవాలయం వద్ద మండల నూతన పూసల సంఘం కమిటీనీ ఎన్నుకున్నారు. ఈ కమిటీ మండల అధ్యక్షుడుగా మాడమైన సత్యం,మండల ఉపాధ్యక్షులుగా %+%, నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా తన్నీరు పెంటయ్య, గౌరవ అధ్యక్షులుగా సాగర్, ప్రధాన సభ్యులు ఎల్లదాస్, గౌరవ సభ్యులు శ్రావణ్ కుమార్, ఎల్లయ్య,రవి, కనకయ్య,శ్రీను, భాస్కర్,సంతోష్, మల్లేశం లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై పెట్టిన నమ్మకాన్ని మమ్ము చేయకుండా సంఘం బలోపేతం కోసం పనిచేస్తామని పేర్కొన్నారు, ఎన్నో సంవత్సరాలుగా సంచార జాతుల బిడ్డలైన పూసల కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు జరుగుతున్న అన్యాయం గురించి గళం ఇప్పి పూసల సంఘం తరఫున పోరాటం చేస్తామని తెలిపారు, తెలంగాణ మలి దశ ఉద్యమ సమయంలో దాదాపు 55 సంవత్సరాలు సంచర జాతులను ఏకం చేసి ఉద్యమానికి ఊపిరిందించిన పూసల కులస్తులు ఎంబీసీలో లేకపోవడం చాలా దుర్మార్గమని తెలిపారు.

# సర్వాయి పాపన్న విగ్రహానికి భూమిపూజ...



**అక్షరవిజేత మామడ:** మండలం లోని దిమ్మదుర్తి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం సమీపంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి సర్దార్ పాపన్న విగ్రహానికి బుధవారం భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు కే గంగా గౌడ్, పొన్నం సురేందర్ గౌడ్, రాజేశ్వర్ గౌడ్, రమణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నర్సాగౌడ్, రత్న గౌడ్, మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వీరపట్నం గణేష్ ఉత్సవ సమితి అన్నదాన వితరణ



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** వీరపట్నం గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని వద్ద అన్నదాన వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎస్ఐ పి.నాగరాజు, ప్రముఖ న్యాయవాదులు అంజన్ రెడ్డి, ముద్దం వెంకటేష్, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జక్కా రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు టేకుల రామ్ రెడ్డి, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ నియోజవర్గ అధ్యక్షులు సూరమోనీ సత్యనారాయణ, జిల్లా జర్నలిస్ట్ సంఘం నాయకులు చెరుకూరి మహేందర్, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్, బీజేవైఎం, విశ్వహిందూ పరిషత్ నాయకులు విజయ్ కుమార్, రాఘవేందర్ ముత్యాల శివకుమార్, ఆకుల సాయిరాం తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్థిక స్వావలంబనకు ప్రోత్సాహం కలెక్టర్





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు బుధవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో బూర్గుడ గ్రామానికి చెందిన స్వయం సహాయక సంఘ సభ్యురాలు కుందారపు రాణికి 10 లక్షల రూపాయలతో మంజూరైన మొబైల్ చేపల విక్రయ వాహనాన్ని ప్రారంభించారు మహిళలు వ్యాపారాలు చేపట్టి కుటుంబ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు

# పంట నష్టం అంచనా వేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

## మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్




**అక్షరవిజేత,టేక్మాల్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నీట మునిగిపోయాయి. రోడ్లు, కాలువలు కోతకు గురయ్యాయి కావునపంట నష్టం అంచనా వేయాలనీ అధికారులకు సూచించారు. అనంతరం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్ పల్లి గ్రామంలో గుండు వాగు వల్ల వరద ప్రభావిత ప్రాంతాలు, నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. పత్తి పంట నీట మునిగిన కారణంగా కుళ్లిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వరద తీవ్రతకు రోడ్లు కొట్టుకు పోయాయని దీంతో వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లడానికి అసౌకర్యంగా ఉందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటనుసంబంధిత అగ్రికల్చర్, రెవెన్యూ అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వివరాలు తెలుసుకున్న కలెక్టర్ పంట నష్టం అంచనా వేయాలని, అలాగే రోడ్ల మరమ్మత్తుకు కావాల్సిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్, ఏఈవో లక్ష్మీ ఉన్నారు. స్థానికులు వినోద్, ఈశ్వరప్ప, సంగమేశ్వర్ రెడ్డి లు నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలని కోరారు.

# ఎస్ జి ఎఫ్ క్రీడల్లో కుర్తివాడకు బహుమతులు

## విద్యార్థులు-ఉపాధ్యాయులను అభినందించిన హెచ్ఎం




**అక్షరవిజేత,పాపన్నపేట :** మండల కేంద్రమైన పావన్నపేటలో బుధవారం నిర్వహించిన ఎస్ జి ఎఫ్ క్రీడల్లో వాలీబాల్ పోటీలో కుర్తివాడ ఉన్నత పాఠశాల జట్టు ప్రథమ స్థానం పొందినట్లు కుర్తివాడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. అండర్ సెవెంటీన్ విభాగంలో(బాలురు) ప్రథమ స్థానం, అండర్ ఫోర్టీన్ లో బాలికలు ప్రథమ స్థానం, అండర్ సెవంటీన్ లో బాలికలు ద్వితీయ స్థానం పొందినట్లు చెప్పారు. అలాగే బాలికల విభాగంలో అండర్ 14 మొదటి బహుమతి, అండర్ 17లో ద్వితీయ బహుమతి సాధించినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు-ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

# అన్ని వర్గాలకు బ్యాంకు సేవలు

## డిసిసిబి మేనేజర్ కిషన్

**అక్షరవిజేత,పావన్నపేట :** డిసిసిబి పరిధిలో అన్ని వర్గాల ప్రజలకు రుణ సౌకర్యాలు కల్పిస్తామని పావన్నపేట డిసిసిబి బ్యాంక్ మేనేజర్ కిషన్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని మిన్పూర్ లో ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతు బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే, రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. డ్వాక్రా గ్రూపు మహిళలకు రూ.20 లక్షల వరకు రుణాలిచ్చామని చెప్పారు. బంగారు ఆభరణాలపై రుణాలు కూడ ఇస్తున్నామని చెప్పారు. లాకర్ సౌకర్యం కూడా ఉందన్నారు.

# పొన్కల్ కర్ర గణపతి వద్ద భక్తుల పూజలు....



**అక్షరవిజేత మామడ:** మండలం లోని పొన్కల్ గ్రామంలో గత పదేళ్ల కిందట ప్రతిష్టించిన కర్ర వినాయకుడి వద్ద విశ్వబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో పూజ, అన్నదాన సంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో కడియంపాటి వెంకటేశ్వర్లు, గజ్జెల రాజేందర్,కట్టొల్ల రాములు,శ్రీరాంపూర్ రాజు,నాంపల్లి అశోక్,

# గజ్వేల్ టౌన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా రాజిరెడ్డిపల్లి కాయితి రాజు



**అక్షర విజేత గజ్వేల్ :** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ గజ్వేల్ టౌన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నూతనంగా కాయితి రాజుని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నియమించింది. ఈ సందర్భంగా కాయితి రాజు మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి గజ్వేల్ టౌన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నియమించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డికి,సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డికి రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావుకి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎన్నారై గాడిపల్లి రఘువర్ధన్ రెడ్డి కి అలాగే సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ఫారూక్ జానీకి ధన్యవాదాలు తెలియచేసారు. నాపై ఉంచిన నమ్మకాన్ని తప్పకుండా నిలబెట్టుకుంటా అని అన్నారు.

# హనుమంతుని గుడి లేని గ్రామం, గూడెం ఉండొచ్చు గాని ఇందిరమ్మ ఇండ్లు లేని తండా, గూడెం, గ్రామం ఉండదు



సీఎం రేవంత్ రెడ్డి







## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం

## పేదరికం నిర్మూలనకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

## విద్య ద్వారానే పేదల జీవితాలు మారతాయి

## ఏటీసీ కేంద్రాలలో నైపుణ్య శిక్షణ అందించి మంచి ఉపాధి అవకాశాలు కల్పన

## చుంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న సీఎం

**అక్షర విజేత చంద్రుగొండ:** హనుమంతుని గుడి లేని గ్రామం, గూడెం ఉండొచ్చు గాని, ఇందిరమ్మ ఇండ్లు లేని తండా, గూడెం, గ్రామం ఉండదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి, రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపిలు బలరాం నాయక్, రామ సహాయం రఘురాం రెడ్డి లతో కలిసి పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి కి కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పి బి. రోహిత్ రాజు ఘన స్వాగతం పలికారు. బెండలపాడు గ్రామంలోని పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల పైలాన్ ను ఆవిష్కరించి లబ్ధిదారులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ బీజం ఖమ్మం జిల్లాలో ఏర్పడిందని, ఉద్యోగాలు, నిధులు, నీళ్ళు మాకు కావాలని ఖమ్మం ప్రజలు రాష్ట్రానికి ఒక దిక్సూచి చూపించారని తెలిపారు. గూడెంలో పేద మహిళలు గత పది సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఆశగా ఎదురు చూశారని, గత పాలకులు వారి ఆశలను వమ్ము చేశారని అన్నారు. పేదల ఆత్మగౌరవం నిలబెట్టాలని ఆనాడు డాక్టర్ వైయస్సార్ సుదీర్ఘ పాదయాత్ర చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్ల పథకం సాచురేషన్ పద్ధతిలో అమలు చేశారని, 10 సంవత్సరాల కాలంలో 25 లక్షల ఇండ్లు పూర్తి చేశారని అన్నారు. పట్టణ ప్రాంతాలలో రాజీవ్ స్వగృహ పేరుతో ఇండ్లు అందించడం జరిగిందని అన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయాలని కష్టపడే తత్వం ఉన్న పొంగులేటి శ్రీనివాస రెడ్డి కు హౌజింగ్ శాఖ బాధ్యతలు అప్పగించానని అన్నారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ బాధ్యతలు కూడా వారికి అప్పగించామని అన్నారు. నేడు లక్షలాది రైతుల భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరించడమే కాకుండా, 4.5 లక్షల మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడంలో మంత్రి పొంగులేటి కీలక పాత్ర పోషించారని అన్నారు. నిరుపేదల కళ్ళలో ఆనందం చూస్తే చాలా సంతృప్తి ఉందని, జూబ్లీహిల్స్ లో తన ఇంటి గృహప్రవేశం నాడు ఉన్న సంతోషం కంటే నేడు పేద ప్రజల గృహప్రవేశం చూస్తుంటే ఇంకా ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం తెలిపారు. రాష్ట్రమంతా అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తే, అశ్వారావుపేట లో మాత్రం 4500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. పేదరికం తమకు ఎక్సర్షన్ కాదని, జీవన విధానంలో ఒక భాగం అని, పేదరికం తరమాలని తాము కృషి చేస్తున్నామని అన్నారు. గత పాలకుల హయాంలో రేషన్ కార్డు జారీ లేదని, కనీసం కొత్త పేర్ల నమోదు కూడా చేయలేదని సీఎం విమర్శించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు అందించామని అన్నారు. గతంలో పేదలకు దొడ్డు బియ్యం సరఫరా చేస్తే నేడు తమ ప్రభుత్వం సన్న బియ్యం అందిస్తుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీ పంచాయతీలలో తమను లాగవద్దని, పేదలకు రేషన్ కార్డుల పంచే కార్యక్రమంలో బిజీగా ఉన్నామని సీఎం తెలిపారు. 25 లక్షలకు పైగా రైతులకు 20 వేల 600 రూపాయలతో రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేసామని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు. గత 20 నెలల కాలంలో లక్షా 4 వేల కోట్ల రూపాయలు రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. 50 లక్షల పైగా పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. పేదల తలరాతను మార్చేందుకు విద్య చాలా కీలకమని, ప్రస్తుత సంవత్సరం విద్య రంగంపై 40 వేల కోట్ల వరకు ఖర్చు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని అన్నారు. 100 నియోజకవర్గాలలో 20 వేల కోట్లు పైగా ఖర్చు చేస్తూ యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను నిర్మిస్తున్నామని, 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జీలను పెంచడం జరిగిందని అన్నారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ఏర్పాటు చేసి నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందించి మంచి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. పేదలు చదువుకునేలా స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. యువత చదువు పై దృష్టి పెట్టాలని, మనం పది మందికి సహాయం చేసేటట్లు ఎదగాలని, దానికి విద్య చాలా అవసరమని అన్నారు. రాబోయే 10 రోజులలో నియోజక వర్గాల వారీగా ఎంపీలను, ఎమ్మెల్యేలను పిలిచి పరిష్కరించాల్సిన సమస్యలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను, ఇంచార్జి మంత్రివర్యులను ఆదేశించారు. జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు వాకాటి శ్రీహరి మాట్లాడుతూ గత పాలకులు పేద ప్రజలను డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసాలకు గురి చేశారని విమర్శించారు. గతంలో వైఎస్సార్ హయాంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించారని తెలిపారు. ప్రస్తుతం అదే తరహాలో మన రేవంతన్న గూడు లేని పేదలకు ఇండ్లు నిర్మించి ఇస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా ఎమ్మెల్యేలు, మంత్రులు పనిచేస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో హామి ఇవ్వకపోయినా, గత పాలకులు అప్పు కుప్పలు చేసినప్పటికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. చివరి లబ్ధిదారుడి వరకు సంక్షేమం అందాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల ఆత్మ గౌరవాన్ని కాపాడే దిశగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. మొదటి ఏడాది ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గిరిజన నియోజకవర్గాలలో అదనపు ఇండ్లు మంజూరు చేయాలని అశ్వరావుపేటకు 1000 ఇందిరమ్మ ఇండ్లను అధికంగా అందించామని, ఐటీడీఏ పరిధిలో 25 వేల ఇండ్లు, చెంచుల ఉప కులాల వారికి 13 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. 22 వేల 500 కోట్ల రూపాయలు మొదటి విడతలో ఖర్చు చేస్తూ పేదలకు ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తున్నామని అన్నారు. 2004 నుంచి 2014 మధ్య సమయంలో వైఎస్ఆర్ హయాంలో 23 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, అదే విధంగా ప్రస్తుతం కూడా అర్హులైన చివరి పేదవారి వరకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మొదటి సంవత్సరం 24 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసిందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ సరఫరా, సన్న బియ్యం సరఫరా, 7 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, 21 వేల కోట్ల రుణమాఫీ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ చేసామని అన్నారు. ప్రజా ప్రభుత్వం బేషజాలకు పోకుండా గత పాలకులు దత్తత తీసుకున్న వాసాలమర్రి, చింతమడక గ్రామాలకు కూడా అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తుందని అన్నారు. ఖమ్మం ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, 55 లక్షల మంది పేద కుటుంబాలకు జీరో కరెంట్ బిల్లు వస్తుందని, 4 వేల కోట్ల సంవత్సరానికి ఖర్చు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 14 వేల కోట్లతో సన్న బియ్యం, 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకం అమలు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వ హయంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు అశ్వారావు పేట ఎమ్మెల్యే ఆది నారాయణ మాట్లాడుతూ నేడు ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాయని అన్నారు. చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేశామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అశ్వరావు పేట నియోజకవర్గం పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిలో ముందు ఉందని అన్నారు. నేడు గృహ ప్రవేశం జరుపుకున్న లబ్ధిదారుల్లో ఆనందం కనపడింది అని అన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అనేక పోరాటాలు చేసిన ముఖ్యమంత్రి పరిపాలన వచ్చిన తర్వాత సంయమనం కోల్పోకుండా ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అర్జి పెట్టుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, పేదలకు సన్న బియ్యం సరఫరా, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక హమీలను నెరవేర్చడం జరిగిందని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంపై దృష్టి పెట్టి సాగునీటి సరఫరా పెంచాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. గిరిజనులు, ఆదివాసీలు, నిరుపేదలు సాగు చేసుకుంటున్న అడవి భూములకు పట్టాలు అందించాలని అన్నారు. కొత్తగూడెం జిల్లా కేంద్రానికి బస్టాండ్ మంజూరు చేయాలని, భద్రాద్రి ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి. గౌతం, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా మాలోతు మాలోతు రాందాస్ నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ లు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, స్వయం సహాయక సంఘ సభ్యులు, ప్రజలు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సిద్దిపేట నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ






## వినాయక నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో జరపాలి

## ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

## సిద్దిపేట కోమటి చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఘాటును సందర్శించి అధికారులకు తగు సూచనలు చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ




**అక్షరవిజేత,సిద్దిపేట ప్రతినిధి:** గణేష్ నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని కోమటి చెరువు వద్ద గణేష్ నిమజ్జనా ఘాట్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలన్నారు. నిమజ్జనం గురించి స్థానిక మునిసిపల్ కమీషనర్ తొ మాట్లాడి,గణేష్ నిమజ్జనానికి మున్సిపల్ సిబ్బంది అధిక సంఖ్యలో ఏర్పాటుచేసి అవసరమైన చర్యలు చేపట్టాలని , గజ ఈతగాలను అందుబాటులో ఉంచాలని, క్లీనింగ్ గురించి, లైటింగ్ గురించి, తాగునీటి సదుపాయం గురించి, ఘాటు వద్ద సరియైన రోడ్డు మరమ్మతు గురించి ఏర్పాట్లు చేయాలని కోరారు. అలాగే పోలీస్ శాఖతో మాట్లాడి ఎలాంటి అవంచనీయ సంఘటన జరగకుండ చూడాలని అలాగే ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా చూడాలని పోలీస్ సిబ్బందిని అధిక సంఖ్యలో ఉంచాలని కోరారు. విద్యుత్ డిఈ తో మాట్లాడి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా వైద్యాధికారితో మాట్లాడి ఘాటు వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి ఒక్కరు స్వీయనియంత్రణ పాటిస్తూ అధికారులకు నిర్వాహకులు, భక్తులు సహకరించాలని కోరారు. నిమజ్జన సమయంలో మద్యం నిషేధం కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. అలాగే పారిశుధ్య సిబ్బంది పరిసరాల పరిశుభ్రత చేపట్టాలన్నారు. ఆయా చెరువుల వద్ద క్రేన్‌లను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కలీముద్దీన్ అహ్మద్,పూజల గోపిక్రిష్ణ,43 వార్డు కౌన్సిలర్ పయ్యావుల ఎల్లం యాదవ్, డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి,ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు అజమాత్, ఎన్ఎస్ యూఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రషద్,మహిళా నాయకులు రజని,సన తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నేతలపై నిరాధార ఆరోపణలు చేస్తే ఖబర్దార్...

**అక్షర విజేత :** కాంగ్రెస్ పార్టీని కాని పార్టీ పారదర్శకంగా అందిస్తున్న ప్రజాపాలన పై గాని, మా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గారిని కాని ఎమ్మెల్యే సోదరుడు శ్రీనివాస్ రెడ్డి గారిని కానీ, మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కాని కాంగ్రెస్ పార్టీ నేతలను విమర్శించే స్థాయి మీకు మీ %దీ=ూ% పార్టీకి లేదని తెలియజేస్తాఉన్న. మీ BRS పాలన సరిగ్గ ఉండి ఉంటే మీరు సంక్షేమ పలాలు లబ్దిదారులకు నేరుగా చేరి ఉంటే నిరుద్యోగులకు న్యాయం చేసి ఉంటే మహిళలను పట్టించుకోని ఉంటే రైతులకు పూర్తిగా రుణమాఫీ చేసి ఉంటే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి ఉంటే ఎందుకు ఓడిపోయారు %దీ=ూ% పాలన పూర్తిగా అవినీతి పాలన కాదా..? కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగినప్పుడు కేసీఆర్ పైన ఈరోజు సీబీఐ విచారణ ఎందుకు చేపట్టకూడదో చెప్పండి..? మీరు తప్పు చేయకుంటే, విచారణను ఎదుర్కొని, మీ సచ్చీలతను నిరూపించుకోవాలి, అంతే కాని కాంగ్రెస్ పార్టీని విమర్శించడం ఏమిటీ..? కేసీఆర్ పదేళ్ల పాలనలో ఒక్క ఉపాధ్యాయ ఖాళీని అయిన భర్తీ చేశాడ..? కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన మొదటి సంవత్సరంలోనే 70 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది కాదా..? కాంగ్రెస్ ప్రజాపాలలో పారదర్శకత ఉంటది పార్టీ అందించిన ప్రతి సంక్షేమ కార్యక్రమం చివరి లబ్ధిదారుడికి చేరుకునేలా పార్టీ కార్యకర్తలు పనిచేస్తున్నారు తెలంగాణ ఉద్యమకారులకు నిరుద్యోగులకు ప్రకజలకు ఇచ్చిన మాట నిలుపుకుంటూ న్యాయం చేస్తూ పాలన కొనసాగుతున్న వేళ పార్టీ నేతలపై నిరాధారపరమైన ఆరోపణలు చెయ్యడం అవివేకమే. కేసీఆర్ హాయంలో సిద్దిపేట, సిరిసిల్ల గాజ్వేల్ మాత్రమే ఎందుకు అభివృద్ధి చెందాయి మన వికారాబాద్ రంగారెడ్డి మహబూబ్ నగర్ జిల్లాలు ఎందుకు అభివృద్ధకి నోచుకోలేదు...? కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం లో అవినీతి జరిగింది అని పేర్లతో సహా స్వయాన కేసీఆర్ కూతురు కవితనే చెప్తుంటే, కొందరు BRS పార్టీ నాయకులు జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నారు ఇది ఎంతవరకు సమంజసం...? కాబట్టి ఇకనైన కొంచెం హుందాగ వ్యవహరిస్తే కనీసం వచ్చే స్థానిక సంస్థా ఎన్నికల్లో మీ BRS పార్టీకి మీకు డిపాజిట్ లు అయిన మిగులుతాయి. లేకపోతే మొదటికే మోసం జరిగి పల్లెల్లోకి ప్రజలు మిమ్మల్ని కాలుకూడా మోపనియ్యారని ఇది తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ నేతలపై ఇష్టం వచ్చినట్టు విమర్శలు చెయ్యకపోతే మీకు మీ పార్టీ భవిష్యత్తకు మంచిదని ఆకాంక్షిస్తూ హెచ్చరిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలాల్ చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు



# ఎరువుల గోడౌన్, పల్లె దవాఖాన ను తనిఖీ చేసిన కలెక్టర్








**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జక్రాన్ పల్లి, డిచ్పల్లి మండలాల్లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. డిచ్పల్లి మండలం నడిపల్లి గ్రామంలోని పల్లె దవాఖానాను సందర్శించిన కలెక్టర్, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ జక్రాన్పల్లి మండలం పడకల్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేశారు. గిడ్డంగిలో నిలువ ఉన్న ఎరువులను పరిశీలించారు. ఈ సీజన్ లో ఇంకా ఎంత మొత్తంలో యూరియా ఎరువుల అవసరం పడుతుందని ఆరా తీశారు. స్టాక్ కొంత మిగిలి ఉండగానే, ఇండెంట్ పెట్టి కొత్త స్టాక్ తెప్పించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి దేవికకు సూచించారు. ప్రస్తుత ఖరీఫ్ తరహాలోనే వచ్చే యాసంగి సీజన్ కు సంబంధించి కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. కాగా, పడకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి గురించి కలెక్టర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్ ను అడిగి తెలుసుకున్నారు. ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు అందరూ నిర్మాణాలు చేపట్టేలా క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ జరపాలన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు



ఉన్నారు.

# టేక్మాల్ మండలంలో వంద కోట్ల అభివృది



## మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్



**అక్షరవిజేత,టేక్మాల్ :** టేక్మాల్ మండలంలో 100 కోట్లతో మండల అభివృద్ధి కి శ్రీకారం చుట్టారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో టేక్మాల్ లో మోడల్ స్కూల్ భవనం నిర్మించడం జరిగిందని, నిలిచిపోయిన పనులు పూర్తి చేయడం మంత్రి దామోదర రాజనర్సింహతోనే సాధ్యమైందన్నారు. కస్తూర్భాగాంధీ విద్యాలయం, గిరిజన ఆశ్రమ పాఠశాల ఇలా అన్ని విద్యాసంస్థలను బలోపేతం దిశగా కాంగ్రెస్ పని చేస్తుందన్నారు.ఎన్నో ఏళ్లుగా గిరిజన తండాలకు రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడేవారని, ఎన్నికల ప్రచార సమయంలో వారి బాధలను స్వయంగా చూసిన మంత్రి మొదటగా రోడ్ల నిర్మాణం చేపట్టారని చెప్పారు. ఎల్లుపేట,వేల్పుగొండ, కమ్మరికత్త, బొడగట్టు ప్రాంతాల వారికి వైద్య సేవల కోసం ఎల్లుపేటకు ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయడం జరిగిందన్నారు.భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.బిఆర్ఎస్ పార్టీ తమ ఉనికి కోసం, కాళేశ్వరంలో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణకు ఆదేశిస్తే రాజకీయ కక్ష సాధింపు చర్యలంటూ రాస్తారోకోలు నిర్వహిస్తుందన్నారు. దీనికి తోడు యూరియా కొరత ఉందంటూ రైతులను మోసం చేస్తూ,బిఆర్ఎస్ తమ ఉనికి కోసం రాద్ధాంతం చేస్తుందన్నారు.టేక్మాల్ మండల రైతులకు సరిపడ యూరియా అందుబాటులో ఉందని,ఈ విషయంలో జయశంకర్ సార్ చౌరస్తా వద్ద బహిరంగ చర్చకు తాము సిద్దంగా ఉన్నామన్నారు. మండల అభివృద్ధి కోసం సూచనలు చేస్తే తాము కలిసి వస్తామని,లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ సత్యనారాయణ, మాజీ కో ఆప్షన్ సభ్యులు యూసూఫ్,నాయకులు మాన్ కిషన్, విష్ణువర్ధన్ రెడ్డి, మల్లారెడ్డి, శ్రీధరచారి, చంద్రశేఖర్ రెడ్డి, సత్యం, మహేష్ రెడ్డి, అవినాష్, రవిబాబు, యాదయ్య, మల్లేషం తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ప్రజలపై కుట్ర చెసింది కల్వకుంట్ల కుటుంబమే

**అక్షరవిజేత,కోరుట్ల ప్రతినిధి :** కోరుట్ల పట్టణంలో బుధవారం రోజున కోరుట్ల పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్,మండల అధ్యక్షులు కొంతం రాజం లు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్ష కోట్లు తెలంగాణ ప్రజల ధనాన్ని కుట్ర చేసి దోచుకున్నది కల్వకుంట్ల కుటుంబమేనని అన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందే కాకుండా దొంగ తనం చేసిన నేరస్తుడే దొంగ దొంగ అని అరిచినట్టుగా టిఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో జరిగిన అవినీతి బయటకు వస్తే స్థానిక ఎమ్మెల్యే తండ్రి మాజీ ఎమ్మెల్యే 100 కోట్ల మేర కాళేశ్వరం ప్రాజెక్టులో కాంట్రాక్ట్ బినామీలకి ఇచ్చి అవినీతికి పాల్పడిన విషయం బయటకు వస్తుందని, ధర్నాలకు పాల్పడుతున్నారని అన్నారు. కాళేశ్వరంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని,మీ నాయకుడు కేసీఆర్ బిడ్డ కవిత చెప్పిన విషయం మర్చిపోయి ,కోరుట్ల లో ధర్నా చేయడం విడ్డూరం అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరగలేనప్పుడు సిబిఐ విచారణ ఆదేశిస్తే మీకు వచ్చిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు...ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంతం రాజం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాళ్ళ సత్యనారాయణ,కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మ్యకల నర్సయ్య,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్,వెంకటేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ చికివేరి విజయ్,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ మాజీ ఉప అధ్యక్షుడు సైదు గంగాధర్,కాంగ్రెస్ పార్టీ పాల్గొన్నారు.



# ఎన్ హెచ్ 44 రహదారిపై బిఆర్ఎస్ కార్యకర్తల రాస్తారోకో







**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయి పేట మండల కేంద్రంలోని ఎన్ హెచ్ 44 రహదారిపై టిఆర్ఎస్ నాయకులు రోడ్డుకు అడ్డంగా నిలబడి కెసిఆర్ పై అబద్ధాలు ఆడడం మానుకోవాలని బిజెపి మరియు కాంగ్రెస్ పార్టీని హెచ్చరించి రాస్తారోకో నిర్వహించారు. బి ఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాళేశ్వరం లేకుంటే తెలంగాణలో బీడు భూములే కనిపించినాయి. మన చుట్టూ ఉన్న హల్దీ వాగు ప్రాజెక్ట్ కు ఎండాకాలంలో నీరు రావడం అంటే కాళేశ్వరం వలనే అని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పైన సిబిఐ ఎంక్వయిరీ మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం రైతులను ఆదుకొనడంలో యూరియా సమయానికి అందించడంలో పూర్తిగా విఫలమైందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల బి ఆర్ఎస్ కార్యకర్తలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## మెగా వైద్య శిబిరానికి స్పందన

## యాఫి అధ్యక్షుడు కృష్ణ యాదవ్



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వైద్య శిబిరాలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని లియాఫి ఆధ్వర్యంలో వనపర్తి ఎల్ఐసి బ్రాంచ్ లో బుదవారం నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించడం సంతోషకరమని లియాఫి అధ్యక్షుడు కృష్ణ యాదవ్,ప్రదాన కార్యదర్శి రాజశేఖర్, అన్నారు.యశోద హాస్పిటల్,శ్రీ నేత్రాలయ ఐ హాస్పిటల్ సంతోష్ నగర్ సంస్థ వారు వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారని తెలిపారు.ఈ సందర్భంగా లియాఫి అధ్యక్షుడు కృష్ణ యాదవ్,ప్రదాన కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ...వైద్య శిబిరం ద్వారా ప్రజల్లో ఆసుపత్రుల పట్ల స్పష్టమైన అవగాహన వస్తుందని చికిత్స పట్ల శ్రద్ధ పెరుగుతుందన్నారు.కార్యక్రమంలో లియాఫి కోశాధికారి ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు ఇందిరా మన్యం,డివిజన్ నాయకులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి,కృష్ణయ్య, శ్యాం సుందర్ గౌడ్,సత్యనారాయణ గౌడ్,జోనల్ నాయకులు నరేందర్ రెడ్డి,తిరుపతయ్య,ఎల్ఐసి బ్రాంచ్ అధికారులు బద్రి,బీసన్న,రామకృష్ణ, డెవలప్ మెంట్ అఫీసర్లు శ్రీనివాసులు, రాందాసు, శ్యాంబాబు, మధుసూదన్, గోవింద నాయక్, మరియు లియాఫి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అన్నదాన ప్రభు అక్షరా విజేత రిపోర్టర్ చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలోని రెండో వార్డులోని కొలువైన గణనాథుని అన్నదాన కార్యక్రమం లో అన్నదాన ప్రభువులు దానప్ప అక్షర విజేత రిపోర్టర్ దాన అప్ప గారి చంద్రశేఖర్ సుమలత పవన్ సాయి, గీతా మాధురి. కుటుంబ సభ్యులతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామంలోని ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, శ్రీశైలం, శ్రవణ్,, అనిల్,, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు,

# విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు

## అందరిపై ఉండాలి

## పూజలో పాల్గొన్న మాజీ, ఎంపీపీ, కరుణ అజయ్ ప్రసాద్ దంపతులు





**అక్షర విజేత, తాండూరు :** విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి బషీరాబాద్ మండలం మాజీ, ఎంపీపీ, కరుణ అజయ్ ప్రసాద్ దంపతులు అన్నారు. బషీరాబాద్ మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ సమీపంలో హనుమాన్ ఆలయ మందిరంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో బుధవారం మాజీ, ఎంపీసీ, కరుణ అజయ్ ప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విఘ్నలు తొలగించే విగ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎ రైతులకు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని విగ్నేశ్వరుని కోరుకుంటున్నామని అన్నారు.అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వచ్చిన భక్తులకు వండించిన మాజీఎంపీపీ దంపతులు కరుణ అజయ్ ప్రసాద్, ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అనూఫ్, నరేష్ రాథోడ్, గణపతి కమిటీని యువకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనల్లపోచమ్మ కాలనీ గణేష్ వద్ద ఘనంగా గణపతి హెూమం

## కుంకుమార్చనలు-విశేష పూజలు






**అక్షరవిజేత,పాపన్నపేట :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీనల్లపోచమ్మ కాలనీ గణేష్ మండపం వద్ద బుధవారం అత్యంత ఘనంగా గణపతి హెూమం, కుంకుమార్చన, విశేష పూజలు జరిగాయి. కాలనీ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు రవికుమార్ గణపతి హెూమం నిర్వహించారు.అర్చకుల వేద మంత్రోచ్ఛరణల మధ్య హెూమం, కుంకుమార్చన పూజలు అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున భక్తిశ్రద్ధలతో గణేష్ మహారాజ్ ను దర్శించుకొన్నారు. పలు ప్రత్యేక పూజల అనంతరం అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# సరిపడ యూరియా నిలువలు వస్తున్నాయి రైతులెవరు అధైర్యపడవద్దు

**అక్షర విజేత నర్సింహులపేట :** మండలంలో మూడు క్లస్టర్లను కలుపుకొని మొత్తం రైతులు 9298 మంది ఉన్నారని, మండలంలో సాగు నికర భూమి 18,912 ఎకరాల వ్యవసాయ భూమి కలదని, ఈ సంవత్సరం వానాకాలం సీజన్లో ఇట్టి భూమిలో వరి సాగు 6070 ఎకరాలు, పత్తి 4400 ఎకరాలు, మొక్కజొన్న 548 ఎకరాలు, పెసర 512 ఎకరాలు, పసుపు 69 ఎకరాలు, ఆయిల్ ఫామ్ 1200 ఎకరాలు సాగు చేశారని, మిగతాది వివిధ రకాలైన పండ్ల తోటలను సాగు చేశారని, గత సంవత్సరం వానాకాలం సీజన్లో మన మండలానికి 662 మెట్రిక్ టన్నుల( ఒక మెట్రిక్ టన్ను విలువ పది క్వింటాళ్లు లేదా 1000 కిలోలు ) యూరియా నిల్వలు రాగా ఈ సంవత్సరం వానకాలం సీజన్లో ఇప్పటివరకు 674 మెట్రిక్ టన్నుల యూరియా 3/9/2025 తేదీ వరకు పంపిణీ చేశామని, ఇంకా 800 మెట్రిక్ టన్నుల యూరియా కావాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు నివేదిక పంపించామని, ఒకటి రెండు రోజులలో ఇంకా రావలసిన 800 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని రైతులు ఎవరు కూడా ఆందోళన చెంది ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయ శాఖ అధికారి గంధం వినయ్ కుమార్ తెలియజేశారు, పి.ఎ.సి.ఎస్ కార్యాలయం నందు 4/9/2025 నుండి క్లస్టర్ వారిగా యూరియా కూపన్ల పంపిణీ ఉంటుంది కావున ఏ క్లస్టర్ రైతులు ఆ క్లస్టర్ టేబుల్ వద్దకు వెళ్లి కూపన్లు తీసుకొని వ్యవసాయ శాఖకు సహకరించవలసిందిగా మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు.

## దేశంలో సెమీ కండక్టర్ల మార్కెట్
# దూకుడు.. ఆరేళ్లలో రెట్టింపు అయ్యే అవకాశం



మన దేశంలో సెమీ కండక్టర్ మార్కెట్ శరవేగంతో పరుగులు తీస్తోంది. ఈ రంగం తనమైన ముద్ర వేసుకుంటూ ప్రగతి పథంలో పయనిస్తోంది. దీని వల్ల ప్రపంచంలో మనకంటూ ప్రత్యేక గుర్తింపు రావడంతో యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయి. అలాగే విదేశాల నుంచి సెమీ కండక్టర్లను దిగుమతి చేసుకునే బాధ కూడా తప్పింది. ఈ నేపథ్యంలో 2030 నాటికి సెమీ కండక్టర్ మార్కెట్ 103.4 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఇండియా ఎలక్ట్రానిక్స్ అండ్ సెమీ కండక్టర్ అసోసియేషన్ (ఐఈఎస్ఏ) ఇటీవల తెలిపిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం మన దేశంలో సెమీ కండక్టర్ మార్కెట్ రూ.52 బిలియన్ల డాలర్లుగా ఉంది. ఈ రంగం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో 2030 నాటికి 103.4 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. కేవలం ఆరేళ్లలోనే రెట్టింపు ప్రగతి సాధిస్తుందని లెక్కలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఈ రంగంలో జరుగుతున్న అభివృద్ధిని చూస్తుంటే ఇది వందశాతం నిజమేనని నిపుణులు చెబుతున్నారు. ఆధునిక కాలంలో టెక్నాలజీ విపరీతంగా పెరిగింది. ప్రజలకు అవసరమైన అనేక వస్తువులు మార్కెట్ లోకి వస్తున్నాయి. వాటిలో ఎలక్ట్రానిక్ వస్తువులు చాలా ముఖ్యమైనది. వీటి తయారీలో సెమీ కండక్టర్లను వినియోగిస్తారు. మన ఇంటిలో వాడే ప్రతి ఎలక్ట్రానిక్ వస్తువులోనూ ఇవి తప్పనిసరిగా ఉంటాయి. సెమీ కండక్టర్ పరిశ్రమ అభివృద్ధికి అనేక కీలక రంగాలను వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి. ఇక్కడ తయారు చేసిన చిప్ లను అనేక ఎలక్ట్రానిక్స్ వస్తువుల్లో వాడతారు. మొబైల్ హ్యాండ్ సెట్లు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), టెలి కమ్యూనికేషన్స్, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్, ఏరోస్పేస్, డిఫెన్స్ తదితర రంగాలలో వీటి అవసరం ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా మొబైల్ ఫోన్లు, ఐటీ, పారిశ్రామిక అప్లికేషన్ల ద్వారా సెమీ కండక్టర్ పరిశ్రమకు దాదాపు 70 శాతం ఆదాయం వస్తోంది. ఐఈఎస్ఏ అధ్యక్షుడు అశోక్ చందక్ మాట్లాడుతూ ఫ్యాబ్ లు, ఓఎస్ఏటీలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, పెరిగిన ఆర్ అండ్ డీ పెట్టుబడులు, సహకార పరిశ్రమల చొరవతో భారత సెమీ కండక్టర్ పరిశ్రమ ప్రగతి పథంలో పరుగులు తీస్తోందన్నారు. ఐఈఎస్ఏ చైర్మన్ వి.వీరప్పన్ మాట్లాడుతూ ఈ పరిశ్రమ మార్కెట్ 2030 నాటికి 13 శాతం సీఏజీఆర్ (కాంపౌండ్ వార్షిక వృద్ధి రేటు) కు చేరుకుంటుందన్నారు. మనం వినియోగించే అనేక వస్తువులలో సెమీ కండక్టర్లు కీలకంగా ఉంటాయి. త్రీడీ ప్రింటింగ్ మెషీన్లు, సెల్ఫ్ డ్రైవింగ్ కార్ల నుంచి ఎయిర్ కండీషనర్లు, రిఫ్రిజిరేటర్లలోని ఉష్ణోగ్రతల సెన్సార్లు, బ్యాంకు ఏటీఎంలు, కంప్యూటర్, కాలిక్యులేటర్, స్లోలార్ ప్లేట్లు.. ఇలా అనేక వాటిలో వీటి అవసరం ఉంటుంది.

## ఈ బ్యాంకుల్లో ఎఫ్‌డీలపై అత్యధిక
# వడ్డీ.. సీనియర్ సిటిజన్లకు పండగే..!




వివిధ బ్యాంకులు అమలు చేసే ఫిక్స్ డ్ డిపాజిట్ (ఎఫ్ డీ) పథకాలకు ప్రజల ఆదరణ ఎల్లప్పుడూ ఉంటుంది. కాలానుగుణంగా ఎన్ని పెట్టుబడి మార్గాలు వచ్చినప్పటికీ వీటికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. నిర్ణీత కాలానికి అసలుతో కలిపి వడ్డీ పొందడం, మార్కెట్ రిస్కులతో సంబంధం లేకుండా రాబడి రావడంతో వీటిలో డబ్బులను ఎక్కువ మంది ఇన్వెస్ట్ చేస్తారు. అలాగే సీనియర్ సిటిజన్లు తమ డబ్బులను వీటిలోనే పెట్టుబడి పెడతారు. సాధారణ ఖాతాదారులతో పోల్చితే వీరికి బ్యాంకులు ఎక్కువ వడ్డీని అందిస్తాయి. ఈ నేపథ్యంలో సీనియర్ సిటిజన్లకు 9.5 శాతం వరకూ వడ్డీని అందిస్తున్న బ్యాంకుల వివరాలు ఇలా ఉన్నాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తన రెపోరేటును 25 బేసి పాయింట్లకు తగ్గించింది. అంటే 6.50 శాతం నుంచి 6.25 శాతానికి కుదించింది. దీని వల్ల రుణ గ్రహీతలకు ఈఎంఐ భారం నుంచి మినహాయింపు లభిస్తుంది. కానీ ఎఫ్‌డీలలో పెట్టుబడిదారులకు వడ్డీ తగ్గిపోతుంది. రిజర్వ్ బ్యాంకు నిర్ణయం మేరకు బ్యాంకులు త్వరలో తమ ఎఫ్ డీలపై వడ్డీని తగ్గిస్తాయి. ఈ నేపథ్యంలో ముందుగానే ఫిక్స్ డ్ డిపాజిట్ పథకాలలో డబ్బులు పెట్టడం మంచిది. దీనివల్ల ప్రస్తుతం అమలవుతున్న రేట్లను పొందవచ్చు. సీనియర్ సిటిజన్లకు ఎఫ్ డీలపై అధిక వడ్డీ ఇస్తున్న బ్యాంకులు ఇవే..

### స్మాల్ ఫైనాన్స్ ?బ్యాంకులు

యూనియన్ ?స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో 1001 రోజుల డిపాజిట్‌కు 9.5 శాతం వడ్డీని లభిస్తుంది.

ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో రెండేళ్ల నుంచి మూడేళ్ల వరకూ డిపాజిట్లకు 9.1 శాతం వడ్డీ అమలవుతోంది.

సూర్యోదయ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో ఐదేళ్ల డిపాజిట్లపై 9.1 వడ్డీ ఇస్తున్నారు.

ఈక్విటాస్ బ్యాంకులో 888 రోజులకు 9 శాతం వడ్డీ అమలవుతుంది.

ఈఎస్ఏఎఫ్ బ్యాంకులో (888 రోజులు) 8.88 శాతం, జన ఫైనాన్స్ లో (ఏడాది నుంచి మూడేళ్లు ) 8.75 శాతం, ఉజ్జీవన్ బ్యాంకులో (12 నెలలు) 8.75 శాతం ఇస్తున్నారు.

### ప్రైవేటు రంగ బ్యాంకులు

బంధన బ్యాంకులో ఫిక్స్ డ్ డిపాజిట్లపై ఏడాదికి 8.55 శాతం వడ్డీని అమలు చేస్తున్నారు.

డీసీబీ బ్యాంకులో 8.55 శాతం వడ్డీని ఇస్తున్నారు.

ఎస్‌బీఎం బ్యాంకులో 18 నెలల నుంచి రెండేళ్ల కంటే తక్కువ రోజులకు ఎఫ్‌డీలపై 8.75 వడ్డీని ఇస్తున్నారు.

సౌత్ ఇండియన్ బ్యాంకులో 18 నెలల డిపాజిట్లపై 7.90 శాతం వడ్డీ ఇస్తున్నారు.

కర్నాటక బ్యాంకులో 375 రోజులకు 8 శాతం వడ్డీ పొందవచ్చు.

### ప్రభుత్వ బ్యాంకులు

బ్యాంకు ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, యూనియన్ బ్యాంకులలో ఎఫ్ డీ లపై 7.80 శాతం వడ్డీని పొందవచ్చు.

బ్యాంకు ఆఫ్ మహారాష్ట్రలో 7.95 శాతం వడ్డీని అమలు చేస్తు?న్నారు.

పంజాబ్, సింధ్ బ్యాంకులలో 7.95 శాతం వడ్డీని పొందవచ్చు.

కెనరా బ్యాంకులో 7.90 శాతం ఇస్తున్నారు.

## ఆ ఒక్క బటన్ నొక్కితే బ్యాంకు
# ఖాతా ఖాళీ.. సైబర్ నేరగాళ్ల కొత్త స్కామ్




ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ (ఐవీఆర్)ను బ్యాంకులు, టెలికాం ప్రొవైడర్లు, కస్టమర్ సర్వీస్ హెల్ప్ లైన్లు ఉపయోగిస్తాయి. వాయిస్ కమాండెంట్, కీప్యాడ్ ఇన్ పుట్ లను ఉపయోగించి సేవలను అందజేస్తాయి. ఇంగ్లిష్ కోసం 1, బ్యాలెన్స్ విచారణ కోసం 2 నొక్కండి అని వినిపించేవి ఈ కోవలోకే వస్తాయి. దీన్నే సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. దీని ద్వారా ప్రజలను మోసం చేసి లక్షలు దోచుకుంటున్నారు. ఇటీవల బెంగళూరుకు చెందిన ఒక మహిళకు ఎస్ బీఐ బ్యాంక్ ఐవీఆర్ సిస్టమ్‌ను అనుకరించే ఆటోమేటెడ్ ఫోన్ కాల్ వచ్చింది. ఆమెకు ఎస్బీఐలో ఖాతా ఉండడంతో దానికి స్పందించింది. ఆమె ఖాతాను నుంచి రూ.2 లక్షలు బదిలీ అయ్యాయని, వాటిని ఆపాలంటే నిర్దిష్ట సూచనలు పాటించాలని దాని సారాంశం. ఆ ఐవీఆర్ కాల్ ను నమ్మిన ఆ మహిళ అలాగే పలు కీలు నొక్కింది. వెంటనే రూ.2 లక్షలు డ్రా చేయబడ్డాయంటూ ఆమెకు సెల్ కు మెసేజ్ వచ్చింది. అనంతరం బాధితురాలు జరిగిన విషయాన్ని బ్యాంకు అధికారులకు వివరించగా, అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఇదే విధంగా శ్రీ విజయ పురం డాలీగంజ్‌కు చెందిన వ్యక్తి సుమారు రూ.80 వేలు పోగొట్టుకున్నాడు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) నుంచి అతని మొబైల్ నెట్‌వర్క్ సస్పెండ్ చేయబడుతుందని హెచ్చరిస్తూ 2024 సెప్టెంబర్ లో అతడికి హెచ్చరిక వచ్చింది. ఆ కాల్ సమయంలో 9 నొక్కాలని అతనికి సూచించారు. అలాగే ముంబైలో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు ఆయన ఆధార్, ఫోన్ నంబర్‌ను ఉపయోగిస్తున్నట్లు చెప్పారు. సైబర్‌క్రైమ్ అధికారినంటూ మరో వ్యక్తి మాట్లాడారు. వారు చెప్పిన సూచనలను అనుసరించి బాధితుడు డబ్బును పోగొట్టుకున్నాడు. ఐవీఆర్ సిస్టమ్ మాదిరిగా స్కామర్లు నకిలీ వాటిని తయారు చేస్తున్నారు. వాటిలో బ్యాంకింగ్ వివరాలు, ఓటీపీలు, కార్డు నంబర్లను నమోదు చేసేలా ప్రజలను మోసం చేస్తారు. ఈ కాల్స్ చట్టబద్ధంగా కనిపించే నంబర్ నుంచి వచ్చినట్లు ఉంటుంది. కొన్నిసార్లు ఆర్థిక సంస్థ, ప్రభుత్వ ఏజెన్సీ అధికారిక నంబర్‌తో కూడా సరిపోతుంది. ఈ ఆటోమేటెడ్ వాయిస్ నిజమైన ఐవీఆర్ సిస్టమ్ మాదిరిగానే ఉంటుంది.

# ఆపిల్ ఐఫోన్ల ఎగుమతుల్లో భారీ రికార్డు..
# ఎన్ని కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయంటే..?



ఆపిల్ ఐఫోన్ ను ఇష్టపడని వారు ప్రపంచంలో ఎవ్వరూ ఉండరంటే అతిశయోక్తి కాదు. దీని ధర ఎక్కువైనప్పటికీ అమ్మకాలు విపరీతంగా పెరుగుతుండమే దీనికి కారణమని చెప్పవచ్చు. పెరుగుతున్న సాంకేతిక ఆధారంగా ఆపిల్ కంపెనీ అనేక ఫీచర్లతో ఐఫోన్లను విడుదల చేస్తోంది. ఇదిలా ఉండగా, మన దేశం నుంచి ఆపిల్ ఐఫోన్ల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో జరిగింది. ఒక్క జనవరిలోనే రూ.19 వేల కోట్ల విలువైన ఎగుమతులు జరిగాయి. ఐఫోన్ల ఎగుమతుల్లో మన దేశం ఒక గొప్ప మైలురాయిని చేరుకుంది. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం (ఎఫ్ వై25)లోని మొదటి పది నెలల్లోనే వాటి విలువ ఒక ట్రిలియన్ దాటింది. ఒక ఆర్థిక సంవత్సరంలో ఇలాంటి ఘనత సాధించడం ఆపిల్ కంపెనీకి ఇదే మొదటిసారి. మొత్తానికి లెక్కిస్తే మన దేశం నుంచి ఆపిల్ ఎగుమతులు 2024 ఏప్రిల్ నుంచి 2025 జనవరి మధ్య 31 శాతం ఎదుగుదలను నమోదు చేశాయి. వాటి విలువ సుమారు రూ.76 వేల కోట్లకు చేరుకుంది. ఒక్క జనవరిలోనే రూ.19 వేల కోట్ల విలువైన ఎగుమతులు జరగడం విశేషం. భారత దేశం నుంచి ఐఫోన్ల ఎగుమతులు పెరగడానికి వివిధ కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా మన దేశంలో ఐఫోన్లను అసెంబుల్ చేసే ఫాక్స్ కాన్, టాటా ఎలక్ట్రానిక్స్, పెగాట్రాన్ సంస్థలతో ఆపిల్ భాగస్వామ్యం కావడం ముఖ్య కారణం. 2024 డిసెంబర్ లో రూ.14 వేల కోట్ల ఉత్పత్తి జరగ్గా, తర్వాత నెల అయిన జనవరిలో రూ.19 వేల కోట్లకు ఆ విలువ పెరగడం విశేషమే. ఆపిల్ ఫోన్ల ఎగుమతుల్లో 2024 అక్టోబర్ నుంచి గణనీయమైన పెరుగుదల నమోదైంది. ప్రపంచ వ్యాప్తంగా ఐఫోన్ 16 విడుదల అయినప్పటికీ నుంచి ఆదరణ పెరిగింది. ఆ ఫోన్ ను మన దేశంలో కూడా తయారు చేశారు. అప్పటి నుంచి ఎగుమతులు నిలకడగా పెరుగుతూ రూ.10 వేల కోట్ల కు చేరాయి. దీంతో 2025 ఆర్థిక సంవత్సరంలోని మొదటి పది నెలల్లోనే రికార్డు స్థాయిలో ఒక ట్రిలియన్ విలువైన ఎగుమతులు జరిగాయి. ఉత్పత్తి %-% సంబంధిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం తోనే మన దేశం నుంచి ఐఫోన్ల ఎగుమతులకు గణనీయమైన ప్రోత్సాహం లభించింది. ఆపిల్ కంపెనీ తన చైన్ ను చైనా నుంచి దూరంగా విస్తరణ చేసింది. ఫలితంగా మన దేశానికి ప్రాధాన్యం లభించింది. ఆ పథకం కారణంగానే ప్రపంచంలోని టెక్ దిగ్గజాలు చైనా నుంచి మన దేశానికి తరలివచ్చాయి. ఇక్కడి నుంచి ఎగుమతులు విపరీతంగా పెరగడానికి కారణమైంది. స్మార్ట్ ఫోన్ల ఎగుమతుల్లో మన దేశం 2015లో 167 ర్యాంకులో ఉండేది. ప్రస్తుతం ప్రపంచంలోనే రెండు అతి పెద్ద ఎగుమతిదారుగా మారింది.

## స్టాక్ మార్కెట్ ఢమాల్ 5 రోజుల్లో
# రూ.17.76 లక్షల కోట్లు హాంఫట్




ఫిబ్రవరి 4 నుండి స్టాక్ మార్కెట్ నిరంతర క్షీణతను చూస్తోంది. ఈ కాలంలో సెన్సెక్స్ 3.25 శాతం క్షీణతను చూసింది. మనం డేటాను పరిశీలిస్తే, ఫిబ్రవరి 4న సెన్సెక్స్ ముగిసిన తర్వాత, అది 78,583.81 పాయింట్ల వద్ద కనిపించింది. అప్పటి నుండి, ఇది 2,553.22 పాయింట్ల క్షీణతను చూసింది. దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలతో దేశీయ మార్కెట్లు వరుసగా నాలుగో రోజూ నష్టాలు చవిచూశాయి. దలాల్ స్ట్రీట్ స్టాక్ మార్కెట్ 5 రోజుల్లో తన మెరుపును పూర్తిగా కోల్పోయింది. సెన్సెక్స్, నిఫ్టీ రెండూ 3 శాతానికి పైగా క్షీణించాయి. మంగళవారం(ఫిబ్రవరి 11)న రెండు సూచీలు ఒకటిన్నర శాతం క్షీణతను చవి చూశాయి. మంగళవారం మార్కెట్ ముగిసేలోపు పెట్టుబడిదారులు రూ.10 లక్షల కోట్లు, ఫిబ్రవరి 4 నుండి రూ.17.76 లక్షల కోట్లకు పైగా నష్టపోయారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, స్టాక్ మార్కెట్లో ఈ క్షీణత జనవరిలో కంటే ఎక్కువగా కనిపించింది. ఫిబ్రవరి నెలలో సగం కూడా గడిచిపోలేదు. ఇప్పటికే 2,400 పాయింట్లకు పైగా క్షీణత కనిపించింది. ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే స్టాక్ మార్కెట్లో ఈ క్షీణత ఎందుకు కనిపిస్తోంది? కాబట్టి దీనికి సమాధానం ట్రంప్ బెదిరింపులే అంటున్నారు ఆర్థిక నిపుణులు. ట్రంప్ మొత్తం ప్రపంచానికి సుంకాల భయాన్ని చూపించి భయపెడుతున్నారు. దీని ప్రభావం ప్రపంచ స్టాక్ మార్కెట్లపై స్పష్టంగా కనిపిస్తోంది. భారతదేశం కూడా దీనికి అతీతం కాదు. ట్రంప్ ఇటీవల స్టీల్, అల్యూమినియంపై 25 శాతం అదనపు సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించారు. దీని కారణంగా స్టాక్ మార్కెట్ వేగంగా క్రిందికి కదులుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, స్టాక్ మార్కెట్ నరేంద్ర మోదీ, ట్రంప్ మధ్య సమావేశంపై కన్నేసి ఉంచుతుంది. దానిలో ఎలాంటి విషయాలు బయటకు వస్తాయి? ఆ తరువాత, స్టాక్ మార్కెట్ కదలికలో కొంత మార్పు సాధ్యమే అనిపిస్తుంది..!

### సెన్సెక్స్‌లో భారీ పతనం...

మంగళవారం స్టాక్ మార్కెట్లో భారీ క్షీణత కనిపిస్తోంది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ కీలక సూచీ సెన్సెక్స్ ట్రేడింగ్ సెషన్‌లో 1,281.21 పాయింట్లు పడిపోయి, ఒక రోజు కనిష్ట స్థాయి 76,030.59 పాయింట్లకు చేరుకుంది. కాగా, ఒక రోజు ముందు సెన్సెక్స్ 77,311.80 పాయింట్ల వద్ద ముగిసింది. ప్రస్తుతం, అంటే మధ్యాహ్నం 2.15 గంటలకు, 1,116 పాయింట్ల క్షీణతతో 76,195.89 వద్ద ట్రేడవుతోంది. ప్రత్యేకత ఏమిటంటే ఫిబ్రవరి 4 నుండి స్టాక్ మార్కెట్ నిరంతర క్షీణతను చూస్తోంది. ఈ కాలంలో సెన్సెక్స్ 3.25 శాతం క్షీణతను చూసింది. మనం డేటాను పరిశీలిస్తే, ఫిబ్రవరి 4న సెన్సెక్స్ ముగిసిన తర్వాత, అది 78,583.81 పాయింట్ల వద్ద కనిపించింది. అప్పటి నుండి, ఇది 2,553.22 పాయింట్ల క్షీణతను చూసింది.

### నిఫ్టీ కూడా క్రాష్..!

మరోవైపు, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రధాన సూచిక నిఫ్టీ కూడా నష్టాల్లో కూరుకుపోతోంది. ట్రేడింగ్ సెషన్‌లో నిఫ్టీ 394.95 పాయింట్లు తగ్గి 22,986.65 పాయింట్లకు చేరుకుంది. కాగా, ఒక రోజు ముందు నిఫ్టీ 23,381.60 పాయింట్ల వద్ద ముగిసింది. మధ్యాహ్నం 2:15 గంటలకు నిఫ్టీ 362 పాయింట్ల లాభంతో 23,019.80 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, రాబోయే రోజుల్లో నిఫ్టీ మరింత క్షీణించవచ్చు. నిఫ్టీలో ఈ క్షీణత 5 రోజులుగా కొనసాగుతోంది. ఫిబ్రవరి 4 నుండి, నిఫ్టీ నిరంతరం నేల చూపులు చూస్తోంది. ఈ కాలంలో నిఫ్టీ 3.17 శాతం పడిపోయింది. నిఫ్టీ డేటాను పరిశీలిస్తే, ఫిబ్రవరి 4న అది 23,739.25 పాయింట్ల వద్ద ముగిసింది. దీని అర్థం నిఫ్టీ 752.6 పాయింట్లు క్షీణించింది. ఇది మరింత కొనసాగే అవకాశం ఉంది.

### పెట్టుబడిదారులకు భారీ నష్టం..!

స్టాక్ మార్కెట్ పతనం కారణంగా, స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులు భారీ నష్టాలను చవిచూశారు. పెట్టుబడిదారుల నష్టం %దీూజు% మార్కెట్ క్యాప్ పెరుగుదల లేదా తగ్గుదలపై ఆధారపడి ఉంటుంది. ఒక రోజు ముందు, %దీూజు% మార్కెట్ క్యాప్ రూ. 4,17,82,573.79 కోట్లుగా ఉంది. ట్రేడింగ్ సెషన్‌లో ఇది రూ.407 లక్షల కోట్ల దిగువకు పడిపోయింది. అంటే ప్రస్తుత ట్రేడింగ్ సెషన్‌లో పెట్టుబడిదారులు రూ.10 లక్షల కోట్లకు పైగా నష్టపోయారు. ఫిబ్రవరి 4 తర్వాత కాలం గురించి మాట్లాడుకుంటే, పెట్టుబడిదారులు 5 ట్రేడింగ్ సెషన్లలో ఇంకా పెద్ద నష్టాలను చవిచూశారు. బిఎస్ఇ మార్కెట్ క్యాప్ రూ.4,25,50,826.11 కోట్లుగా ఉంది. ఇందులో ఇప్పటివరకు రూ.17.76 లక్షల కోట్లకు పైగా నష్టం వాటిల్లింది.

# సింగిల్ చార్జింగ్ పై 501 కిలోమీటర్ల ప్రయాణం.. ఈ ఓలా ఎలక్ట్రిక్ బైక్ రేంజే వేరు



ఎలక్ట్రిక్ స్కూటర్ల మార్కెట్ లో ఓలా కంపెనీ ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. అనేక రకాల మోడళ్లను విడుదల చూస్తూ కస్టమర్లకు బాగా దగ్గరైంది. లేటెస్ట్ టెక్నాలజీతో, ఆకట్టుకునే లుక్ తో, అందుబాటులో ధరలో వాహనాలు అందించడం ఈ కంపెనీ ప్రత్యేకత. సాధారణంగా ఎలక్ట్రిక్ విభాగంలో స్కూటర్లు అధికంగా విడుదలవుతున్నాయి. అయితే బైక్ లు కావాలనే కోరుకునే వారికి కొంచె నిరాశే ఎదురవుతోంది. ఈ నేపథ్యంలో అలాంటి వారి కోసం రోడ్ స్టర్ పేరుతో ఎలక్ట్రిక్ బైక్ లను ఓలా విడుదల చేసింది. వాటి ప్రత్యేకతలు, ధర వివరాలను తెలుసుకుందాం. ఓలా కంపెనీ నుంచి రోడ్ స్టర్ ఎక్స్, రోడ్ స్టర్ ఎక్స్ ప్లస్ అనే పేర్లతో ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లు విడుదలయ్యాయి. ఈ రెండు వాహనాలు మంచి లుక్ తో ఆకట్టుకుంటున్నాయి. ఇవి వేర్వేరు బ్యాటరీ ప్యాక్ లలో లభ్యమవుతున్నాయి. వీటి ప్రారంభ ధరను రూ.89,999గా నిర్ణయించారు. ఇప్పటికే బుక్కింగ్ లు మొదలు కాగా, వచ్చే నెల నుంచి డెలివరీలు ప్రారంభించనున్నారు. ప్రారంభోత్సవ ఆఫర్ గా ప్రతి వాహనంపై రూ.15 వేల తగ్గింపును ఓలా ప్రకటించింది. ఈ కథనంలో తెలిపిన ధరకంటే రూ.15 వేలకు తక్కువగా కొనుగోలు చేయవచ్చు.

### రోడ్ స్టర్ ఎక్స్

ఓలా రోడ్ స్టర్ ఎక్స్ మోడల్ మూడు రకాల బ్యాటరీ ప్యాక్ లలో లభిస్తోంది. వీటిలో 2.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వచ్చే బేస్ వేరియంట్ ధరను రూ.89,999గా నిర్ణయించారు. పూర్తి సింగిల్ చార్జింగ్ తో దాదాపు 144 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. గంటకు 105 కిలోమీటర్ల గరిష్ట వేగంతో పరుగులు తీస్తుంది. 3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ కలిగిన వేరియంట్ రూ.99,999కు అందుబాటులో ఉంది. దీని టాప్ స్పీడ్ గంటకు 125 కిలోమీటర్లు. సింగిల్ చార్జింగ్ తో గరిష్టంగా 201 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. 4.5 కేడబ్ల్యూహెచ్ వేరియంట్ ధర రూ.1,19,999 పలుకుతోంది. సింగిల్ చార్జింగ్ తో 259 కిలోమీటర్లు పరుగులు తీస్తుంది. గంటకు 125 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు. ఈ మూడు వేరియంట్లు ఓలా మూవ్ ఓఎస్5తో పనిచేస్తాయి. వీటిలో 4.3 అంగుళాల ఎల్సీడీ స్క్రీన్ అమర్చారు. స్పోర్ట్స్, నార్మల్, ఎకో అనే మూడు మోడళ్లు ఉన్నాయి. ఏబీఎస్, డిస్క్ బ్రేకులు వంటి సదుపాయాలు ఉన్నాయి.

### రోడ్ స్టర్ ఎక్స్ ప్లస్

ఓలా రోడ్ స్టర్ ఎక్స్ ప్లస్ మోడల్ బైక్ రెండు రకాల బ్యాటరీ వేరియంట్లలో తీసుకువచ్చారు. 4.5 కేడబ్ల్యూహెచ్ వేరియంట్ ధర రూ.1,19,999గా ఉంది. సింగిల్ చార్జింగ్ పై 259 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. 9.1 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వచ్చే వేరియంట్ ధరను రూ.1,69,999గా నిర్ణయించారు. సింగిల్ చార్జింగ్ పై 501 కిలోమీటర్లు రేంజ్ వస్తుంది. గంటలకు 125 కిలోమీటర్ల వేగంతో ప్రయాణం చేయవచ్చు. సిరామిక్ వైట్, ఫైన్ గ్రీన్, ఇండస్ట్రియల్ సిల్వర్, స్టెల్లర్ బ్ల్యూ, అంతా సైట్ తదితర రంగుల్లో లభిస్తాయి.

## మహిళలకు షాక్ పెరిగిన బంగారం ధరలు తులం ఎంత ఉందంటే



భారతీయ మహిళలకు బంగారం అంటే ఎంత ఇష్టమో చెప్పక్కర్లేదు. పండగలు, శుభకార్యలకు బంగారు నగలు కొనుగోలు చేస్తుంటారు. కానీ ఇప్పుడు పసిడి ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. రోజు రోజుకు పెరుగుతున్న పసిడి ధరలు చూసి షాకవుతున్నారు జనాలు. పెళ్లిళ్ల సీజన్ కావడంతో బంగారం బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఈరోజు ఫిబ్రవరి 6న ఉదయం 7 గంటల సమయంలో దేశీయ మార్కెట్లో పసిడి ధరలలో మార్పులు చోటు చేసుకున్నాయి. నిన్న తులం బంగారం ధర రూ.82 వేలు దాటింది. మరీ ఈరోజు ఎంత ఉందో తెలుసుకుందాం. దేశీయ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రేట్ రూ.86,250గా ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ. 79,060 వద్ద కొనసాగుతుంది. నిన్నటితో పోలిస్తే బంగారం ధర స్వల్పంగా పెరిగింది. ఇక దేశంలోని పలు ప్రధాన నగరాల్లోనూ బంగారం ధరలలో మార్పులు వచ్చాయి. ముంబైలో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రేట్ రూ.86,250గా ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ. 79,060 వద్ద కొనసాగుతుంది. ఇక హైదరాబాద్ లో ఈరోజు ఉదయం 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 1040 మేర పెరిరిగి రూ.86,240 వద్దకు చేరింది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.950 పెరగడంతో తులం రేట్ రూ.79,050కు చేరింది. ఇక విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు, వరంగల్ ప్రాంతాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

## ఐఫోన్‌లో నయా ఫీచర్.. ఇక ఆ సమస్యలకు చెక్..!




2025 మొదటి త్రైమాసికానికి సంబంధించి ఆపిల్ కంపెనీ ఆర్థిక ఫలితాలను ఇటీవల విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఈవో టిమ్ కుక్ మాట్లాడుతూ త్రైమాసిక ఆదాయం 124.3 బిలియన్లకు చేరుకుందని, గతేడాదితో పోల్చితే నాలుగు శాతం ఎక్కువని తెలిపారు. అలాగే ఆపిల్ ఇంటిలిజెన్స్ ను ఏప్రిల్ నెలలో భారతదేశంలో ప్రవేశపెడుతున్నామని వెల్లడించారు. అక్కడ స్థానికీరించిన ఇంగ్లిషుతో పాటు ఇతర భాషల్లో కూడా అందుబాటులో ఉంటుందన్నారు. ఆపిల్ ఇంటిలిజెన్స్ ను మరింత ముందుకు తీసుకువెళ్లే విధానంలో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నామన్నారు. టిమ్ కుక్ మాట్లాడుతూ ఐఫోన్ ఇన్ స్టాల్ బేస్ ఆల్ టైమ్ హైకి పెరిగిందని తెలిపారు. డిసెంబర్ త్రైమాసికంలో యూఎస్ఏ, చైనా, ఇండియా, యూకే, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, జపాన్ లలో అత్యధికంగా అమ్ముడైన ఫోన్లలో ఒకటిగా నిలిచిందని వెల్లడించారు. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో గొప్ప ఫలితాలను సాధించామని, ముఖ్యంగా ఇండియాపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామన్నారు. ఈ త్రైమాసికంలో అక్కడ ఐఫోన్ అత్యధికంగా అమ్ముడైన మోడల్ గా నిలిచిందన్నారు. ఈ నేపథ్యంలో ఇండియాలో నాలుగు కొత్త దుకాణాలను ప్రారంభిస్తామన్నారు. ప్రపంచంలోనే రెండో అతి పెద్ద స్మార్ట్ ఫోన్ మార్కెట్, మూడో అతి పెద్ద పీసీ, టాబ్లెట్ల మార్కెట్ గా ఇండియా పేరు గాంచిందన్నారు. ఆపిల్ కంపెనీ కొత్త సీఎఫ్ వో కెవాన్ ఫరేఖ్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనూ తమ ఫోన్లకు బలమైన డిమాండ్ ఉందన్నారు. దీని కారణంగానే తమ వాటాదారులకు 30 బిలియన్ డాలర్లకు పైగా తిరిగి ఇవ్వడానికి అవకాశం కలిగిందన్నారు. ఆపిల్ ఇంటిలిజెన్స్ పనిచేయాలంటే తాజ్గాగా విడుదల చేసిన ఐవోఎస్ 18.2, ఐప్యాడ్ ఓఎస్ 18.2, మ్యాక్ఓఎస్ సెక్యూరియా 15.2 తదితర ఫీచర్లు ఉండాలి. లేకపోతే అప్ డేట్ చేసుకోవాలి. ఈ ఏఐ ఫీచర్ కు ఐఫోన్ 15 ప్రో, ఐఫోన్ 15 ప్రో మ్యాక్స్, ఐఫోన్ 16, ఐఫోన్ 16 ప్లస్, ఐఫోన్ 16 ప్రో, ఐఫోన్ 16 ప్రో మ్యాక్స్ సపోర్టు చేస్తాయి. అలాగే ఐప్యాడ్ లకు సంబంధించి ఏ17 చిప్, ఎంఐ చిప్ లతో పాటు తర్వాత వచ్చిన లేటెస్ట్ డివైజ్ లతో పనిచేస్తుంది. మ్యాక్స్ ఎంఐ చిప్ లతో పాటు తర్వాత వచ్చిన లేటెస్ట్ డివైజ్ లలో అందుబాటులో ఉంటుంది.

## రతన్ టాటా రూ.15 వేల కోట్లు ఎవరికి వస్తాయి? వీలునామాలోని వ్యక్తుల పేర్లపై గందరగోళం ఎందుకు?

రతన్ టాటా ఈ రోజు మన మధ్య లేకపోవచ్చు కానీ ఆయన చేసిన కృషి, జ్ఞాపకాలు, ఆయన నిర్మించిన సంస్థలు ఎప్పటికీ నిలిచి ఉంటాయి. కానీ ఆయన మరణానంతరం ఆయన ఆస్తి విలువ రూ.15,000 కోట్లు ఉండటంపై ఆందోళనలు పెరిగాయి. రతన్ టాటా ఎండోమెంట్ ఫౌండేషన్ టాటా వీలునామాలో చాలా మంది పేర్లు ఉన్నాయి. కానీ రతన్ టాటా రూ. 15,000 కోట్లు ఎవరికి లభిస్తాయనే దానిపై ఇప్పటికీ గందరగోళం ఉంది?

**వీలునామాలో ఈ వ్యక్తుల పేర్లు:**

రతన్ టాటా వీలునామాలో అతని ఫౌండేషన్, అతని సోదరుడు జిమ్మీ టాటా, అతని సవతి సోదరీమణులు షిరిన్, డీనా జీజీభోయ్, అతని ఇంటి సిబ్బంది ఉన్నారు. అతని వీలునామాలో అతనికి దగ్గరగా ఉన్నవారి కోసం ఆలోచనాత్మక ఏర్పాట్లు జరిగాయి. అందులో ఈ వ్యక్తుల పేర్లు కూడా ఉన్నాయి.


### ఎవరికి డబ్బు వస్తుంది?

రతన్ టాటా ఈ ఫౌండేషన్ ను ఆయన వ్యక్తిగత డబ్బుతో నిర్వహిస్తోంది. దీని ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు జరుగుతాయి. కానీ ట్రస్టీలను ఎవరు ఎన్నుకుంటారో ఇంకా స్పష్టంగా తెలియలేదు. ఎందుకంటే రతన్ టాటా తన వీలునామాలో దీనికి సంబంధించి ఎటువంటి స్పష్టమైన సూచనలు ఇవ్వలేదు. ఇప్పుడు అటువంటి పరిస్థితిలో టాటా గ్రూప్‌తో అనుబంధించబడిన వ్యక్తులు ట్రస్టీ కోసం నిష్పాక్షిక వ్యక్తి సహాయం తీసుకోవచ్చు. ఎకనామిక్ టైమ్స్‌లోని ఒక నివేదిక ప్రకారం.. ఈ కేసులో సుప్రీంకోర్టు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తిని మధ్యవర్తిగా నియమించవచ్చు. ఇది ట్రస్టీని ఎంచుకునే హక్కు ఎవరికి ఉందో నిర్ణయిస్తుంది. టాటా వీలునామాను అమలు చేసే వ్యక్తులు, టాటా కుటుంబం లేదా టాటా ట్రస్ట్ సభ్యులు?

### రతన్ టాటా నికర విలువ:

రతన్ టాటా 2022 సంవత్సరంలో సామాజిక సేవ కోసం, రతన్ టాటా ఎండోమెంట్ ట్రస్ట్ సంస్థలను స్థాపించారు. వీటిని తన డబ్బుతో నిర్వహిస్తున్నారు. దేశంలోని అతిపెద్ద వ్యాపార సంస్థ టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌లోని లో రతన్ టాటాకు 0.83% వాటా ఉంది. హురున్ రిచ్ లిస్ట్ ప్రకారం, రతన్ టాటా వ్యక్తిగత నికర విలువ రూ.7,900 కోట్లు. కానీ ఆయన కంపెనీలలో వాటాల కారణంగా ఆయన నికర విలువ రూ. 15,000 కోట్లకు పైగా ఉందని వర్గాలు తెలిపాయి.

### కోట్లాది రూపాయలు ఏమవుతాయి?



రతన్ టాటా తన సంపాదనను సామాజిక సేవకు ఖర్చు చేసేవారు. అటువంటి పరిస్థితిలో అతని ఆస్తులలో ఎక్కువ భాగం ద్వారా నిర్వహించబడుతుందని, మిగిలినవి ట్రస్ట్ ద్వారా చూసుకుంటారని భావిస్తారు. అతని లగ్జరీ కార్లతో సహా అతని అన్ని వాహనాలను కూడా వేలం వేసి, వచ్చిన డబ్బును కి విరాళంగా ఇస్తారు. రతన్ టాటా తన డబ్బును సామాజిక సేవ కోసం ఉపయోగించాలని కోరుకున్నారు. రతన్ టాటా .ను స్థాపించారు. శాస్త్రి, బుర్జిస్ తారాపోర్‌వాలా హోల్డింగ్ ట్రస్టీలుగా నియమించారు. కానీ ఇప్పుడు ట్రస్టీ ఎవరు అవుతారనే దాని గురించి ఎటువంటి సమాచారం లేదు. రతన్ టాటా తన వీలునామాలో డారియస్ ఖంబట్టా, మెహ్లి మిస్త్రీ, షిరిన్, దయానా జెజీభోయ్‌లను ఎగ్జిక్యూటివ్‌లుగా ఎన్నుకున్నారు. ఖంబాటా ఒక సీనియర్ న్యాయవాది, రతన్ టాటా వీలునామాను అమలు చేసే వ్యక్తి కూడా. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. సాధారణంగా వీలునామాలో ఆస్తి నిర్వహణ గురించి నిర్దిష్ట సూచనలు లేకపోతే, మరణించిన వ్యక్తి కోరికల ప్రకారం వ్యవహరించడం కార్యనిర్వాహకుల బాధ్యత అని ఎకనామిక్ టైమ్స్ నివేదించింది.

## ఇల్లు కొన్నప్పుడు, అమ్మినప్పుడు ప్రభుత్వం రూ. లక్ష ఎందుకు వసూలు చేస్తుంది? ఇదే కారణం!











సగటు వ్యక్తి ఇల్లు కట్టుకోవడానికి తన జీవితాంతం పొదుపు చేస్తాడు. కానీ అతను ఇల్లు కొనాలనుకున్నప్పుడు, ప్రభుత్వానికి పన్నులు చెల్లించాలి. ప్రభుత్వం ప్రతిసారీ పన్నులు ఎందుకు వసూలు చేస్తుందో తెలుసుకోండి. ఏదైనా కారణం చేతనైనా ఇల్లు కొనవలసి వచ్చినప్పుడు లేదా అమ్మవలసి వచ్చినప్పుడు అతను ప్రభుత్వానికి భారీ పన్నులు చెల్లించాల్సి ఉంటుంది.. ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు కలిగి ఉండాలని కలలు కంటారు. ఒక వ్యక్తి తన జీవితాంతం కష్టపడి పనిచేస్తాడు. ఇల్లు కట్టడానికి ప్రతి పైసాను ఆదా చేస్తాడు. కానీ ఏ వ్యక్తి అయినా ఏదైనా కారణం చేతనైనా ఇల్లు కొనవలసి వచ్చినప్పుడు లేదా అమ్మవలసి వచ్చినప్పుడు అతను ప్రభుత్వానికి భారీ పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. మీరు ఇల్లు కొన్నప్పుడు లేదా అమ్మినప్పుడు ప్రభుత్వం లక్షల రూపాయలు పన్నుగా ఎందుకు తీసుకుంటుందో తెలుసా?

ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు కలిగి ఉండాలని కలలు కంటారు. ఒక వ్యక్తి తన జీవితాంతం కష్టపడి పనిచేస్తాడు. ఇల్లు కట్టడానికి ప్రతి పైసాను ఆదా చేస్తాడు. కానీ ఏ వ్యక్తి అయినా ఏదైనా కారణం చేతనైనా ఇల్లు కొనవలసి వచ్చినప్పుడు లేదా అమ్మవలసి వచ్చినప్పుడు అతను ప్రభుత్వానికి భారీ పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. మీరు ఇల్లు కొన్నప్పుడు లేదా అమ్మినప్పుడు ప్రభుత్వం లక్షల రూపాయలు పన్నుగా ఎందుకు తీసుకుంటుందో తెలుసా?

1 / 5

నిబంధనల ప్రకారం.. ఒక వ్యక్తి తన ఇంటిని అమ్మితే అతను ప్రభుత్వానికి పన్ను చెల్లించాలి. మీరు మీ మూలధన ఆస్తులలో దేనినైనా (భూమి లేదా ఆస్తి వంటివి) అమ్మినప్పుడు, దాని నుండి మీరు సంపాదించే ఏ లాభాన్ని అయినా మూలధన లాభం అంటారు. ఈ లాభంపై ప్రభుత్వం పన్నులు విధిస్తుంది. భూమి అమ్మకంపై వచ్చే లాభాలపై పన్నుకు సంబంధించి ప్రభుత్వం కొన్ని నియమాలను రూపొందించింది. ఈ నియమాల ప్రకారం మీరు పన్నులు చెల్లించాల్సి ఉంటుంది.

నిబంధనల ప్రకారం.. ఒక వ్యక్తి తన ఇంటిని అమ్మితే అతను ప్రభుత్వానికి పన్ను చెల్లించాలి. మీరు మీ మూలధన ఆస్తులలో దేనినైనా (భూమి లేదా ఆస్తి వంటివి) అమ్మినప్పుడు, దాని నుండి మీరు సంపాదించే ఏ లాభాన్ని అయినా మూలధన లాభం అంటారు. ఈ లాభంపై ప్రభుత్వం పన్నులు విధిస్తుంది. భూమి అమ్మకంపై వచ్చే లాభాలపై పన్నుకు సంబంధించి ప్రభుత్వం కొన్ని నియమాలను రూపొందించింది. ఈ నియమాల ప్రకారం మీరు పన్నులు చెల్లించాల్సి ఉంటుంది.

2 / 5

ఇప్పుడు మీరు ఇల్లు అమ్మడం వల్ల వచ్చే లాభంపై పన్నులు చెల్లించడం సమంజసమేనా అని ఆలోచిస్తుండవచ్చు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలకు ఒక స్థిర రుసుమును నిర్ణయించింది. ఈ ఛార్జీల ప్రకారం, మీరు ఇల్లు కొనుగోలు చేసేటప్పుడు నమోదు చేసుకోవాలి. ఈ సమయంలో ఆస్తి యాజమాన్యం రిజిస్ట్రేషన్ ద్వారా మాత్రమే బదిలీ చేయబడుతుంది. అందుకే రిజిస్ట్రేషన్ రుసుములను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ తర్వాత ఆస్తి యాజమాన్యం కొనుగోలుదారునికి వెళుతుంది. రిజిస్ట్రేషన్ రుసుము ఆస్తి రకం, స్థానం మీద ఆధారపడి ఉంటుంది.

ఇప్పుడు మీరు ఇల్లు అమ్మడం వల్ల వచ్చే లాభంపై పన్నులు చెల్లించడం సమంజసమేనా అని ఆలోచిస్తుండవచ్చు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలకు ఒక స్థిర రుసుమును నిర్ణయించింది. ఈ ఛార్జీల ప్రకారం, మీరు ఇల్లు కొనుగోలు చేసేటప్పుడు నమోదు చేసుకోవాలి. ఈ సమయంలో ఆస్తి యాజమాన్యం రిజిస్ట్రేషన్ ద్వారా మాత్రమే బదిలీ చేయబడుతుంది. అందుకే రిజిస్ట్రేషన్ రుసుములను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ తర్వాత ఆస్తి యాజమాన్యం కొనుగోలుదారునికి వెళుతుంది. రిజిస్ట్రేషన్ రుసుము ఆస్తి రకం, స్థానం మీద ఆధారపడి ఉంటుంది.

3 / 5

ఇప్పుడు ఓ ప్రశ్న తలెత్తుతుంది. భూమిని ఒకటి కంటే ఎక్కువసార్లు కొని అమ్మితే, డబ్బును పదే పదే చెల్లించాల్సి ఉంటుందా? ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. ఈ భూమి లేదా ఇల్లు కొనుగోలు చేసినా లేదా విక్రయించినా, ఆ సమయంలో ఉన్న నియమాలు, సర్కిల్ రేటు ప్రకారం ప్రభుత్వానికి పన్ను చెల్లించాలి.

ఇప్పుడు ఓ ప్రశ్న తలెత్తుతుంది. భూమిని ఒకటి కంటే ఎక్కువసార్లు కొని అమ్మితే, డబ్బును పదే పదే చెల్లించాల్సి ఉంటుందా? ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. ఈ భూమి లేదా ఇల్లు కొనుగోలు చేసినా లేదా విక్రయించినా, ఆ సమయంలో ఉన్న నియమాలు, సర్కిల్ రేటు ప్రకారం ప్రభుత్వానికి పన్ను చెల్లించాలి.

4 / 5

ప్రభుత్వం అన్ని రకాల భూమి, ఇళ్ళు, ప్లాట్ల కొనుగోలు, అమ్మకాలపై పన్నులు విధిస్తుంది. ఈ పన్ను ఆ సమయంలోని నియమాలు, ప్రాంతంపై ఆధారపడి ఉంటుంది. ఈ రకమైన పన్నులన్నీ ప్రభుత్వ ఆదాయానికి వెళ్తాయని గుర్తించుకోవాలి. ఈ పన్నులలో కొన్ని నేరుగా రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్తాయి, అలాగే అనేక రకాల పన్నులు కేంద్ర ప్రభుత్వానికి వెళ్తాయి. దీనిని ప్రభుత్వం ప్రజా అభివృద్ధి పనులకు ఉపయోగిస్తుంది. ప్రభుత్వం అన్ని రకాల భూమి, ఇళ్ళు, ప్లాట్ల కొనుగోలు, అమ్మకాలపై పన్నులు విధిస్తుంది. ఈ పన్ను ఆ సమయంలోని నియమాలు, ప్రాంతంపై ఆధారపడి ఉంటుంది. ఈ రకమైన పన్నులన్నీ ప్రభుత్వ ఆదాయానికి వెళ్తాయని గుర్తించుకోవాలి. ఈ పన్నులలో కొన్ని నేరుగా రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్తాయి, అలాగే అనేక రకాల పన్నులు కేంద్ర ప్రభుత్వానికి వెళ్తాయి. దీనిని ప్రభుత్వం ప్రజా అభివృద్ధి పనులకు ఉపయోగిస్తుంది.

## తక్కువ ధరలో బెస్ట్ బైక్ కావాలా మార్కెట్‌లో అందుబాటులో ఉన్న టాప్ ఫైవ్ బ్రాండ్లు ఇవే











మన దేశంలో మోటారు సైకిళ్ల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. తమ అవసరాల కోసం ప్రతి ఒక్కరూ వీటిని కొనుగోలు చేస్తున్నారు. తిండి, బట్ట, ఇల్లుతో పాటు బైక్ కూడా కనీస వసతుల సరసన చేరింది. మన దేశంలో చాలా మంది సామాన్య, మధ్య తరగతి ప్రజలే ఉంటారు. వారికి వచ్చే ఆదాయాలు కూడా పరిమితంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో ఖరీదైన బైక్ లను కొనుగోలు చేయడం వారికి సాధ్యం కాదు. అయితే మంచి పనితీరు, అధిక మైలేజ్, స్టైలిష్ లుక్ తో ఆకట్టుకుంటూ తక్కువ ధరలో లభించే మోటారు సైకిళ్లు మార్కెట్ లో చాలా ఉన్నాయి. కేవలం లక్ష రూపాయల ధరలో అందుబాటులో ఉన్న ప్రముఖ కంపెనీల ద్విచక్ర వాహనాల గురించి తెలుసుకుందాం. దేశంలోని క్రేజీ బైక్ లలో బజాజ్ పల్సర్ 150 ముందు వరుసలో ఉంటుంది. ఆకట్టుకునే డిజైన్, అద్భుతమైన ఇంజిన్ దీని ప్రత్యేకతలు. దీనిలో 149.5 సీసీ ఇంజిన్ నుంచి 14.8 బీహెచ్పీ శక్తి విడుదల అవుతుంది. సుమారు 45 నుంచి 50 కిలోమీటర్ల మధ్య మైలేజీ వస్తుంది. గంటకు గరిష్ట వేగం 115 కిలోమీటర్లు. ఈ బైక్ రూ.99 వేల నుంచి రూ.1,04,000 ధరలో లభిస్తుంది.

దేశంలోని క్రేజీ బైక్ లలో బజాజ్ పల్సర్ 150 ముందు వరుసలో ఉంటుంది. ఆకట్టుకునే డిజైన్, అద్భుతమైన ఇంజిన్ దీని ప్రత్యేకతలు. దీనిలో 149.5 సీసీ ఇంజిన్ నుంచి 14.8 బీహెచ్పీ శక్తి విడుదల అవుతుంది. సుమారు 45 నుంచి 50 కిలోమీటర్ల మధ్య మైలేజీ వస్తుంది. గంటకు గరిష్ట వేగం 115 కిలోమీటర్లు. ఈ బైక్ రూ.99 వేల నుంచి రూ.1,04,000 ధరలో లభిస్తుంది.

1 / 5

స్టైలిష్ బైక్ లను కొనుకునే వారికి టీవీఎస్ అపాచీ ఆర్టీఆర్ 160 చాలా బాగుంటుంది. 160 సీసీ ఇంజిన్ తో బండి పనితీరు చాలా మెరుగ్గా ఉంటుంది. సుమారు 45 నుంచి 50 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుంది. గంటకు 118 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణిస్తుంది. ఇంజిన్ నుంచి 15.6 బీహెచ్పీ గరిష్ట శక్తి విడుదల అవుతుంది. ఈ మోటారు సైకిల్ రూ.1,05,000కు కొనుగోలు చేయవచ్చు.

స్టైలిష్ బైక్ లను కొనుకునే వారికి టీవీఎస్ అపాచీ ఆర్టీఆర్ 160 చాలా బాగుంటుంది. 160 సీసీ ఇంజిన్ తో బండి పనితీరు చాలా మెరుగ్గా ఉంటుంది. సుమారు 45 నుంచి 50 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుంది. గంటకు 118 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణిస్తుంది. ఇంజిన్ నుంచి 15.6 బీహెచ్పీ గరిష్ట శక్తి విడుదల అవుతుంది. ఈ మోటారు సైకిల్ రూ.1,05,000కు కొనుగోలు చేయవచ్చు.

2 / 5

స్టైలిష్ లుక్, సాలిడ్ ఫెర్మార్మెన్స్ తో యువతను యమహా ఎఫ్ జెడ్ -ఎస్ వీ3 ఎంతో ఆకట్టుకుంటోంది. ప్రీమియం కమ్యూటర్ విభాగంలో ప్రముఖ బైక్ లా మారింది. దీనిలో 149 సీసీ ఇంజిన్ ఏర్పాటు చేశారు. దాని నుంచి 12.4 బీహెచ్ పీ పవర్ విడుదల అవుతుంది. గంటకు గరిష్టంగా 114 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. లీటర్ పెట్రోలుకు దాదాపు 45 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. ఈ బైక్ రూ.1,05,000లకు అందుబాటులో ఉంది.

స్టైలిష్ లుక్, సాలిడ్ ఫెర్మార్మెన్స్ తో యువతను యమహా ఎఫ్ జెడ్ -ఎస్ వీ3 ఎంతో ఆకట్టుకుంటోంది. ప్రీమియం కమ్యూటర్ విభాగంలో ప్రముఖ బైక్ లా మారింది. దీనిలో 149 సీసీ ఇంజిన్ ఏర్పాటు చేశారు. దాని నుంచి 12.4 బీహెచ్ పీ పవర్ విడుదల అవుతుంది. గంటకు గరిష్టంగా 114 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. లీటర్ పెట్రోలుకు దాదాపు 45 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. ఈ బైక్ రూ.1,05,000లకు అందుబాటులో ఉంది.


3 / 5

పట్టణాలు, గ్రామాలతో పాటు అన్ని రకాల రోడ్లపై హీరో ఎక్స్ ట్రీమ్ 160ఆర్ బైక్ చక్కగా పరుగులు తీస్తుంది. ఆధునిక డిజైన్, మంచి పనితీరుతో ఆకట్టుకుంటోంది. దానికి తోడు మన దేశంలో హీరో బ్రాండ్ కు ఉన్న ఆదరణ తెలిసిందే. దీనిలోని 163 సీసీ ఇంజిన్ నుంచి 15 బీహెచ్ పీ పవర్ విడుదల అవుతుంది. దాదాపు 45 కిలోమీటర్ల మైలేజీ రావడంతో పాటు గంటకు 110 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు. ఈ బండి ధర రూ.1,05,000. పట్టణాలు, గ్రామాలతో పాటు అన్ని రకాల రోడ్లపై హీరో ఎక్స్ ట్రీమ్ 160ఆర్ బైక్ చక్కగా పరుగులు తీస్తుంది. ఆధునిక డిజైన్, మంచి పనితీరుతో ఆకట్టుకుంటోంది. దానికి తోడు మన దేశంలో హీరో బ్రాండ్ కు ఉన్న ఆదరణ తెలిసిందే. దీనిలోని 163 సీసీ ఇంజిన్ నుంచి 15 బీహెచ్ పీ పవర్ విడుదల అవుతుంది. దాదాపు 45 కిలోమీటర్ల మైలేజీ రావడంతో పాటు గంటకు 110 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు. ఈ బండి ధర రూ.1,05,000.

4 / 5

దేశంలోని ప్రజలు విశ్వసించే బ్రాండ్లలో హోండా ఒకటి. ఈ కంపెనీ విడుదల చేసిన హోండా సీబీ షైన్ ఎంతో ఆకట్టుకుంటోంది. దీనిలోని 124 సీసీ ఇంజిన్ నుంచి 10.5 బీహెచ్ పీ గరిష్ట శక్తి విడుదల అవుతుంది. దాదాపు 60 కిలోమీటర్ల మైలేజీ వస్తుంది. గంటకు 95 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు. కేవలం రూ.75 వేల నుంచి 80 వేల మధ్య లభిస్తుంది.

దేశంలోని ప్రజలు విశ్వసించే బ్రాండ్లలో హోండా ఒకటి. ఈ కంపెనీ విడుదల చేసిన హోండా సీబీ షైన్ ఎంతో ఆకట్టుకుంటోంది. దీనిలోని 124 సీసీ ఇంజిన్ నుంచి 10.5 బీహెచ్ పీ గరిష్ట శక్తి విడుదల అవుతుంది. దాదాపు 60 కిలోమీటర్ల మైలేజీ వస్తుంది. గంటకు 95 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు. కేవలం రూ.75 వేల నుంచి 80 వేల మధ్య లభిస్తుంది.




### ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు
## ఏది బెస్ట్ పాత, కొత్త విధానాల్లో తేడాలివే

నిర్ణీత పరిమితికి మించిన ఆదాయం సంపాదించే దేశంలోని పౌరులందరూ ప్రభుత్వానికి ఆదాయపు పన్ను చెల్లించాలి. అయితే వారికి ఖర్చులు, పెట్టుబడులకు సంబంధించి కొన్ని మినహాయింపులు లభిస్తాయి. ప్రస్తుతం పాత, కొత్త విధానాల్లో ఆదాయపు పన్ను చెల్లింపులు చేయవచ్చు ఏ విధానంలో ఎక్కువ మినహాయింపు లభిస్తుందో లెక్కించుకుని నిర్ణయం తీసుకోవాలి. కొత్త విధానంలో ఏడాదికి రూ.12.75 లక్షల వరకు సంపాదించేవారు (రూ.75 వేల ప్రామాణిక తగ్గింపుతో సహా) 2025-26 ఆర్థిక సంవత్సరంలో సున్నా పన్ను చెల్లిస్తారు. అయితే ఈ విధానంలో రూ.75 వేల ప్రామాణిక మినహాయింపు ఉన్నప్పటికీ పెట్టుబడులకు తగ్గింపులు లేవు. ఒక వేళ ఆర్థిక సంవత్సరంలో రూ.12.75 లక్షల ఆదాయం దాటితే మొత్తం ఆదాయంపై పన్ను వర్తిస్తుంది. ఎటువంటి తగ్గింపులు ఉండవు. ఎటుకంటే ఈ విధానంలో హెచ్ఆర్ఏ, ఈఎల్ఎస్ఎస్, ఐదేళ్ల ఫిక్స్ డ్ డిపాజిట్, ఎన్పీఎస్ తదితర వాటిని క్లెయిమ్ చేసుకునే వీలుండదు. బడ్జెట్ లో పాత పన్ను విధానాన్ని మార్చలేదు. దీనిలో రిబేటు కారణంగా రూ.5 లక్షల వరకూ ఆదాయం పన్ను రహితంగా ఉంటుంది. అలాగే ఈ విధానంలో సెక్షన్ 80సీ కింద పీపీఎఫ్, ఈఎల్ఎస్ఎస్, ఎల్ఐసీ ప్రీమియాలకు రూ.1.50 లక్షల వరకూ మినహాయింపు ఉంటుంది. సెక్షన్ 80డీ కింద ఆరోగ్య బీమా ప్రీమియాలను క్లెయిమ్ చేసుకోవచ్చు. సెక్షన్ 24(బి) ప్రకారం రూ.2 లక్షల వరకూ హౌసింగ్ రుణంపై వడ్డీని మినహాయింపు లభిస్తుంది. వీటితో పాటు హెచ్ఆర్ఏ, ఎల్టీఏ తదితర ఇతర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. ఆదాయపు పన్ను నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఏడాదికి రూ.12.75 లక్షల వరకూ సంపాదించే వారికి కొత్త ఆదాయపు పన్ను విధానం చాలా బాగుంటుంది. అంతకంటే ఎక్కువ సంపాదించే వారుమాత్రం తమ పెట్టుబడులు, ఇతర తగ్గింపులను లెక్కించుకోవాలి. పాత విధానంలో వచ్చే మినహాయింపులను పరిగణనలోకి తీసుకోవాలి. ఏ విధానంలో ఎక్కువ మినహాయింపు ఉంటుందో గమనించి, దాని ప్రకారం పన్ను చెల్లించాలి.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com